దీవింపుఁడు। తారవితారముగ బ్రదుకు మన్నా యనుచున్॥ ఉ॥ అంతట నెక్కి వాఁడు
తమయయ్యఁ గనుంగొన రత్నఘంటికా। క్రాంతవిమాన మెక్కికొని కన్నుల పండు
వు గాధనేశ్వరుఁ। డెంతయు వేడ్కవచ్చె చెలు వెల్లను దప్పకఁ జూచి కైకసీ। కాంత
స్వభావసిద్ధమగు క్రౌర్యమునన్ దశకంఠుతో ననున్॥ మ॥ కనుఁగొంటే భవదగ్ర
జుండయిన యక్షస్వామి సౌభాగ్యమీ। తని చందంబున నీవు నిట్టిసిరులొందన్ జూడఁ
గాంక్షించెదం। దనయా యెందున నీదృశస్ఫురణఁ జెందన్వచ్చునా నేర్పుఁగ్రై। కొన
శీఘ్రంబున నేఁటికూరక యశక్తుంబోలి వర్తింపఁగన్॥ అని ప్రబోధించిన॥ ******
మ॥ జననీ వాగ్వ్యజనానిలజ్వలితరోషజ్వాలియై యద్దశా। ననుఁ డిట్లంచుఁ బ్రతిజ్ఞ
సేసె జననీ నామాట తథ్యంబుగా। విను మే ఘోరతపస్వినై ధనదు లీలన్మించెదన్ లే
నిచోఁ। దన తేజంబుల నీదృశంబగు ప్రభుత్వంబైనఁ బ్రాపించెదన్॥ క॥ పెక్కువవు
సాటియనుగా। కెక్కువయుం గాక జోక నీతనికంటెన్। దక్కువయయి రానిచ్చన
ను। మక్కువ వీడ్కొలువు మనినమగ్రవినీతిన్॥ మ॥ వినతుల్సేసి దశాననుండు ముదము
తన్వేమాయు దీవించు నజ్జననిం వీడ్కొని కుంభకర్ణుఁడు గవిత్త భ్రాతయున్వెంటరాఁ
జని గోకర్ణ మహాప్రయాగ శ్రమము విశ్వాసంబుతోఁ జేరి కాం। చనగర్భున్మది
నుంచి యుగ్రతపముల్సల్పంగ నుద్యుక్తుఁడై॥ తమ్ములతో నిట్లనియె॥ సీ॥ కమలగర్భుఁ
డు భక్తకామధేనువు నిక్కంబుగా వత్సలత్వంబుఁ జూపుఁ। బరమేష్ఠి యాశ్రిత
పారిజాతము క్రాంతిఁ బాపి కావలసిన ఫలములొసగుఁ। భారతీనాథుండు ప్రణత
చింతామణి రాతనంబూనియు రక్తి నెరవు। చతురాననుండు దాసనమీవ మేరువు
కర్పురదాత్యక్త్వగరిమ మించుఁ। దాత తావసజనకామితప్రదాత। పెద్దవేల్పు ముని
శ్రేణిఁ బ్రీతి నిల్పు। నలువ యతివీక్షణాళులు నిలుచు కలువ। యతని భజియింప మసకో
రెక్కలబ్బుట యరుదె॥ మ॥ అని వాణీరమణీమనోహరుని మాహాత్మ్యంబు వర్ణించి యు
య్యనుగుందమ్ముల నిర్వురన్ ఘనతపస్యాసక్తచేతఃప్రవర్తనధౌరేయులఁ జేసి వా
రి సవిధారణ్యంబులన్ నిల్పి తా। ను సుప్రత్యేకవనాంతరంబునఁ బ్రశాంతుండై
తపంబున్నెడన్॥ సీ॥ వనజకాననశోషకమన కెంతపమలయువరి తాపకృతి నాఁగఁ బ్ర
బలుతపను। కరములు సోఁక భగ్నము మండు రవిరత్నముల తనుజ్వాలికలొలసినపుడు।
చురచురగా లెడి శుష్కతృణశ్రేణిఁ ఫరణిఁ గన్పడు నికుంజములఁ దగులు। మంటలు వె
దురుజొంపములఁ బ్రాకి మహోగ్రమైత దంతిక భూరుహముల కెగసి। దరికొని
దహించు నక్కాకఁ జాళ లేక। దెరలి మృగములు మృగతృష్ణ కరిగిపారుగు। మండు వే
సవిఁ బంచాగ్నిమధ్యము మునఁ। గుంభకర్ణుండు గావించె ఘోరతపము॥ క॥ కటులెం
డకు వానకును। తట్టటతర మగు నలికి వెఱకకంపించక వే। సటఁబడక కుంభకర్ణుఁడు।

పటునిష్ఠ ఘటించెఁ దపము పదివేలేఁడుల్ ॥ సీ॥ కంటిచూపు జగంబు కంటెరూపు సజా
తిక జ్యోతి కతన నైక్యంబు సేసి । సర్వభూతదయా ప్రసన్న భావంబుతోఁ దరలని
నియమంబు దగులువడెఁ ది । యించుకించుక సందడించు కోరికలతో వివిధేంద్రియ వి
కారవితతులఁ డించి । ద్వంద్వములు సహియించు శాల్మికంబంబుతోఁ గడిది త్రైతంబు
గట్టివైచి । కమలవట్టంబు శోధించి కమలభవుని । కమలపదములు దలఁచు మగాధ
శక్తిఁ । దగ విభీషణుఁ డేకపాదమున నిలిచి । యయిదువేలేండ్లు గావించె నతుల తపము
॥ క ॥ మఱి యయిదు వేలయేఁడులు । దెఱ దినకరు మూయకీసుని దెసఁ జూచుచు నే । డ్త్రైర
నూర్ధ్వబాహుఁడయి మతిఁ । దఱకశ్రుతి నెడి వికొనుచుఁ దప మొనరించెన్ ॥
మ ॥ ఎలుకల్ పిల్లులు నీలకంఠములు భోగీంద్రంబు లేణచ్చటల్ పులులున్ సింహములే
నుఁగు ల్శరభ వ్యాఘ్రల్గెండ భేరుండము । ల్చెలిమిం జెంది విభీషణాశ్రమమునం జె
ల్వొందు భూనాథ యం । దులకున్ బొంగి నటింతు రచ్చరల మూర్త్యుల్ పొలువర్షింపఁగన్ ॥
వ॥ అదివలికి లోపాముద్రాధిపతి వెండియు రామభద్రున కిట్లనియె ॥ సీ॥ అఖిల లోకా
తీతమగు మహామహిమంబుఁ బడయంగ నూహించి వంక్తిముఖుఁడు । విధి దేవతాక
మైవిల సిల్లు మంత్రంబు జపియించుచును విరళ నతఁ దాల్చి । యొకకాలి పెను వ్రేలి ను
ర్వి జక్కఁగ నిల్పి నూర్ధ్వావలోకన ధుర్యుఁడగుచుఁ । దన హృదయాకాశమునఁ బితా
మహు నుంచి ధ్యానించి వేలేఁడు లయిన వెనుక । నగ్రమున నుండు నుగ్రతరాగ్నిలో
న । మునుకొని కరాసిఁ దలఁ ద్రుంచికొని సభక్తి । కముగ బ్రహ్మార్పణంబు గాకయు
నుచు । వీర సాహసంబు గావించు విస్మయముగ ॥ మ॥ వికటాచారుఁ డతండు చెల్చి
యిటుల న్వేయేండ్లకు కొక్కొకమ । స్తకము ల్ఛేద మొనర్చి వేల్పుదమున న్సంభా
సితార్చిం దదీ । యకరోటి ప్రతతుల్ తిల్లుమని వ్రయ్యంబుట్టు ఘోషంబు జాం । డక
టాహస్ఫుట నాప్రచండతర మైనాదిశల్నిండఁగన్ ॥ శా ॥ పౌలస్త్యార్పిత కీకసా
స్రవలశుంభన్మస్తకప్లోవణ । స్థూలాభీల కరాళ పావక శిఖాస్తోమంబు ధూమంబు
తోఁ । బాలోమీపతి ప్రోలుఁజుట్టికొని యెన్నా వివ్రవృద్ధానురో । ద్వేలా ప్తా ర్పులు
తద్బలంబు లిటులుద్దీపించు నట్లోలికన్ ॥ మ ॥ ఉరునిష్ఠోగ్ర దశాస్య నిర్మిత శిరో
హోమానుక్రియా దగ్ధమే । దుర మేదఃపలలాస్థికైశికమిళద్దుర్వాసనల్ వ్యోనభోం । త
రముల్ నిండఁగఁ బైఁ బనోవకిఁ కెనెన్నండి చ్చు సోవీనికిన్ । వరమజ్ఞానసుఁ డంచు నెం
చుదినము తోవకాబోవు దేనాఘముల్ ॥ క ॥ కైకసిసుతుఁ డిటువలెని । ర్వ్యాకులమ
తిదశసహస్రవర్షములదుగన్ । భీకరగతిఁ బదియవతల । వీఁకం దెగఁ గోసి వహ్ని వే
ల్వఁగఁ దలఁచెన్ ॥ అప్పుడు ॥ చ॥ గగనము మ్రోసె వీచె మఱి గాలి సముద్రములింకె మే
రువుల్ । దిగఁ బడె భూమిచక్రము గతిం దిటిగె న్రవితో వదప్పెన । మ్మగల మగండు

పీఁక దశముఁ బసుపుస్తకముత్తరించివే। ల్వఁగడఁగి హోమానవహ్ని చటులంబుగఁ
బ్రజ్వరిలంగఁ జేసినన్॥ శా॥ ఆపౌలస్త్యవివర్ధమానఘనహోమాగ్నిజ్వాల
జ్వాలికల్। పైపైఁ బ్రాఁకిన దిక్పతుల్ గతులు విభ్రాంతాత్ములై సర్వలో। కావ్యా
కర్షాధిపతిత్వసౌఖ్యనిధి బ్రహ్మఁ జేరి సేవించి స్వామీపశ్యాసనయాత్తులన్నముఁ గృ
పాదృష్టిన్విలోకింపవే॥ మ॥ దశకంఠాపరుఁ డగ్నిఁ దోఁచి దితలల్ దా వేల్చియున్
నేఁటికి।ద్దశముంబైన శిరంబు వేల్వఁగడఁగం దద్ధోమధూమచ్ఛటల్। దశదిగ్భాగము
లావరించెనిఁకఁ బ్రత్యక్షంబుగాకుండితే। నిశిఖిజ్వాలలఁ గ్రాఁగుమా జగములున్ని
కష్టంబు వాణీశ్వరా॥ ఉ॥ చెప్పెదమైన నీకరుణ నున్నతుఁడై మనుటేమిఁ దఁగా జగం। బ
ప్పశిఖాశిఖామిఁచు మహాపవనానిలమిప్పుడె యేఁచఁబూనెడి। చెప్పెడిదేమి యింక నెడసే
సినఁ దప్పగు మీఁదిబాధకే। మొప్పితిమగ్రమవ్యక్రత హోమము మాన్పఁగదయ్య
చయ్యనన్॥ వ॥ అని భయహేతోత్పాతవిధాతచేతస్కులై చేతులు ముకుళించి ప్రార్థిం
చు వేల్పులదొరలదరహాసవదనంబు దెరలంగనుంగొని మంచిదని సమ్మతించి విరించి
కాంచనమయకమలాసనంబు డిగ్గనుఱికి యతిసత్వరంబున॥ సీ॥ శ్వేతకేతుఁడు జో
కనేసి తెచ్చినపదార్థాన్నియుంచ హంసమాయి పడిగ నెక్కి। వెనువెంటవచ్చు పావి
త్రిముఖస్త్రీలప్రణయభావలమీఁది బాళిమాని। ప్రాఁబల్కు తుదలతోఁ బ్రణు
తించు సంయమిప్రవరులనుతిఁ బెడచెవులఁ బెట్టి। సృష్టిక్రమముఁ దెల్ప జేరికైనడచు
బ్రహ్మలదిక్కుగని మాటలాడ మఱచి। గనుమవులపునఁ బఱతెంచుకొడుకుపిఱు। వి
నెడురక్తియుఁ బూనక వేల్పుచెలువ। లాడఁ బాడంగ నెడయూక నాతఁ డమున। దశము
ఖునకబ్జభవుఁడు ప్రత్యక్షమయ్యె॥ శా॥ ఈచందంబున బ్జక్కఁ తునకు వాణీశుం
డు గాన్పించి పీ। రాచారుండ తఁ డున్న యొక్కతలపై హస్తాసిఁ బూన్పంగనో। హోమా
చాలించు దశాస్య యీతెగువ మద్యోగింతు రేమెచ్చితిన్। నీచిత్రాధ్వరకర్మనైష్ఠి
కతకున్ గానీ కోరిక్కలీవచ్చితిన్॥ వ॥ అనివారించి హితోక్తులు వివరించిన విరించి నవ
లుకులాలించి సాహసోద్యోగంబు చాలించి లేచి తలయెత్తి యతని బోడఁగాంచి పు
లకాంచితశరీరుండయి యవిశ్రవఃకుమారుండ నేకనమస్కారములాచరించి యి
రువదికరంబులు ముకుళించి హర్షగాద్గద్యంబు వహించి యిట్లని స్తుతియించె॥ సీ॥
ప్రకృతి దురాపమై పరిపూర్ణరూపమై యొసఁగు సత్తామాత్రమీవె కావె। సత్త్వ
ప్రధానమై సాక్షితాధీనమై యొసఁగు నీశ్వరతత్వమీవె కావె। సృష్టివిహారతవై
యిష్టార్థదాతవై యొసఁగు సర్వనియంత నీవె కావె। పురుషాహ్వయుండవై బోధమ
యుండవై యొసఁగు మహాత్ముండవీవె కావె। నిన్ను సృజియించుకొన్నది నీవె కావె
నిన్ను నీలోనఁ గనుఁగొందు నీవె కావె। యొల్ల ప్రోచుచుఁ ద్రుంచ మేల్పనీవె కావె।

యొల్ల శత్రువులకు వానసమీవె కావె ॥ మ॥ తనుబుద్ధిం ద్రిదశముల్ వికారములునా
త్మ జెందఁగాఁజేసివా । నినిద త్తగ్వమహాకర్మముల్ సలుపఁగా నీవేని యోగించి మం।
దున దారిద్ర్యము వైభవంబు సుఖముల్ దుఃఖంబు కాలంబు వెం।టనె కల్పించి సమ
స్తము గను నిసర్గ ధ్యానింతు నశ్రాంతముల్ ॥ ఉ॥ దేవ శుభాశుభస్థితులు దేవనరా
సురముఖ్యులొందగా । నీవె రమోన ర్తువాహ్యుఁడవు నీకొకవిన్నపము వరించెదన్ ।
జీవులు కృత్యవన్నె వెఱఁజెందు దురుగ్రవిరోధికృత్యులై । కావునఁ బద్మజుంబు వె
లిగా బ్రదుకన్ వరమిమ్ము వేగృహల్ ॥ మ॥ గరుడాదిత్యసభశ్చ రాసురమరుద్గంధర్వ
సిద్ధర్షిగా భా । స్వరవిద్యాధరయక్షకిన్నరపిశాచ ప్రేతరక్షఃఫణాధరభూత గ్రహ
విశ్వసాధ్య వసురుద్ర శ్రేణిచేఁబోరులన్ । మరణంబొందని యట్టి యిమ్ము గణి
యింపం దక్కు మర్త్యాదులన్ ॥ మ॥ అని ప్రార్థించిన పద్మగర్భుఁడు దదీయాశ్వాస్యమీ
డేర్చి తెంపున మున్నాఁడు వహ్ని వేల్చిన శిరంబుల్ క్రమ్మఱన్ మొల్పిచె । ల్వాల
యంగట్టడ సేసి సౌఖ్యనిధివై యీరేడులోకంబులం । మనజేయుండను కీర్తిఁగాం
చుమని సంతుష్టాత్ముఁగావించు మన్ ॥ చ॥ అపని సవర్యులం బ్రముదితాత్ముఁడవై వర
మేష్టి రమాగరం । జితమతి యా విభీషణునిఁ జేరి తపంబున ధర్మమార్గమున్ । స్థితిననివా
ర్యభూతహితశీలత నీ ప్రతిగాన నేను మెచ్చితి నిను వత్స నీవలచు చింతితముల్ గణియిం
పు నావుడున్ ॥ శా॥ అంతర్నాదము విన్న రోగి కురునట్టా మాటలాలించుచున్ । సం
తోషించి విభీషణుండు విశాలస్వాంతంబు భవంతం దయా । వంశం శాంతమనంతరూ
పిణముహంవం దేవాటంచున్నచః । కాంతుం జేసిన మ్రొక్కి రించిఁ బలికెన్ గంభీర వా
చార్భటిన్ ॥ చ॥ ఇనుఁడు కరంబు నిగ్గశలనిందుఁడు కీలలవహ్ని వన్నెఁగాం । చినక్రి
యనవ్యుణంబులఁ బ్రసిద్ధి వహించిన లోకకర్తనీ । వెలసిన నూర్మి వచ్చిన నవెంత
యు మెచ్చితినంటివింతకం । తెనువరమున్న దే యిపుడు నే గృతకృత్యుఁడనైతి నీశ్వ
రా ॥ ఉ॥ ఐనన మోఘదర్శనుఁడవై నజగత్పతివీవె మెచ్చి యిం । పైన వరంబు వేఁడుమ
ని యానతియియ్యఁగ నూరకుండరా । దేనుతి సేసి వేఁడెద సహింపఁగఁగూడని యట్టి
యాపదల్ నాని తధర్మమార్గమున నామకచిత్తము నిల్పఁజేయవే ॥ క॥ ఏయాశ్ర
మంబుఁ జెందిన । నాయాశ్రమధర్మమునకు ననుకూలముగాఁ । జేయుము హ్యాప
యము ధామిక మ । డేయెడన విజేయుఁడనఁగ నేవినియుందున్ ॥ గీ॥ శిక్షితము గాక
బ్రహ్మమదియు చిత్తవృత్తికనుగుణంబుగ నిమ్ము బ్రహ్మాస్త్రమనిన । నావరములిచ్చి తద్
వృద్ధికజుఁడు మెచ్చి । యిచ్చననుకంపజనియింపనిట్టులనియె ॥ ఉ॥ అసురయోనిఁ బు
ట్టితి వియాసురవృత్తి యొకింత లేదనీ । కీసురలైన దీటగుదురే భవదుత్తులు నన్నుఁ
బ్రీతుని । జేసె నమత్యగాభావము సుశీలము సంగిలి నింక నీవు దే । వాసుర కోటిలో

ఘనుఁడవై మనుమంచునను గ్రహించినన్॥క॥ కొనియాడిరసురులజుఁగనుఁ। గొని
యాడిరి వేల్పుముద్దుగుమ్మలు వెతవీ। డ్కొని పాడిరి గంధర్వులుఁ। బెలువగునసుర
ద్వేషువిభీషణుఁడొందన్॥చ॥ పరహితుఁడైనవానికిశుభంబులభించిన నెల్లవార
లన్। హరుష మొకండ్రు దుర్జనున కాయువు శ్రీయు నువృద్ధిఁబొందినం। బరమభ
యంబుఁజెందుదురు భానుమ లేశ్వరకావునన్ దయా। పరుఁడు విభీషణుం డసురభా
వమునొందిననుబ్బిరందఱున్॥చ॥ బిసరుహగర్భుఁడిట్టులవిభీషణు కొక్కాలాసం
గి ప్రాభవం। బెసఁగఁగఁ గుంభకర్ణుకడ కేగెడునప్పుడు వేల్పులాడిరయ్యసురకభీ
ష్టమియ్యఁదగదయ్యవరాకుశరణ్యతేశవాఁ। డసదృశకాయుఁడీభువనమంతయుఁ
మ్రింగగమోవునొక్కఁటన్॥ సీ॥ గట్టిగాఁబదముర్విఁబెట్టె నేనియుసప్తపాతాళ
లోకముల్భగ్నములగు। నొక్కమాటటునిల్చి నిక్కె నేనియుశిరఃప్రహతిచేనూర్ధ్వ
కర్పరమువగులు। నుత్సాహమొదవమై నుబ్బించె నేనియుఁ బచ్చిగోడలజాడవిచ్చు
దిశలు। లేచినీల్గుచుబారసాచె నేనియుఁజక్రవాళాచలేంద్రమువ్రాలికీలఁగుఁ। గేరిన
వ్విసమిబోటివారి కెల్ల। గుండెదిగులగుమమ్ముఁబేర్కొనఁగ నేఁటి। కీవరకువాఁడు
సేసినహింస లెంచఁ। గూడదటువంటిఖలుదయఁజూడ నేల॥గీ॥తనువుజాతమున్నఁ
గనరాదుతుదమొది। లాత్మఁజాతమున్న నతికఠినము। దక చూతమున్నఁగడుహీన
వాఁడేల। జాతవతనితవముదయ్య మెఱుఁగు॥క॥నందనవనవాసినులఁబు। రందరన
హచరులనచ్చరలఁబెక్కండ్రన్। మ్రందించె మ్రింగెనరమునిబృందంబులఖలుఁ
డువీఁడుపిన్నతనమునన్॥క॥ ఏవరము లేకయేబలు। కావరమునజగము లేచుఁఖలున
కువరముల్। దేవర వ్రేసఁగుటయుండెడు। పావకులో నేయివోయుభావము కాదే॥
ఉ॥ కావునఁగుంభకర్ణునకుకారుణికత్వముమానినీవుమా। యావివశాత్మఁజేసివ
రముంచొకదానినొసంగినన్శుభం। బావహిలున్జగంబులకునంచుసురల్ వివరిం
పభారతీ। దేవిముఖంబుఁజూచెఁదొలిదేవకసాదరవీతుణంబునన్॥వ॥ ఇటువలెఁదన
మొగంబుఁగనిననలుమొగంబుల వేలుపుదొరయింగితమెరింగి మెఱుంగులతెఱంగు
నఁదుఱంగలించు మెఱుఁగుచూపులఁదొంగలిరెప్పలనప్పళించుచు విప్పుగలకప్పుకొ
ప్పువిరులవరులకై కప్పుకొనునళివరంపరల కళుకు సంపాదించునవతంసచాంపేయ
ప్రభాసంపదలకులంకెలగుచుఁగనత్కనకతాటంకదీప్తులువిద్దెంబుఁ చూపుకోపు
ననందంపుచెక్కుటద్దములపైముద్దుగురియంగరంబులఁబుస్తకాక్షమాలికా వివం
చికలు మెఱయఁగొదమరాయంచవలెనచ్చదువులజవరాలువతియెదుటికరుదెంచి
యందంచితాంజలియొనరించివినయలజ్జాభరానతవిలోకనంబులఁదద్వనంబులలం
కరించియప్పల్లన నేమిపనియాచరింతునానతిండనిన నజుండునద్దేవినాదరించి యిట్లని

యా॥మ॥ సరసీజేశుఁ డెల్లజీవులరసజ్ఞల్ చేరి క్రీడించు నే। ర్పరిపేకద కుంభక
ర్ణుఁడరసవాభాగంబునన్నిల్చి నే। వరమీవచ్చిన వేళ నవ్యామర చేవ్యర్థోక్తులాడిం
పు మే। ల్వరముల్గోరఁగ నీకు పొమ్మని వసన్వాగ్దేవి యట్లుండినన్॥మ॥ అమర జ్యేష్ఠుఁ
డు నంతనవ్యామర డాయం బోయి లేమంభక। ర్ణముహో భాగభవత్తవంబుఁ గన నా
నందంబు వర్ధిల్లెవేఁ। డు మభీష్టంబొనఁగూర్తు నిప్పుడన వాఁడున్ మ్రొక్కి హాస్యా
సము। త్తమిని ద్రింపఁగ నెక్కఁడాఁడశన మొందం జేయవే నావుడున్॥చ॥ వనజజుఁ
డల్లయా నిదియ వశ్యము మేలు మహానని ద్రసాన్మునిసుర కోటితోఁ జనియె నంత సర
స్వతి యయుంప దాస్య। వర్తనముడిగెన్ని జప్రతిభఁ బాలిదియవ్వడ కుంభకర్ణుఁడున్।
దనను దుప్పుల్లలంచుకొని తానిటులంచుఁ దలంచె నెంతయున్॥క॥ అకటా పద్మజు నం
త వాఁడు వరమియ్యన్వచ్చిన నమ్మంచికో। రికల ధిక్కంచక నిద్రయిప్పునెడి వెత్తిం గంటి
మేయిట్టిదే। టికి నామోటికి వచ్చెవా తెలిసికొంటిన్ వేల్పులే చేసిరీ। వికలత్వంబిఁ
క నేల దైన పనికిన్ భ్రాంతి వాటింపఁగన్॥క॥ పౌరుషమునకును దైవం। బారయ ఫ
లకారి యందు రాదైవంబే। వైరస్యము వహియించిన। పేరూపునఁ బురుషుఁడొందు
విస్తారతరంబుల్॥క॥ దైవోపహతుఁడు సుకృతపు। త్రోవ వెదకి పోవ నది యెమ్మర్గతి
యగు మేల్గా వలయు నన్నఁ గీడగుఁ। గావున నిఁకఁ జాలిఁ జెందఁగా దనుచున్నన్॥ ఉ॥
అన్నయుఁ దమ్ముఁడచ్చటికి నంతటిలోఁ గడువేడ్కఁ వచ్చి తా। నున్న విధంబుఁ జూచి
యిది యుర్వి నిదైవమెయిట్లు సేసిన। దిన్నతనంబుఁ జెందఁ దగు నేవగ పేటికిఁ బాపు
రుండవే। యన్నఁ గలంకఁ దేఱె నతఁడక్కమలేశ్వర వారిమాటలన్॥క॥ ఈ తెఱఁగు
న నశకంఠుఁడు। ధాతవరంబునను గామితములొనఁగూడన్। భ్రాతృసమేతంబుగ శ్లే
ష్మాతక వనమునకుఁ జనియె సంతోషమునన్॥వ॥ అని యెఱింగించి యారఘుకులగ్రా
మణితో మఱియు నగస్త్యముని శిఖామణి యిట్లనియె॥చ॥ దశముఖుఁడీ ప్రకారమునఁ
దమ్ములతోఁ జని తల్లికిం బ్రదీ। ప్రశమధియైన తండ్రికిని భక్తిఁ బ్రణామములాచరించి
దై। త్యశతముగొల్వఁ బాయకఁ దజ్ఞాశ్రమభూమి వసించుటంతయున్। విశదము
గా నెఱింగి కడు వేడుకఁ బొంగి సుమాలి యయ్యెడన్॥చ॥ చిలువలసంపు వెల్వడిన
చెల్వున రాక్షససైనికప్రవా। తలమున నుండియున్ వెడలి తన్నృజియింపఁ బ్రహస్త
ముఖ్యపు। త్రులు నహితాప్తబంధులయి తోడన రాదుహితృప్రియాత్మజా। తులుఁ దు
లకించు నుత్సవము తోరము గా నరుదెంచి చొచ్చె న్నెడన్॥శా॥ ఆమాతామహు రాకల
ము న్నెవిని భ్రాతాన్వితుఁడై కైకసీ। కామిన్యగ్రసుతుండెదుర్కొని నమస్కా
రంబు నర్బాజన్। క్షేమప్రశ్నములన్ వినీతియును భక్తిస్నేహముల్ జూపఁగా
శ్యావసేనాదంబు వహించి యా తఁడు సుసద్యత్ప్రౌఢవాగ్జృంభణన్॥ సీ॥ చిలుక...

రిపులు బలువట్టు వలఁబుట్టుకాడ్పు చేసెను వసన గాఢ్ల పడఁకు। గా. టుటుఁ గరుకుఁ టిటిఁ
టు వేలుపు వింటి గుణరవంబున నటుసు డెదిసుటు। తొలి వేల్పు దిందఁ పుతోరంపుర
వళి చేఁగర్ణ రంధ్రములందు గపియూచెవుడు। వేయిఁ సుంచుఁ వాలు మ్రోయుచుద్ధతి
డాయునవుడు మైకొని సత్వ బాహ్యరంబు। నేఁటితోఁ బాసెర ప్రహార్యికమునవు। వీర
హోహాపుఁ బు చేనీవు వేల్పు పెక్క। పెరసుపడఁ జేసెలోకైక విజయహేతు। వరము
లొందుటఁబౌల స్త్ర్య వరకుమారు॥ చు॥ శరిపూర్ణోజ్జ్వలనా తిలకీకరమదినీ ప్రాణే
శ్వరజ్యోత్స్న విలై। ఖరిని కీతిఁర మాపిలా సముపాసంగిన సొంపు గాంచెన్ నిశా।
చరవంశాబ్ధి సుధీయు హృత్సరసిజా హ్లాదైక సంపాదన। స్ఫురణన్మించె భవత్ప్రి
తావర విరక్తో నాథ నికర్బంబు గన్ శ॥ శ॥ పరమా వ్యాజ్య సమిన్మఖాహుతుల చేబ్ర
హ్మోర్వణంబచ్చున। ధ్వరముల్ సేయుదురందఱుఁ నెమ్మది దైర్యోన్నతి న్నీవుగ
తిన్। శిరముల్ పాణిగ్రపాణిఁ జేర్చియునలార్చి న్వేల్పునీయద్భుతా। ధ్వరకర్మం
బొనరింప రెవ్వరు మవశ్యం బాసుర గ్రామణీ॥గీ॥ మిగులఁగోపించి తన్నిసభ్రగుమ
హర్షి। యడుగు పట్టిన వేల్పు రాయిడికి వెఱచి। యడుగుపట్టిన దైత్యులయావదబ్ధి
ధివయుమ్మత్ప్రతాప మార్యాగ్నిమయ్యె॥క॥ బలియుఁడన్వయ కర్తవు। గలిగితివిఁక
వేల డావఁగా మునకొఱకే। తొలుతన్మత్ప్రీతుఁడై। లలితస్థితి విశ్వకర్మ లంక రొమ
నర్చెన్॥ వ॥ అట్టిపట్టణంబిట్టు వేలవిడిచి పెట్టితిరంటి వేని వినుపించెద నాకర్ణింపు
ము॥ మ॥ త్రిజగద్ద్రోహమొనర్చుచున్ సమదవృత్తిం గూడి క్రీడించు మా। భుజగర్వం
బు సహింప వేగఁజని వేల్పుల్ దెల్పుకొన్నం జతు। ర్భుజుఁడ భ్రూంక మశంఖ రాజ వినదం
బున్ మీఱ సంగ్రామకే। ళిజమోత్పాదనశాలిమాలి మునుగూల్పె న్గెల్పె కున్మొం
దఱన్॥ ఉ॥ అడ్డము వచ్చి వేల్పు పురియా గెడు కుమ్మిటులా వరించి మా। యొడ్డపు
డ్దైరల్చి హరి యుద్ధతిఁ జూపిన గొల్ల వెల్పినన్। దొడ్డికిఁ బాఱు జావసులతో సరిమై రిఁ
బాసియాంధ్రనుం। బిడ్డల వెంటఁ బెట్టుకొని భీతిలి చేరితి మూర్వి క్రిందటన్॥గీ॥ అది
మొదలు లంక పాడైన యసుర నాథ। యంత మాయన్న నడుమఁ దానాక్రమించె। దా
నమునసైనసాము భేదములనైన। బలిమినైన గ్రహింపుమప్పట్టణంబు॥గీ॥ ఒరులపా
లైనదశ సొమ్ము మరలఁగొనుట। యార్తిఁ జెందిన చుట్టాల నరసికొనుట। నిజకులోచి
తధర్మంబు నిలిపికొనుట। బలియుఁడగుటకు ఫలము చంద్రవక్త్రవదన॥గీ॥ కరము
చేఁగంకణమ్ము కంకణము వలనఁ। గరము కరమొప్పు కరణిలంకా పురాధి। పత్యమున
నీవు వెలయు దప్పట్టణంబు। వెలయు నీచేత నని తాత దెలుపుటయును॥ మ॥ దశకంఠుం
డనుఁదాత నీమడియథార్థం బైన చోనెంతబా। ల్యుండైనన్నయమేదయాగ్రజుని బ
న్మింద్రోచి మర్త్యత్తిఁద। ద్వాశమాయిలైటు వా క్రమించు మబ్జిలేవాయిఁ తెగ్గి పెద్ద

ల్ భవా। దృశులేయిట్లననస్మదాదులకుబుద్ధిస్థైర్యముల్గల్గునే॥క॥అనితాతబోధసే
సిన। పనికిన్ సమ్మతిలకతఁడు ప్రత్యాఖ్యానం।బొనరించెనంతకొకనాఁ।డనువగుస
మయంబుగని ప్రహస్తుండనియెన్॥శా॥పౌలస్త్యాన్వయచంద్రమారులకుసౌభ్రా
త్రంబుబాంధవ్యమున్ । వాలాయంబనవచ్చునేబలిమియొవ్వాఁడొందువాఁడేక
దా। త్రైలోక్యంబునమేటియౌనడతయేధర్మంబుఁజేసుపై। నేలాయీమొగ
మోటమాతనిపురంబేలంకశంకింపఁగన్॥ఉ॥ యేలబహూక్తులప్పరిమహీన్సృజి
యించినయట్టివారువీ। రేలినవారువీరతనికేడదికాదతఁడేలికంటివా। యేలఁడె
యింతకాలమిఁకనేలఁగనీకనుఁబాలివంతునన్।బాలికిలంకెలెవ్వడలభ్రాతలుగా
రెపులస్త్యనందనా॥ఉ॥ అన్ననుద్రోచియెంతచెడుగైనఁదదీయగృహంబుఁజేరు
నే। యన్నదివింటిమీవలననారయఁగశ్యపునాఁడు దైత్యులం।గన్ననెలంతవెలు
పులఁగన్ననెలంతయుఁబత్నివ్రజం। బున్నతిఁగాంగువారలసహోదరమైత్రి
జగంబెఱుంగదే॥ఉ॥ ఎక్కడవాఁడఁగావెఱతునింద్రుఁడుభ్రాతలటంచుఁగాంచె
నే।యొక్కడనైనదైత్యులమసహోద్ధతిగల్గిననొంచుఁడక్కినన్। దిక్కయికావు
మంచుహరిఁదెచ్చివధించఁగఁబంచుఁజూడమే। యొక్కడియన్నలేటితగవేటివిచార
ముఘోరకౌటిలికిన్॥మ॥ దయయున్ ధర్మము సత్యమార్జవముశాంతంబెప్పుడుం
బూనిన। త్రిక్కాలన్ సౌఖ్యములొందువేలుపులెదైతేయచ్ఛటంద్రుంచఁగా।
భయమేలామనవంటివారలకుఁదర్పంగింప్రవర్తింపనె।ట్లయినన్మేలగుదాయగా
ల్పుమనురేంద్రాయంచుబోధించినన్॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋
శా॥ఆకర్ణించియతండురెండుగడియల్ ధ్యానించిమీభాషితం।బేకత్వవ్యాపటం
బుఁదాతవదనంబీక్షించుచున్లేచిబా।హాకాత్మీయకులైయమాత్యులుప్రహస్తా
మల్ భటుల్గొల్వం। శాకాంతుంజననిల్పెదండధరదిగ్రాజత్త్రికూటంబునన్॥
నిలిచియచ్చట॥చ॥అతులవచఃప్రశస్తునిఁబ్రహస్తునిఁజూచిదశాస్యుఁడీవిశన్। వి
త్తపమునస్మదగ్రజుఁగుబేరునిశీఘ్రముచేరినాయభీ।ప్సితమునులంకమున్నసురశే
ఖరులేలినకార్యభంగియున్ । జతురతఁజెప్పియప్పురమొసంగఁగవేచనియాడిర
మ్మనన్॥వ॥అతఁడుమహాసాదటంచతిరయంబునలంకకుఁబోయికిన్నరీ।శతమణికంక
ణక్వణనచారుకరోదరచామరాళిల। ప్రతిహతకుంతలుండయిసభాస్థలినోలగము
న్నదేవతా।పతిప్రభునిన్ధనప్రభునిభక్తిఁగనుంగొనిమ్రొక్కియిట్లనున్॥ఉ॥ దాన
దయాదిసద్గుణనిధానపరాక్రమభవప్రియానుజుం।డైనదశాననుండువినయంబున
మీదగుసేమమారయన్।గానముఁబంచెమీపదయుగంబునకున్నతులాచరించెమీ।
తోనొకమాటదెల్పుమనెనోరపువేడ్కనినుండుదెల్పెదన్॥మ॥ మనమాతామ

హులాదికాలమున నిర్మాణంబు సేయించియుం। డిన గేహంబుఁ బట్టలఁ గ యెవ్వరచ
టకా లేకుండినఁ గా మీరు గై। కొని పాలించితిరిష్టదద్దపజముఖ్యుల్వచ్చినా రండలు।
స్నానుఁ గొల్వంబుర మేనుమీవలె నెకోన్నాళ్లలఁ గాంక్షించితిన్॥ ఉ॥ అవిమికూరి
మితమ్ముఁడాడుపని వాఁడామాపెపట్టుండె నే సా। నసయుం దెల్పెఁబ్రత్తికంధ
రుఁడు భాషాబాధదీవ్యత్స్వరంబునఁ దేజంబున పటి నెయ్యు మెత రపాముర్ఘిల్విరో
ధంబు సే। యునయమున్నారిమితంబు గానచటనయ్యార్డీమచిత్తంబనన్॥ శా॥ ఆయ
క్షేశుఁడు వత్రికంధరుసమాత్యాగ్రణిం జూచియే। మోయంచుండిలిలింత మా
త్రమునకో రాబాయింతసంకోచమే। లాయీ ప్రోలోకఁ డెంత నాధనము నా
యైశ్వర్యము గా బ్రోవఁ జా। నేయహంకారండసు జీ మీ రెఱుఁగ రేయిమ్మే డిభేదో
త్తికిన్॥ క॥ నేనై చేయఁగవలసిన। పాని నెఱింగించె మేలు తమ్ముఁడు నెమ్మిం। దానిప్ప
ట్టుణ మేలుట। నే నేలుట కంటె వేడ్క యిబ్బడి గాదే॥ అనికలయంబలికి॥ క॥ కాఁపురము
సేయకిఁ కలం। కాపుర మెడఁబాయవల సెఁ గాయెనుబలునా। తావముదోఁపఁగనీక
ప్ర। తావముగల యానుజుఁ దలఁచి ధనదుఁడు పురలన్॥ క॥ రమ్మను మా తమ్ముని దన। సొ
మ్మను మాలంకరాత్మపలతో మేల్గై। కొమ్మను మావలదను మా। నమ్మనుమా యనుచు
దండనాథునిఁ బనిచెన్॥ వ॥ ఇవ్విధంబున ననుమ్యధర్మఁడు దుర్వాదుండగు దశకం
ధరునకుఁ బ్రత్యుత్తరంబు వచియింపదూతఁ బంచి తత్క్షణంబ॥ మ॥ నవరత్నోజ్జ్వల
దివ్యపుష్పకవిమానం బెక్కి వేవేగవి। శ్రవసున్ జేరినపుష్కరించియనుజ ప్రారం
భమాద్యంతమున్। సవిశేషంబుగఁ దెల్పియయ్యుదిని వానం బెందు వత్తీంతమీఁది।
విచారంబిఁక నేమితంత్రిక్రియ నిర్దేశింపవే వావుమున్॥ శా॥ ధనదుం గన్గొని తంత్రియి
ట్లనియెంబుత్రా నేఁడు గాదద్దురా। త్మునిదౌనిప్పనియెల్ల వాఁడెవినియీ దుర్బుద్ధి
యైమూర్ఖుఁడెల్పనరెంటా యగ్రజుప్రోలు గావలెనె బల్మిన్ గైకొనం జోటు లే। దెన
యుం జేలవరిత్యజించెదనిమూర్తిన్ నీతి నేఁ జెప్పినన్॥ క॥ చిలువకుఁ బదనికఁ జూపిన। చె
లువున నావలుకు వాఁడు చేకొనక లుకల। న్బలుకక మొగములఁ జేసురు। లాలుకఁ గవడి లే
డియి చట నుండక చనియెన్॥ ఉ॥ వాఁడు పబాంధుఁ డార్యులగు వారలు పల్కిన వా
క్యపద్ధతిన్। రాఁడు వరావజగర్భుని వరంబున లోకవిభుండు దానయై। వాఁడు దురా
త్ముఁడై నదితినందనులన్ బలుమందిగూడుకో। న్వాఁడు శపించినన్ గినిసినన్ బని సే
యఁడు వానిపైనిఁకన్॥ చ॥ తగనికుమారుఁడైన పుడు తారహితస్థితి యొప్పఁ దంత్రి
కిన్। దగని నసోదరుండయినఁ దానును బాయుట యొప్పసన్నికన్। పగదని నిగ్ర
హించిన ననుద్యభులౌదురు గాన వానితోఁ। దగదిఁకఁ బొత్తు నీకొకహితం బెఱిఁగిం
చెదవిన్ము పుత్రకా॥ శా॥ లీలోద్యానలతానికుంజవిహారశ్లేషాంగనామానసరు। గ్గా

లప్రస్రవదిందుకాంతలహరీసంబంధమందాకినీ|నాళీకోత్పలవాసవాజనితకాం
తాయుగ్మవోల్లాసమౌ| కైలాసంబు వసింపనీకుఁదగునింకన్ జేరుమచ్ఛోటికిన్ ॥
ఉ॥ అచ్చటికేళికావనములచ్చటికల్పితభూధరోచ్చయం|బచ్చటియుచ్చపుంగొలఁ
కులచ్చటిబంగరుచాయతమ్మిపూ|లచ్చటిరత్నమందిరములాత్మకుమెప్పొనగూర్పు
నేకదా|యచ్చటికాపురంబునఁబురారిసఖుండగుపొమ్మునావుడున్॥ చ॥ జనకుని
యాజ్ఞమాళినిడిసమ్మతమొప్పథనేశుఁడప్పుఁడే| ధనమణివస్త్రవాహనకదంబము
చేకొనియాశ్రితుల్ హితుల్| తనయులు సైనికుల్గొలువఁదక్కకలంకఁ బరిత్యజిం
చి శం|భునిశరణంబుఁజేరి ప్రియపూర్వముగాశరణంబు వేఁడినన్॥క॥ శరణాగతవ
ల్లభుండగు|హరుఁడాతనిగారవించి యలకాహ్వయమౌ| పురమిచ్చి మెచ్చిముచ్చి
కఁ|బరమాప్తుఁగానెనర్చి పరిపాలించెన్॥క॥ అనయము వినయము నయమును|ద
నసొమ్ముగ మెలఁగు కీర్తిధనుఁడచ్చటికే|గిననిష్టార్థముఁ జేకొనుఁ| గనరాముధనే
శుఁడిటులఁ గాంక్షితమొందెన్॥ఉ॥ జనలోకేంద్రకుబేరుఁడిట్లరుగఁద్రింశద్యోజ
నీదీర్ఘమై|కనకోజ్జ్వసితసౌధయై సుగృహాయై కన్పట్టు నాలంక వి|జనయయ్యెన్
జెలువొందెనెక్కవిభుఁడానెకాగూడి వీడొక్కన్నఁ జ|య్యన వేయొక్క నిరాకరుకా
దనరు వేశ్యాకాంతచందంబునన్॥ఉ॥ అంతఁ బ్రహస్తుఁడున్ జనిదశాస్యునకెంత
యు వేడ్కనంతవృ|త్తాంతము విన్నవింపదరహాసముతో సభవారిఁజూచినన్| విం
తయె నీభుజామహిమ వీఁడిదియైనఁ గఁబూనరాజరా| జింతమఁగాసి గాదె పురమీయ
కయుండిననంచు వారనన్॥క॥ అదివిజమానని పలుకుచు| మదిలోనముదంబుపొదల
ముంచిముహూర్తం|బిదియనిభాగరావనందను|లదురుగఁడన్ వచ్చి తెలుపనద్దశము
ఖుఁడున్॥సీ॥ తనపురోవీథిమాతామహుల్ మదమత్తమాతంగములమీఁదఁ బ్రీతిఁ
జనఁగ|దనతల్లికైకసిథవళాక్షిముత్యాలపల్లకిపైవారివజ్జనరుగఁ| దనయిరుదెస
లనిద్దఱుతమ్ములవరిమితానీకినీయుక్తులగుచుగొలువఁ| తనవెంబడినెప్రహస్తము
ఖాద్యరసుపార్శ్వమారీచముఖమంత్రిమణులునడువ| దివ్యరథమెక్కి శంఖ
వాదిత్రవేణు|కాహళాదులరవములాకాశమొరయ|ఛత్రచామరకేతనచ్ఛాయ
లొలయ|వింశతిభుజుండులంకఁబ్రవేశమయ్యె॥ మ॥ అరసంబొందుచుమాల్యవ
త్సుమాలిముఖపూర్వాదిత్యులవ్వేళబం|గరుపీఠంబునఁబెట్టి కంతునిడిలంకాపట్టణా
ధ్యాసివై|పరిపాలింపుము దైత్యపాళినను చుం బట్టాభిషేకంబొన|ర్చిరిసుక్రాత్మ
జపత్తలగ్నమున భేరీశంఖముల్ మ్రోయఁగన్॥శా॥ ఆపౌలస్త్యకులేశ్వరుండిటు
లలంకాధీశ్వరుండై హితా| వ్యాపారజ్ఞులబంధులన్ సఖులదిత్రామాత్యులన్
మాన్యభా|షాపూర్వంబుగఁదత్తదర్హపదవీసంఖ్యావ్యులంజేసివి|ద్యాపాండిత్య

తపోబలాన్వయవరోహాంకారముల్ మీఱఁగన్ ॥మ॥ అనవద్యస్థితినుల్లసిల్లుచొక
ఖాఁడాత్మానుజన్ నిండుజవ్వనినాశూర్పణఖాఖ్యఁగన్యఁగనియుద్వాహంబుగా
వింపబం|ధునికాయాన్వితుఁడై తలంచిజలవిద్యుజ్జిహ్వుఁడన్ గాలకే| యునకున్
బెండ్లియొనర్చెఁదల్లి హృదయంబుత్సాహమగ్నంబుగన్॥ వ॥ ఈప్రకారంబున
శూర్పణఖకువివాహంబాచరించి యావిరించిపౌత్రుఁడొక శరత్సమయంబున
మృగయావినోదంబొనరింపఁదలంచి సముంచితకుశీమయాన్యందనారోహణంబుఁ
గావించిధనుర్బాణంబులుధరియించి యొక్కరుండపోయి యమితాగమసమన్వి
తంబై పులస్త్యజన కాననంబునుంబోలెనున్న యొక్కనిర్జనకాననంబుఁబ్రవే
శించియచ్చట॥క॥సురమృగములనిఁక నీటువలె| హరియింతునటంచుఁదెలుపునను
వుననయ్యా|సురశార్దూలుఁడువనధా|సురమృగముల వేఁటలాడుచున్నని యెదుటన్
క॥ మయాసిఁబ్రశాంతకృపారస| మయునిహతాభ్యాసనియమమహిమావహ్యా
త్మ|మయునిగుణముదితనరసుర| మయునిఁదొలుతఁగైకసిమారుఁడుచూచెన్ ॥
చూచితదనంతరంబ॥సీ॥హరినీలములకవ్వనళిజాలములయొవ్వగలకొవ్వరహిఁ మె
వ్వఁగులుమదానిఁ| గలువరేకులయేపుఖంజనంబులరూపుబిరసించువాల్చూపునీటు
దానిఁ|గళుకుబంగరుగిండ్లదుళకించువిరిచెండ్లనడఁగించుపాలిండ్లనతురుదానిఁ|
గండచక్కరదీవిదండికెంపులఠీవిమొలిపించుచెంగావిమోవిదానిఁ|జళుకుచెక్కు
లదానిసిగ్గొలుకుదాని| నొఅవుగలదానిఁదొలుకారుమెఱుపుదాయ| హెచ్చుజిగి
దానిమయవెంటవచ్చుదాని|బాలనొక్కతెఁజూచెనప్పక్తిముఖుఁడు॥క॥ చూచి
తలలూచియొటులని|యోచినతమిఁదలఁచెనొరయనియీయొయారం| బీచిన్నిపొం
యమీచెలు|వేచెలువలయందుఁగంటిమేలోకమునన్॥సీ॥ యీనాతికానుతోనెన
గాకకాఁబోలు నేనంగులడవిలోనీగుచెల్ల | నీచెల్వచూడ్కితో నెనగాకకాఁబో
లుసారంగములుపొదల్ దూఱుచెల్ల| నీకన్యఘనవేణికెనగాకకాఁబోలునహులు
పుట్టలుసొచ్చియడఁగుచెల్ల | నీనెలఁత జేరికాఁబోలునించువింటి | చెంచతమఁడ
య్యుజగముజయించుచెల్ల|నీలలనసృష్టిసేసికాఁబోలుఁబంకజా|సనుఁడువిశ్వము
నస్రష్టయగుటచెల్ల॥సీ॥ ఎలదేఁటివిహారణంబెపుడొందవిప్రఫుల్లకమలంబుదొ
రసైనిక్కలికిమోము| కాఁజిలుకముక్కుఁజేర్పనివక్త్వబింబంబుప్రతిబింబమెనసె
నిప్పడఁతిమోవి| గండుకోయిలకుఁదక్కనిమావిచిగురులశైలిఁగెనీలతకూనమృ
దుకరములు|నవభుజంగాలింగనమ్ముచేకొననిగేదంగితావిఁదెలిపెనీతరుణివలపు|
వన్నెగలక్రొన్ననగటారిమన్నెవాఁడు|చిన్నవాఁడువహించినచికిలికలువ|తూ
పులనమించెనీచల్వచూపులగుట|[illegible]ండ్లిలేనట్టులున్నదిబ్బెగరుహాత్ప॥శా॥ శోప

క్షేత్రము ణజాతియె యెయ్యెది యొ పేరేమందురో యీయాశ్రమం। బీపూఁబోఁడికి నేమి గావల
యూనో యేమియు నతిథి నిమ్మన్నచో । నీప్రాణేశుండు నిభాగ్యనియ్యుఁడొకదా యీయాతన్న
నిం దెలసం। దాపంబప్పటికిఁ దనిం గెలచి మైనన్ దీనిఁ బెండ్లాడెదన్॥క॥ అనుసాహసం
బు తుదినిడి। వినయము గలవాఁడపోలె వింశతి భుజుఁడా। యనపోవు త్రోవకడ్డము। చ
నిపినతియొనర్చి వలికెఁ జతురత్వమునన్॥ ఉ॥ ఓ సహితాత్మ యీ విపినము గ్రమ్మ
గాఁకులమిప్పుఁడించుమిమీ। రేమిటికేగుదెంచితిరి యెప్పుడు నెచ్చటనుందురేమి మీ।
నామములాను పూర్వికగపినన్వలతు న్వినిపింపుఁడన్న వీ। తామయుఁడా మయుండను
దశాస్యునితోఁ గలరూప మేర్పడన్॥క॥ దానవశిల్పాచార్యుఁడ । నేను మయుండనె
డు వాఁడ నిందువదనయి। మ్మానిని మందోదరి యనఁ। గా నెప్పు మదీయపుత్త్రి గాంభీ
ర్యనిధీ॥ఉ॥ నా మహనీయ శిల్పమును నా మగుణంబులు మెచ్చి దేవత। ల్గామయసం ప్ర
సిద్ధి వహియించిన యచ్చరలేమి నిచ్చిరా। హేమకుఁ గామనోజ్ఞ మగు హేమపురం
బు సృజించి యచ్చటన్। హేమను గూడి నేను సుఖియించితి పంచశతాబ్దముల్ ప్రహీన్॥
శా॥ ఏ మాయీశ్వరమాయచే నెఱుఁగఁ దండ్రీ హేమతో నున్నచో । వ్యామో
హంబునఁ బెద్దకాలము తృణంబై తోఁచు నా చెల్వనె। మ్మోము ముక్కంచుకచూడ కున్న
నిమిషంబుం గల్పమా వేయునే । లా మే లెట్టిదొ దాని నిట్టులెడవాయన్ లేన హా
శాత్రముల్॥ శా॥ అయ్యొంబోయెను నాటి జాలి యిఁక నేలా యీవలన్వింటివే। యో
యయ్యా యెటుకొన్న ... ళ్లు వననా యోగంబుగ దౌహ్యద । శ్రీ యుప్పద్మ పలాశ
లోచన ధరించెన్గాం చెమాయావియా। మాయా విన్మతి దుందుభింబిద జనిమ్మం
దోదరీ కన్యకన్॥మ॥ అనిమిషులంతటం బిలువ నంపిన నన్నెడవాసి హేమవో । యిన
నది లేనిచోట వసియింప నహింపక సంస్మృతి ప్రవ। ర్తనము జుగుప్సగాఁ గని విరాగుఁ
డనై తపమాచరింపఁ బో। వ నెనసు కట్టియీ సుత వివాహము సేయఁదలంచి యిమ్మె
యిన్॥క॥ తగువాని నెందుఁ గానక। జగతిం గ్రమ్మరెద రాత్రిచర శేఖరనీ। దగుకుల
ము నామమేవినఁ। దగుదనను చుఁదోఁచె నేనితగు వివరింపన్॥ ఉ॥ నా విని వజ్రకం
ఠుఁడు మనంబున నంత నమందమోదమో। త్మావిను నాకు బ్రహ్మ ప్రపితామహుఁ
డే నుబులస్త్య పౌత్త్రుఁడన్। బావన మూర్తి విశ్రవుఁడు మజ్జనకుండు జగంబునన్దశ।
గ్రీవుఁడనాఁ బ్రసిద్ధుఁడ నరీణవరాక్రమధైర్యధుర్యుఁడన్॥మ॥ లవణాంభోధిగభీర
ఖేయవృతమాలంకాపురం బేలుదు । స్సవరోహా రూపకులానురూపయగు కన్యం గో
రుచున్నాఁడ స్రేఁదు వివాహంబని వల్కన్ మయుఁడు సంతోషించి యర్ఘ్యాండితం। డ
పుమత్పుత్త్రి వరిగ్రహించుటకునూహాపోహాలిం కేటికిన్॥క॥ అనిశ్చితనిశ్చయుఁడై
యా। ద్దనుజనుణికిదార వోసెఁ దన పుత్త్రి క్షయాం। డనలునిసన్నిధిన తండుం। దనరు చుఁ

బాణగ్రహణముఁ దగ నొనరించెన్॥ శా॥ మాణిక్యోజ్జ్వలకంకణస్ఫురితహస్తాం
దోదరీకన్యకా। పాణింబట్టినసాత్త్వికోదయముచూపట్టెన్ దశగ్రీవుపైన్। శ్రోణీ
నాయకయెంతకామసగుణస్థుండైనచో సద్గుణ। శ్రేణీకామించినవారిపొందొల్లసి
నం చేకూరుఁదద్భావముల్ ॥ ఉ॥ రాక్షసరాజ్యలక్ష్మియనరంగువహించినయప్ప
రోహజవ| త్రేక్షణవిట్లు పెండ్లియయియెంతయు వేడ్కదశాస్యరాతుపా|ధ్యక్షుఁడు
మామకుంబహువిధార్చనలిచ్చిన నాతఁడుర్విలలా। టాక్షునినైసనెంచునెకయ
ద్భుతశక్తియొసంగి ప్రేముడిన్॥ క॥ ఇదివరమఘోరసాధన| మెదిరించిన నెట్టివగ
తు నేఁజెలుచుఁబె। ట్టిదుమీఁదఁగానివైవకు। కుదురొందెడువానిమీఁదఁననివీడ్కొ
నియెన్॥ గీ॥ రామయాశక్తిఁగొనికాదె రావణుండు। మున్నుమనలక్ష్మణునినొంచి
మూర్ఛవుచ్చె| నదియుఁబెనులోభిఁబ్రార్థించునర్థియాశ|వలెనిరర్థకమ్మైచన్న
వగలఁబొగిలె॥ ఉ॥ అవియెల్లన్ రఘువీరనీవెఱుఁగ వేయాగాథలట్లుండెని | ట్లువి
వాహోత్సవమాచరించిదశకంఠుండంతసౌదామినీ | ధవిమీఁబౌబలిపుత్రికాదు
హితవజ్రజ్వాలయన్ దానిబాం। ధవుతోరాయనఁగుంభకర్ణునకునుద్వాహంబొ
నర్చెన్మహిన్॥ ఉ॥ సరమంగేసరమంజుసౌరభవతిన్ సౌందర్యలీలావిలా। సర
మాఖాసురమన్మథాస్త్రతులితన్ శైలూషగంధర్వశే | ఖరుకన్యామణిఁజిన్నత
మ్మునకువేడ్కంబెండ్లిసేసెన్ నిశా। చరవంశాగ్రణియట్లదశాననుఁడెదన్ సౌఖ్యా
త్రముప్పొంగఁగన్॥ ఉ॥ ఆదటకొన్నినాళ్లకుదశాస్యునివట్టపుదేవిమైనమం|దోద
రిగాంచెనొక్కసుతునుద్ధతునాతఁడుపుట్టినప్డె।రోదసిభేదిలన్ సురవరుల్ బెగ
డన్ఘనలీలమ్రోయఁగా | నాధృతిమేఘనాదుఁడను నాఖ్యయిడెన్ జనకుండు వే
డుకన్॥ చ॥ దినగులవృద్ధిబొందుశిఖిచెల్వొననద్దశకంఠుపుత్రుఁడ | భ్యుదయముఁ
జెందుచుండెఁబిత్రుపోషణ పెంపుననక్కుమారుఁడే । కదమఁటయింద్రజిత్తనఁబ్ర
కాశిలెన త్తెఱఁగెల్లజానకీ | హృదయసరోజమిత్ర వివరించెదమీఁదఁగథాక్రమం
బునన్॥ చ॥ వినుమటమీఁద బ్రహ్మయొదవించిననిద్దురమబ్బుకుంభక| ర్ణుని మొగ
మానిజాగ్రదవరోధమొనర్చినఁబవ్వళింపఁగాఁ | దనకొకయిల్లుగావలయుదానవ
నాయక యంచునన్నతో। ననుటయునాతఁడప్పనికినప్పడవంచెననేకశిల్పులన్॥ వ॥
వారునుదదాజ్ఞశిరంబునధరియించితక్షణంబ॥ సీ॥ చికిలిప్రాఁగెంపుటిట్టికెలగో
డలువెట్టివజ్రంపుగారలవనులొనర్చి। మూలలరాకంబములుపెక్కుజతఁజేసిజా
ళువాప్రతిమలచాలమర్చి | తులకించువవడంపుదూలముల్ పైనుంచివచ్చరావలక
లుపాదుకొలిపి | వులుదిండిరామొత్తములలోవలనమర్చి స్ఫటికసోపానముల్ వ
రిఘటించి । పుష్యరాగవితర్దికల్ భూరిచంద్ర| కాంతజగతులుగోమేధికవుత

లుపులు॥ క॥ సకలము త్యాలసోరణగండ్లు వేడ్క। నేయఁబడ కిల్లుఁగట్టి రాశిల్పవరులు॥ క॥
ఆమడనర వెడలుపు మూఁ। డామడ నిడివియును గలిగించు తిరమ్యంబై। రామసుభటక
ర్ణసుతుని। ధామందిరముల రమ్యమూలతల్పతతులతోన్॥ వ॥ అటుల ధవళప్రభావ
హసితకైలాసంబగు తన్నివాసంబున॥ సీ॥ కిన్నరాదులఁ గిట్టి గెలుచు నాందోళంబు
మించ బల్మెలుఁగల్పరించుకొనుచు। దిక్పరుల్ చెవుడొంద దేవతల్ వెఱ చెందఁ
బెట్టుగా గురకలు వెట్టుకొనుచుఁ। గలలోన దిక్పాలకులమీఁద నిమారుకొనువారిఁ గ
నివండ్లు కోరికి కొనుచు। నెలవుల లాల దిప్పల నప్పటప్పటికించుకించుక చప్పరించుకొ
నుచు। మురలుచును బోరుచును మేను సాఁచి మిగులఁ। జెమ్మటల దొప్పదోఁగుచు నిమ్మ
ళించి। నిండఁ జామసనుఖమిచ్చు నిద్ర గలిసి। కాలముగ్రమించెన కుంభకర్ణుఁ డధి
పా॥ క॥ క్రూరుఁడు దశముఖుఁ డంతట। దారుహాభవదత్తవరమదోద్రేకమునన్।
మేరదలంపక దుష్టప్రారంభమునం దెబుద్ధియలవరిచెన్నృపా॥ అదియెట్లనిన॥ సీ॥ గ
రుడుల గరుడకంబముల చెక్కట్టి గంధర్వుల గంధర్వతతుల నడిచి। యక్షుల బక్షుల యా
టులఁ బాఱఁగఁ దోలి ఖచరులఁ గుచరులఁ గానదల్చి। కిన్నరులెన్నరు తన్ని నొప్పించి
సిద్ధుల బద్ధులఁ జేసి కలఁచి। సాధ్యుల సాధ్యులై శరణుఁ బొందఁగఁ జేసి యమరులచ
మరుల మండకనిచి। భోగుల విభోగుల నొనర్చి రాగితతి విరాగితతివలెబలు వె
తనొందఁ జేసి। చారణానిలతుషితభాస్వరుల నొడిచి। యుద్ధతేజంబు చూపె లంకే
శ్వరుండు॥ మ॥ హవనంబుల్ భువనంబులుం జెఱుచు మాయల్ దాల్చి గూల్చున్
మాభా। శివనంబుల్ వనంబులీలద్విజులన్ ఛేదించు భేదించుఁ దద్భవనంబుల్ భువ
నంబులున్న తటినుల్ బంధించు క్రందించు నుత్సవనంబుల్ ప్లవనంబుఁ జెందగిరులు
ద్వ్యస్తుప్తినొంచుకున్ వడిన్॥ ఉ॥ ఆకటకొన్నివాళ్ల కుధనాధిపుఁ డంతయు నాలకించి
ఈ। శోకితివహించు తమ్ముని కినీతియు ధర్మువుఁ దెల్పుమారిమిన్। దూతన తిత్వరంబ
నువదశ్వకసంబులతోడ లంకకున్। భీతిలకేగి వాఁడును విభీషణు ముందర గాంచెఁ
గాంచినన్॥ ఉ॥ అన్నయ శౌలి వాని హృదయంబు లరంగ బహూకరించి మా। యన్నకు
సేమమే నదిన మామ్మ గాంచు నె పుత్రులెల్ల సా। భ్యోన్నతు లేక దాకుళలయా
క్తరెయాప్తులు మంత్రులాశ్రితుల్। విన్నటకేల నంపెఁ బతి నేఁడననంతయు వా
డుఁ దెల్పినన్॥ గీ॥ కొంత చింతించి మహితోక్తులు సగౌర। వముననిన నెర్చునేవ జ్యే
ష్ఠదనుఁ డేల। యన్న యివ్వని దలపెట్టెనైన నేమి। వచ్చితివిగద రమ్మని వానిఁ గొను
చు॥ మ॥ గణనాతీతనిశాచరస్తవములాకర్ణించుచుం గంకణక్వణనంబుల్ దగఁ జా
మరంబులఁ బరీవారంబు వీవన్ సభాం। గణసంమర్దము వేత్రహస్తులు దువంగా నిం
డుకొల్వున్నరా। గణునిం జేరి విభీషణుం డెఱిఁగ క్రేశన్ దూతఁ గాన్పించినన్॥ క॥ ధ

నమనిమూలతయావినయం|బుననించుక చేరి మ్రొక్కి ముకుళితకరుఁడై । నిజభుజలబహు
సమ్మదగాం । బుననొదుగుచు నిలిచి వక్త్రముఖుతో నిట్లనెన్ ॥ ఉ॥ స్వామి పరాకు దై
త్యదులపంక్తి త్వదగ్రజుఁడై సకిన్నర । గ్రామణివంశవిత్తగుణగౌరవయుక్తి
మానుఁడౌటయు । నేఁడు మువేఁడిమికాక విశేషముం బెడఁగిం ప్రమించుచు । నీన్నె
యుఁబంచె నెయ్యము వహించి వినుండది విన్నవించెద ॥ చ॥ ఘనతంబొరక
తిసల్పుటనేసుకృతంబు ఘోరతా । తము వరపీడ సేయుటయు బ్రహ్మకులంబునఁ
ట్టి దేవతా । ప్రముఖవిరోధముల్ నెరపఁబాడియె ధర్మము చేతఁగాదెయా । సం
సంపదల్ దొరసి సంతతసుందరముగ్ సుఖించుటల్ ॥ ఉ॥ నా స్తికుఁడుగాశత
కులనాథుఁడౌఁగ డుదుష్టవర్తనం । బాస్తికతాధురంధరునకర్హమె యద్భుతనిష్ఠ
చేనజా । హాస్తి ఘటించి నాఁడవుకృపాగుణమాన్యుఁడవై భుజాబల । ధ్వస్తుఁడవే
యు నేలసురవర్యుల నార్యులధర్మధుర్యులన్ ॥ ఉ॥ నందనమాదియాసురవనంబులఁ
గూల్చితివప్సరోవధూ । బృందముఁబల్మిఁబట్టి చెఱబెట్టితివార్యులు సేయుయాగము
న్నిందగఁ జేసితార్తులసుమానులఁ జంపితివస్త్ర బాదులే । మందిరొయాస్పదము జె
ఉఁగ వైతివి తెల్పెడిదెట్లు నీకికన్ ॥ ఉ॥ గొట్టితనానదగ వెడలఁగొట్టినఁదిట్టు
డంచుఁదోఁ । బుట్టువనాట నెండనకపోయితిఁబల్మి బెట్టుఁజూపినం । జుట్టు
డాఘుదరేసూరతయోజడదారి పెద్దలం । బట్టివధించుటల్యేడఁగుభావము
య్యాతమ్ముఁడా ॥ మ॥ హిమవత్పర్వతతుంగశృంగమున నేని వ్యాళ్లు శైవవ్ర
మితశ్రద్ధనొనర్చి వచ్చి భవదీయాద్ధత్యమాలించి ధర్మము గాదంచుఁ బ్రబోధసే
సితినముంబాటించి వంశోచిత । క్రమముం గైకొనుమంచుఁదెల్పుము నెలుఁత స్వా
మి రక్షోధిపా ॥ మ॥ అదిగాక స్వలకల్మిగన్గొనియ సూయామగ్నుఁడౌ వానికా । వద
చేకూఱునవశ్యమట్టియశముం బ్రాపించెమీయన్నయే । యదితాగా ఁగవిన్నవిం
తువినుడంచున్ దూతకందోయి నెన్నుదుటం జేరిచి వల్కెఁ గ్రమ్మఱ దాంధుండౌ
దశగ్రీవుతోన్ ॥ మ॥ దితిజాధీశ్వర యొక్కనాఁడుతుహినాద్రిం జేరి మీయన్న
దతిసౌభాగ్యనిరూఢిశంకరుని యర్ధాంగంబు నన్నించువ । ర్యతరాసక్తి
చూచె నెట్లులం బ్రాపించెనీభాగ్యమీ । సతికంచుం దననవ్యనేత్రము నీక్ష్యగో
మగ్నాత్ముఁడై ॥ గీ॥ ఇటులఁగుటిలబుద్ధి నీక్షించు యక్షేశు । సవ్యలోచనంబు
లోన । దివ్యరోగమహిమ దేవిదగ్ధము సేయ । నేమి సేయువాఁడనింక నను
త్తవిభుఁడడలియగ్గిరి । యుత్తరశృంగమున నియమయుక్తినిలిచి
వమూ । ఉత్తమశైవవ్రతంబు లొనరించు నెడన్ ॥ ఉ॥ భూరిజటల్ ప్రవాళ
లపొల్పుగనన్ ఘనబాహుశాఖలన్ । మీరి ఘనవర్ణ పర్ణరుచి సొంపు గొన్నె నెలరేక

కోరకా। శారదముఁబూని నీలగళ కాంతులు లేఁటుల నీటుఁ జెందఁగా। దారములీల
మాలి ధననాథునకుం గనిపించి యిట్లనున్॥ ఉ॥ మెచ్చితి నీతపంబునకు మీఁటగు నిష్ఠకు ని
మ్మహావ్రతం। బచ్చపుభక్తి నెవ్వరుఁ బ్రయత్నముతోఁ గిటులన్ ఘటింపలే। రచ్చ
గమున్న నే సలిపినట్ల నెసల్పితి వీవు రుండవే। నిచ్చితి నా సఖిత్వము వహింపుము బుత్త
లితప్రభావమున్॥ గీ॥ దేవ నే దృష్టిఁ గంటివా దృష్టి యొకటి। యనుధరారేణు పరివృ
తజ్యోతి గతిఁబి। శంగరుచిఁ గాంచు నేకపిశంగనయనుఁ। డనఁగ నందున వెలయుదు
వనఘ నీవు॥ వ॥ అనిపరమిచ్చి మాలి రజతాద్రికి నెచ్చెలి కాని వెంటఁ దో। డ్కొని చను
దెంచె నట్లగుట గోపము నాయనుఁ గీదృధమైన వా। ర్తనము నేఁడు స్తబాంధవహితం
బగునగ్రఁ బుద్ధి మాటఁ జే। కొనుము శుభంబు మాన్పు చెడుగుం దన మేలని దూత దె
ల్పినన్॥ మ॥ పది మోముల్ ప్రళయార్క బింబముల రూపంబూనఁ గోపంబునన్। ర
దసంఘట్టన మాచరించుచు నదభ్ర భ్రూకుటుల్ మీరని। ర్వదికన్నుల్ జ్వలితాగ్ని
కుండముల యుగ్రత్వంబు సూచింపమా। ర్ఖుదశాస్యుండల దూతఁ జూచి మిగులం
గ్రూరాత్ముఁడై యిట్లనున్॥ గీ॥ మంచితనమున నీతి బోధించువాఁడ। పోలె తనయుగ్ర
తపమున మాలితోడి। చెలిమియును గల్మి బలిమియుఁ దెలుపఁబంచి। నాఁడె మీఁదోర నా
చెంత నాన లేక॥ ఉ॥ రొక్కము గన్న కల్మి యనురుద్రుని చెల్మి యనమ్మి కొన్నదు।
ర్వాక్కులు నెన్ని సెప్పియనురమ్మని నీవెటులాడవచ్చినా। విక్కడ మూర్ఖ యించడి
దమెత్తి వధింపకుఁ డంచుఁ దమ్ముఁడుర్। మొక్కన దల్చి దూత శిరముం దెగవ్రేసె
వివేకశూన్యుఁడై॥ మ॥ అలకాధీశుని దూత నిట్లతఁడు ప్రాణాంతంబు నొందించి యా
తలయుం గా మొండెము గొల్వులో మెలఁగు భృత్యశ్రేణి పాల్వెసె బ్ర। జ్వలితాత్యు
గ్రదవాగ్ని నేమిడిచినం జల్లాఱు నే నీతి వా। కుల మూర్ఖుండు శమించు నేకినుక శా
కుత్థాన్వయ గ్రామణీ॥ క॥ చెనఁటి యని దశముఖుని ననఁ। బని లేదతనికి హితోక్తిఁ
బ్రకటింపదలం। చిన ధననాయకు ననవలె। జనవర వినుమంత నద్దశగ్రీవుండున్॥ గీ॥ త
నయమాత్యులఁ గనుఁగొని ధనదు మాట। వింటిరే యివ్వ డెంత గర్వించి నాఁడు। మా
కుఁ దనకున్న పాటి వివేకమున్న। దే ప్రబోధింపఁ దాఁ గాక నెవ్వరింక॥ ఉ॥ పట్టణమా
క్రమించి తనుఁ బాఱఁగఁ దోలిన నోర్చి తా నుదోఁ। బుట్టువు గానఁ బోయెనఁట పోవక
నిల్చిన నేమి సేయు నో। గట్టిగఁ జూత మివ్వడల కావురి ముట్టడి చేసి గట్టువిల్। పట్టి
నదిట్టఁ గూడి మన పైభవ శౌర్యముఁ జూపుఁ గాకికన్॥ ఉ॥ మాన్యుఁడటంచు నెంచు బ
హుమాన మెఱుంగక యతఁడై యుసా। మాన్యవిరోధకృద్వచనమార్గణ వజ్జ్రుక
ల నెంచె నింద్రము। ఖ్యాన్యుల నన్నుఁ గెల్వఁగఁ బ్రయత్నము సేయుట యొగ్గడించె
నీ। హైన్యము దీఱ నింక ధనదాదిదిగీశుల గెల్వఁ బోదగున్॥ ఉ॥ లెమ్ము ప్రహస్త తొల్త

నవలీలధనేశునిగెల్చి(బోయెదం । బొమ్ము బలంబుగావలె ననపోక్రిలనుగల్గిన వీర దైత్యులం। దెమ్ము జయానకార్యటులుదిక్కులంబిక్కటిలంగనాబడిక్ ।రమ్మురయ మ్మతోననభరంబడియాతడుసల్లసేసిరక్॥సీ॥ శాతమన్యవశిలాచక్రఘుఘుర దీర్ఘరావంబుదిక్కులువ్రక్కలింప। గారుత్మతద్యుతిస్ఫారసైంధవఖురోద్ధురస ముద్ధతులనిద్దరచలింప। సారసారససరాగచారుకేతనకాంతులాకాశమణిదీప్తినవ హరింప।ఘనఘంటికాఘణంఘణనాదములధరాధరగుహాళులు ప్రతిధ్వనులొసం గ । శరశరాసనముసలముద్గరకృపాణతోమరగదాదిసాధనస్తోమవ్యాప్తి। మిక్క టంబైనయొక్కతేరెక్కివెడలె। వింశతిభుజుండుత్రైలోక్యవిజయకాంక్ష॥ క॥ మారీచమహోదరశుక। సారణధూమ్రాక్షముఖ్యసచివులతోంబెం।పారం బ్ర హస్తుండుముంగలి।యైరాక్షససేననడపెనప్పుడునృపాలా॥క॥ పలలూటాడనదీన దములులకలంగఁగఁజండవిపినములుగూలంబురం। బులుబెదరిమహాతఱంబుఁనబ లలాదబలంబులలకవజ్జకుఁజనియెక్॥ సీ॥ చరనీలగిరిశంకసవరించుకుదమ త్తకరుల దంతురదంతకాండరుచులుఁ । దనువులొందినగాడ్పులననొప్పునుత్తమాశ్వముల ముత్యాలకల్లములరుచులుఁ । బలుమేరువులతీరుగలతేరులనుమీరుకళుకువజ్రపు బండికండ్లరుచులు। కలనైనభయమెఱుంగనిభటోత్కరమెత్తువిచ్చుకత్తులహి చ్చునిచ్చురుచులు । ధవళకేతనరుచులుఛత్రములరుచులుఁ। జామరంబులరుచులొ క్కసారినిగుడి । మెండుకొనివెండికొండపైనిండనాప్ర। చండభుజదండుఁడాతఁ డుదండువిడిసె ॥ క ॥ అనికుంభజుఁడెఱిఁగించిన। వినినవ్వుచురాముఁడవలవింశతి భుజుఁడుక్ ।ధనవిభుఁడునుబోరినవిధ।మునమావినవలతుఁ దెల్పుఁడనియడుగుటయున్

—— ఆశ్వాసాంతము. ——

ఉ ॥ నందకుమారమారదసనందననారదమానసాంతరా।ళిందవిహారిహారిము రళీమృదుగానవిలోలగోపికా । నందనిదానదానవఘనాఘనభిన్నరుదుల్లలద్దరు। ద్బృందతురంగరంగదమరీజనరంజనరాసఖేలనా॥క॥వనదారుణశిఖివారణ । వన జామదవారణేంద్రవరదజగత్పా।వనదానజననిరూఢా। వనదాక్షిణ్యాదిసుగుణవ రరత్ననిధీ॥పంచచామరము॥సనాతనప్రసిద్ధపూరుషత్వకీర్తిభాజనా।జనాదిలో కసంగిమానినంమసౌఖ్యసాధనా । ధనాధినాథనందనాత్మతాపహృత్కృపాఘ నా।ఘనాత్మరూపదర్శనోత్సుకత్సరోరుహాసనా॥****************

గద్య * ఇది శ్రీమదనగోపాలకృపాలలితకటాక్షవీక్షాసమాసాదితచతు ర్విధానవద్యకవిత్వవిద్యావధానాఘనాతనభోజరాజసకలవిద్వజ్జనాభివర్ణితోదీ ర్ణవితీర్ణవైభవాధఃకృతరాజరాజరాజరాజయోగసామ్రాజ్యలక్ష్మీవిలాసధురంధర

ధరాధిప సఖాంతర స్తవనీయానయ కళాయుగంధర బంధుర మనీషావిశేషమంథా నవసుంధరాధరశోధితాగణితగణితశాస్త్రరత్నాకరవినయాదికగుణరత్నాకర కంకంటివంశపయఃపారావారపరిపూర్ణసుధాకరాప్పయామాత్యసంక్రందన నందనవిజ్ఞానవిభవజితసనందనవిష్ణుమాయావిలాసాభిధానయక్షగానవిర్మాణ ప్రవీణతానిధాన పాపరాజాభిధాన ప్రధానప్రణీతంబైన శ్రీమదుత్తరరామా యణంబను మహాకావ్యంబునందు ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శుభమస్తు.

ఉత్తరరామాయణము-తృతీయాశ్వాసము.

శ్రీవనితానిభనీళా। దేవీకుచయుగమదాభదేహరుచిఝరీ। గోవర్ధనలీలాధృత। గోవర్ధనశిఖరివేణుగోపాలహరీ॥ గీ॥ అవధరింపుము కుంభసంభవమహర్షి। చంద్రుఁడిట్లను శ్రీరామచంద్రుఁ జూచి। జానకీనాథ యిటులద్దశాననుండు। విత్తవిభుపీటిపైదండువిడిసినపుడు॥ మ॥ భటకోలాహలముల్ మహారథికశుంభచ్ఛంఖఘోషంబులు। లుద్భటదంతావళబృంహితంబులుహయప్రత్యగ్రహేషార్భటుల్। పటహోద్యద్ధ్వత వాద్యభేదరవముల్ బ్రహ్మాండభాండచ్ఛిదా। పటిమన్ మించెపయోధిరాడ్వ్యవలిగర్భభ్రాణముల్ భేదిలన్॥ వ॥ అప్పుడప్పర్వతప్రదేశంబుననుకూలంబున్నయక్ష కిన్నరులన్నరవాహనునకిదివిన్నవింపకయుమించినమొక్కలించుకశరవరంపరల ముంచినమాటవచ్చుననికొంచికొందఱందుఁదరలకకొందఱలకాపురంబునకరుదెం చియుదంచితప్రాభవంబుమెండుకొన నిండుకొలువున్న కిన్నరేశ్వరుంబొడగ ని॥ క॥ వందనములుచేసివరా। కిందుకళావహాళిమిత్ర యిదెనేఁడుచమూ। బృందముతో దశవదనుఁడు। నందాతీరమునవిడిసినాఁడని తెలుపన్॥ గీ॥ ఆకుబేరుఁడు నవ్వి బళామరేమి। దశముఖుఁడుమందిపని సేయదలఁచెహితవు। దలపనమ్మికముక్క కోఁ తలనుమాట। నేఁడునిజమయ్యె నీకు నేల నెనరు దలఁప॥ గీ॥ మొగముఁబొడువలేని మాంగోవమికనెవ్వఁ। డలుక జొచ్చె నేనిచులకనగుదు। మాటలసేయనియ్యకాఁగి భండనమాచరింపుఁడనుచు వారిఁబంపుటయును॥ ఉ॥ యక్షవరాజ్ఞమాళినిడియు యుడులునక్షులనిప్పులుల్లహా। ర్యక్షములోయనంగహాకహోగ్భటులభ్రమునిండఁజే యుచున్। రాక్షససేనబాఁకిరలరాక్షసులున్నలిరేఁగిమారొ్కనన్। ద్రక్షధరాధ

రంబున రెనంబుజవత్రగతిం దదుద్ధతిన్ ॥ మ॥ అసిఘట్టనోదితవిస్ఫులింగమయమై
యస్త్రానలాభీలకీలసముజ్జృంభితమైగదాముసలశూలప్రాససంప్రేరణా। వ
సరామోఘన్యస్తకృతాభినందనవచోవ్యాపారమైయాతురాతుసనంగ్రామముచూ
చుఖేచరులకున్ గల్పించెదృక్పర్వముల్ ॥శా॥ ఘోరోత్తుంగతరంగముల్ప్రఁబడఁదద్ఘో
రాసిమీనప్రభల్ । మీరన్ సైనికచంద్రులుబ్బఁగగాంభీర్యంబవార్యంబుగా।
భేరీఝాంకృతిరావమొప్పఁగరిఘూత్కృత్కోటిమాటోంగఁగా।బోరాడెన్ వడియ
తురాతుసబలాంభోరాసులొంటొంటితోన్ ॥అప్పుడు॥ఉ॥ కూలెదు సేనఁగల్వైరలు
సుబ్జములున్నడిఁద్రెళ్లు తేరులున్। వ్రాలెడిపెక్కుముల్ దునిసివమ్మగుఛత్రము
లాడునట్టులున్।దూలెడిరూపులున్ దొరుఁగుతోరపునెత్తురుకేరులందుపైఁ। దేలె
డుపీనుఁగుల్గలిగెఘోరతఁబోరెడురెండుసేనలన్॥ ఉ॥ రాతుససేనముందరఁదిరం
బుగనిల్చిరణంబొనర్చ్పన। య్యాతులఁజూచివజ్రముఖుఁడత్యుముఁడై నిజసైన్యర
త్నలా।ధ్యాతులమార్కొనన్బనిచి తానునునిర్వదిచేతులన్ గదా।సితురికాదిసాధ
నవిశేషవిజృంభముగానుపించినన్॥చ॥ చెదరకయాతులద్దనుజశేఖరుబిట్టదిరిం
చిభీకర।ప్రదరపరంపరల్గురిసిపైపయినైకవిధాయుధచ్ఛటల్। గుదిగొనవించిబీర
మునకోయనియార్చినచోమహోగ్రవరుం। డుమరుననొక్కఘోరగదయూని
కృతాంతునిలీలనుగ్రుఁడై॥క॥ వాయువుబలుపిడికుజములఁ। ద్రోయంగలంగున
గజాహతులచేక్షితిపాల్। గాయాతుసేనఁగూల్చెభ।లీయనిశుకసారణాదులెల్లను
తింపన్॥క॥శుకసారణధూమ్రాక్షాదికసేనాధీశులొక్కెదెసదశకంఠుం।డొక్కదె
శయాతులజమువీ।టికిననతిథులఁజేసిరోహటింపకనధిపా॥గీ॥ అపుడువఱచుయాతు
లతిభీతులయిపూరి।గరచుయాతులొడలుమఱచుయాతు। లఱచుయాతులయిమ
హోవాతధూతజీ।మూతరీతిఁజనిరరాతులలర॥ ఉ॥ వచ్చిననొచ్చినన్వెఱచివేఁడిన
నోడినవారిఁబోవనీ। కచ్చెడుగుల్ దయారహితులైయలకాపురిదాకఁగోటలోఁ
జొచ్చినదాకవెంటఁబడిశూలములన్బలితంపుటీఁటెలన్। గ్రుచ్చిరిచొచ్చివచ్చిర
దిగోయనిపౌరులుతల్లడిల్లఁగన్॥ఉ॥ ప్రకటక్రోధమునన్ధనాధిపతిపంపన్వేగసం
రౌద్రాధిక్యంబుటకుఁడన్యతువకేయ్యుఁడొక్కఁడపుడుదండంబై పురద్వారము। త్సుకతం
జొచ్చునిశాటకోటివయిశక్తుల్తోమరంబుల్మరప్రకరంబుల్గురియించినిల్పెదనశౌ
ర్యంబంజభున్ మేలనన్॥శా॥ ఆరక్షోబలనాతనిన్నడువలేకాకంపమాజైందఁగా।
మారీచుండెదిరించిశాతశరసంపన్నత్వమున్జూపనా। వీరుండున్ గదరొత్తివానిశి
రమున్ ద్రేయన్వెసన్గూలెన। త్ప్రారంభంబుడివోవనేలఁబడుపుణ్యభ్రష్టుచం
దంబునన్॥ఉ॥కూలిమహోత్కటమాత్రమునసుద్దెలివింగనిదాటకేయుఁడు। నాన్వ

లుమెఱుంగుతూపులనివారణియత్నునిమేనగ్రుచ్చియా । భీలతఁజూపినన్సురభి
తిజనించియాతఁడుతాళఁగా । జాల్గకవీఁగిపోయిననిశాచరులార్చిరిసంభ్రమంబు
నన్॥ వ॥ ఇవ్విధంబునసంరోధకంటకుండారోధనంబువిడిచిరోధధరాగ్రంబు
దలకడచివాఁటినమీఁటినకౌతుకంబునఁబదిమొగంబులకుఁబుకంబగు మందస్మితంబు
లతోఁబచ్చరాజగతులంగనువట్టుకోటవాకిటి రచ్చవట్టుకొట్టంబునట్టనడితెరువుం
బట్టుకొనినూఱుమొగనలవట్టంబునట్టువేల్పుచలువలంగట్టినగోపురంబుడాసి వా
సిగలచిగురుతోఁగరులందెగడువగడంపుదారబందంబులురులం ద్రోచి మకరాల
జోడుతలుపులువీడందన్నివదారువన్నెపెంపున్నవనులంజూడంజూడ వేడుకయ
గునగరిముందరివైడూర్యమణితోరణస్తంభంబుకడంక సంరంభంబునంజొచ్చివ
చ్చునక్కుంభకర్ణాగ్రజుంగనుంగొని॥ గీ॥ అవటిదౌవారికుఁడుమహాహసితతీ
వ్ర। భానుఁడగుసూర్యభానుఁడప్పఙ్క్తిముఖున।కడ్డమైరొందువచ్చెదవనుచునత
నిఁ।జుట్టుసరుదెంచుదైత్యులబిట్టదల్చె॥ ఉ॥ సింధువుమించిరానియబిచెల్లెలికట్టె
అంగుననన్సురా।బంధుబలంబునిల్పినిలువన్నిలకేగెడుపఙ్క్తికంఠుఁగ। ర్వాంధునిఁ
జూచిపోకునిలుమాచలమాఫలమాబలాపికి। బంధులనెంచవచ్చుటనిపల్కెమహా
గదపూన్చివైచిన॥శా॥ కుంభీంద్రంబుమృణాళముందునుములాగుందోఁపదాని
న్భుజా।శుంభల్లీలసురారిద్రుంచఁగనియాతుండుగ్రుఁడైతోరణ। స్తంభంబుంబె
కలించివైవనతఁడున్దానక్షాధరస్థూలక।య్యంభోజాననదత్తదివ్యవరమాహాత్మ్యం
బునం గ్రూరుఁడై॥క॥అత్తోరణంబెకొనినడు। నెత్తివగులసూర్యభానునిన్మొత్తి
నచోఁ।దుత్తుమురై వాఁడిలఁబడె।నత్తఱిబలువైనచటియాతుబలంబుల్॥క॥ఆబ
లములిటులఁబఱచిన।నలబలమెసఁగన్దశాస్యుఁడసురావళితో। నలకఁగలఁపంగనది
గని।వలికెధనేశుండుమాణిభద్రునితోడన్॥క॥ నొచ్చిరిమనయక్షులువురిఁ। జొ
చ్చిరిరాక్షసులుబాలిశునిదశముఖుని। న్జెచ్చెరనెదుర్పనీవా।రిచ్చఁగలరువిక్రమిం
పనిధిత్రజేనీర్చన్॥గీ॥అనినసామిహసాదనియామితసమర।దోహళంబుననతఁడుచతు
స్సహస్ర।యక్షవీరులుదనతోడనరుగుదేరఁ।గల్పకాలాంతకునిలీలఁగదలివచ్చె॥
ఉ॥వచ్చినమాణిభద్రుబడివచ్చినసైనికకోటికొటలోఁ।జొచ్చినరాక్షసోత్తముల
ప్రక్కగదల్గానిమొండితూపులం । గ్రుచ్చికటారులన్నఱికికుంతములన్బడఁగ్రు
మ్మియార్చిన।న్వ్రచ్చిరినొచ్చియప్పురమువెల్వడిరుక్కలుదక్కెరక్కసుల్॥ ఇవ్వి
ధంబున॥ ఉ॥ నాలుగువేలయక్షులునునల్గడఁగొల్వగమాణిభద్రుఁడు। వ్వైశదశా
ప్యసైన్యములవెన్నైనినెంచఁగదద్వరూథినీ। పాలకుఁడాప్రహస్తుఁడురుబాహు
బలంబునయాతువాహినీ।పాలునిబిట్టదర్పమునుబారెదుసేనలకుబ్బొనర్చుచున్॥

క॥ దళకర్తలిరువురిటువలెఁ। దలపడిపోరాడ రెండుదళములఁగలరౌ। ధలుసు ద్భటులగుభటులును।గలయంబడిపోరిరుత్సుకత వెలయంగన్॥శా॥ కైలాసాద్రిగు హాల్ప్రతిధ్వనులొసంగన్ దివ్యసంబాలకా।కూలత్క్ష్మారుహపాళిమూలములతోఁ గూలన్ భుజాస్ఫాలనో। ద్వేలధ్వానములంఘ్రిఘట్టనములెంతేమీఱఁగాఁబో రిర।హ్వాలస్తత్యద్వయసైనికప్రవరులత్యామదబద్ధస్పృహన్॥ తత్సమయంబు న॥చ॥కరముసలంబుమీఱదశకంఠునిమంత్రిప్రహస్తుఁడుగ్రుఁడై।కరముసలంబు నంగెడపెఁగ్రక్కున వేవురయోధులన్ముసాలా।దరుఁడుపాలాదరుఁడయి గదాహతివేవురనొంచెఁబాటకా।వరతనయుండుద్రుంచెఁగరవాలమునన్ద్విస హస్రయోధులన్॥వ॥ ఇవ్వరుసునవిజపార్శ్వచరులైనచతుస్సహస్రయోధప్రవ రులంబరిమార్చి పేర్చినప్రహస్తాదులంగనుంగొని నిలిఁద్రరౌద్రంబునమాణిభ ద్రుండువానిపైనురువడించిన॥శా॥ ధూమ్రాక్షుండెడసొచ్చిశాతశరవిద్ధుంజేసి పెల్లార్చినన్।బామ్రాక్షుండయియక్షుఁడారిపుగదంబాటించినన్వ్యాతధూ। శా మ్రంబున్వాలెవాఁడుమూర్ఛిలస్వకీయాంఘ్రిస్ఫురద్ఘట్టనన్।సమ్రుత్వంబహిరా జుచెందఘటకర్ణజ్యేష్ఠుఁడత్యుగ్రుఁడై॥క॥అమాణిభద్రుఁగదిసిశి। శామితశర వృష్టిగురియుసతఁడతిపిశుం।డై మూఁడుతూపులనుర। గ్రామణిపేరురము నా టఁగా నేయుటయున్॥ఉ॥అందుననొచ్చియక్షముఖుఁడల్గిగదాహతిమాణిభద్రు మా।ళిందిలకించికొట్టినఁజలించియతండలమాళిరోరార పా। టూందెఁదదాదిగార ఘుకులోత్తమయాయనపార్శ్వమాళినాఁ। జెందెనభిఖ్యయంత పెఱచేఁబఱచెం బరసేనలార్వఁగన్॥వ॥ఇత్తెఱంగునదళవాయితొలంగిపోయినంగనుంగొని॥సీ॥పి డుగుచప్పుడులతో బెడిదంపుటడిదముల్ ఝుళిపించుచునుభటావళులుగొలువ। జ యజయనవనిధిశ్వరమహాశ్వరమిత్రయనుచుఁజారణకోటులభినుతింప। జవన కంఠీరవరాజము లెక్కికిన్నరగ్రామణులుభయభాగములఁగొలువ। నుద్భటా హంపూర్వికోక్తులువెలయఁగింపురుషరాధులు నుగ్రిక్కిఱిసిగొలువఁ। బద్మశం ఖాఖ్యనిధులురూపంబులూని।కొలువబంగారుతేరెక్కిగురుగబ్బాది। సాధనములొ ప్పఁగిన్నరేశ్వరుఁడువచ్చి।చులుకుచూపులదశకంఠుఁజూచివలికె॥ఉ॥తమ్ముఁడవం చునీకొకహితంబెఱిఁగింపఁగదూతఁబంపినన్।వమ్మొనరించివానివలుకువానినిజంపి ననూజయింపరే। ద్రిమ్మరిగుంపుతోడనరుదెంచితినిన్ననేలనీకుడెం। దమ్మునమే లుగాఁదలఁచునన్నెయనందగుఁగాకదుర్మతీ॥ఉ॥ రోగికిభత్యభోజ్యములరోగ ముహెచ్చఁగతిన్బటుక్రుధా। రోగికినీకుమాదృశహితోక్తులఁగ్రోధముమించు మాటికిన్।న్నిగుణవర్య లేటికివినిందయొనర్పఁగనీకతెల్లమా। రాఁగలమృత్యువుద్రి

బోరసి రౌరవబాధలఁ బొందుచు న్నేడ్తున్ ॥ఉ॥ ఆపదలా వహించుచు మదహంకృతి నీగ
తమూర్ఖుఁడు గ్రొవ్వుం। బాపములాచరించి విషయానమొనర్చి శరీరమంతయున్। వ్యా
ధిశమైన చింతలు జడాత్ముఁడు లేని యమపాశబద్ధుఁడై। పాపఫలంబుఁ జెందుఁ దడఁ
బాపముఁ జేసితి నంచు వందురున్॥ఉ॥ అన్నకుఁ దండ్రికిన్ గురున కాపద యొవ్వఁడొ
నర్చువాఁడు గా। నైనన్నదు మాటాగ్రహాతకమసు గాదను వస్తి రమ్మృత్యు వెవ్వఁడున్। స
న్నిహితస్థితిన్ మెలఁగు సంపద పుణ్యావశంబటంచు లో। నిన్నియు నెంచి ధర్మము
వహించు జనుండు కృతార్థుఁ డెయ్యెడన్॥ చ॥ కలఁగక బుద్ధిపూర్వకము గా జనుఁడే
క్రియఁ జేయుఁ దత్క్రియా। ఫలము నుభూతి కాని దిశుభంబ శుభంబిది యంచు రెం
టినిన్। దెలిసి సుకర్మముల్సలుప దేవతలండలు మెత్తురందునం। గలిమియు బల్మియు
చ్చట నెగల్గు సుఖంబె లభించు నచ్చటన్॥ చ॥ ధనము శివస్తు వాహవని తాజన తాదు
లు బల్మి నంతరించిన యావియించు ధర్మములు సేయక యుండిన నేమి యంచున। య్యా
నిమిషులందఱుం బగళులంచు మహాపదలొంగ నున్నని। న్ననుజుఁడ నన్గఁ గల్గు నిర
యంబురయంబు నరమ్ము జేరికిన్॥క॥ అనితమ దోరఁదూ తెఱుఁగున। మునిమారీచ ప్ర
హస్తధూమ్రాక్షశుకా। ద్యనిమిషరిపుమంత్రులు మా। రొక్కనినిలువఁగ లేక చనిరి
కొంచతనమునన్॥ చ॥ అనినిటులాత్మమంత్రులు ధనాధిపుకొల్తల కోర్వ లేక న। ద్ద
నుజవరేణ్యుఁడు గ్రనిశిత ప్రదరంబుల వానిముంచినం। గనలుచు తాసికిన్నరశిఖామ
ణివాని కిరీటపజ్క్తిఖం। గునరొదసేనమభూరి గడగ్గైకొని బెట్టుగ మోఁదియా చిన
న్॥క॥ కడు కోపించిన నాసను। డతని వతుఃపీతముంజొచ్చి పో। యెడునట్లు గ్ర శరం
బు వేయుట యుం యతఁ శుంఠుఁ ధీపత్వమే। ర్పడఁ గోదండగుణారవంబఖిలదిగ్భాగం
బులన్నిండఁగ। ప్పుడు పహ్న్యస్త్రము పైవవాఁడడఁ జెనం భో బాణవేగంబునన్॥
మ॥ శరనంధానదృఢాపకవర్ణాణకృతుల్ జ్యాఘోషణంబుల్ పర। స్పరధికారము
లొక్కచందమున నిమ్మింపగా పిశ్రవఃపుత్రులి। ద్వరుఁ గ్రొన్నెత్తుటఁ దోఁగుచుం
గెరలుచున్ రోషించుచున్ డాయుచున్। హరియుగ్మంబన నిద్దఱిద్దఱయి శౌర్యస్ఫూ
ర్తిఁ బోరాడఁగన్॥క॥ రణమున నవిరధాయుధ భా। రణమున సరిపోరు యతఁడు రాతన స
వరులన్। బ్రణుతించిర సురులమరా। గ్రణియున్ మాయఁ గొనిన్యాయ్యరణవిము
ఖుండై॥సీ॥ ఒకసారి మేఘమై యుడుపీథి గనిపించుఁ గనిపించి పిడుగులు గ్రమ్ముఁ గుఱి
యు। నొక తేపసింహమై యుద్వృత్తిఁ బలితెంచుఁ బలితెంచి కహకహార్భటి వహిం
చు। నొకతూరి కొండయై యురులీల నెదిరించు నెదిరించి యెగసి బిట్టదరఁ జేయు। నొక
మాటు వార్ధియై యూర్ములతో ముంచు ముంచి రోదసి యెల్ల ముంచివైచు। నొక్క
పరి వ్యాఘ్రమై వచ్చు నొక్కమారి। సంప్లిష్టమై తోఁచు నొకపరి భారువాహి। కరణిఁ

గనుపించు నొకతూఁరు గానుపించు । కడఁగు మాయానిరూఢి నయ్యసురవిభుఁడు ॥ వ॥
ఇటువలె బెక్కుమాయల ధనేశ్వరుని భ్రమియించి విక్రమో । ద్భటగతి మించిని
స్ఫురగదండల మోఁదినఁ గ్రొత్తనెత్తురుల్ । జొటజొటఁగారఁ జూచిన యశోకము
గాలికిఁ గూలుచాడ్పున న । ధటుకున వ్రాలెఁ దేరుపయిఁ బసవసైన్యములుల్లసిల్లఁ
గ౯ ॥ వ॥ ధనదుండిగతి మూర్ఛఁజెందినఁ జని కాపాడుచు త్రైదృ[illegible] । కన్నకనం [illegible]
టినీ సమీపమునకుఁ గొంపోయె నప్పు డుల్లసిల్లి [illegible] బునప్పుడు [illegible] వ్రాఁకిడుమ౯ గి
రిబిలంబుల్ సొచ్చియున్వెచ్చి కానన ముల్ చూచియుఁ గోనలం బడియు దైన్యంబొం
దిరెంతే నియుఁ౯ ॥ గీ॥ మూర్ఛ మునిఁగిన ధనదు సమ్ముఖముఁ జేసి । శంఖపద్మాదినిధులు
విశ్రాంతిమాన్చి । నంతదశకంధరుఁడు నిట్టులన్నఁ గెలిచి । పొలపుకాంతవినగరంబు
సొచ్చి యుచట ॥ సీ॥ శాతకుంభ స్తంభ సాహస్రములు గల్గి వైడూర్యతోరణావళులు
గలిగి । నవ్యమౌక్తికవితానవితానములు గల్గి శశికాంత వేదికాచయము గలిగి । సౌగ
సైనమకరాలసోపానములు గల్గి కస్తూరికాలోవలిమొల్లఁ గలిగి । కామితార్థములి
చ్చునమృతములు గల్గి వికచకల్హారదీర్ఘికాకలు గలిగి । మానసజవంబు గల్గి రాజుగతి
గల్గి । కామరూపంబులు వహించు గరిమ గల్గి । ప్రబలు వరపుష్పకజితపుష్పకము గాం
చి । యందుమైనెక్కి యతఁడు తారాద్రి కరిగె ॥ ఉ॥ తరళోత్తుంగతరంగఘుంఘుమా
రవోద్గదివ్యనంబారవి । వరజొబ్బందమరందతుందిలమిళిందధ్వానసంబంధగః ।
ధరమాబంధురమందరానిలునిచేత౯ శ్రాంతివాయ౯ ధనే । శ్వరుఁడుం౯ దెప్పిరిభీ
తిసేనఁ గొనిలజ్జంజేరవీఁడమ్యోడ౯ ॥ ఉ॥ ఆజతనూజనింటి వెదశానను డిట్టులఁబు
ష్పకంబుతో । నాజిజయంబునున్బరసి యావలఁబోవుచుఁ జూచెఁ దరక౯ । రాజి
తశైలము౯ దవనరథ్యనిరోధకృదత్యుదగ్రతా । రాజితసాలమండట చరత్కరిసిం
హాతరతుకోలము౯ ॥ గీ॥ చూచి యచ్చోటివింతలు చూడవలసి । బలిసియిరువంకల
నుదైత్యభటులు గొలువ । చెలువమొలికెడు యమ్మహాశిఖరమెక్కి । యుక్కడఁజ
రింపమారీచుఁడతనికనియె ॥ ఉ॥ కలధౌతాచలధీధితిప్రచయమోఁ గంగాప్రవా
హాంతరోజ్జ్వలడిండీరనికాయమో శబరకాంతాహారధన్యమౌక్తాస్త్రమో । దళితప్రాం
చితచామరవ్రజమొ తారఁజిల్లు రెండాఁబుచే । తులతోఁడుండిన రెల్లుటిల్లుగనుమా
దోషాచరగ్రామణీ ॥ సీ॥ శైలజాసహచరోజ్జ్వలరుద్రకన్యకాచరణాలక్తావంక
మొరసినదియొ । యుదినగంబను పేరనింపొందుఁ గావున విపులంబు గాఁబల్లవించిన
దియొ । తనగిరీశత్వమందఁ జొదోఁవనభంబు మించు పెంజెడలు వహించునదియొ ।
సానుభాగచరద్భుజంగభోగమణీసమంచితప్రభ నాక్రమించినదియొ । లేకధన
నాథుఁ గెలిచి త్రిలోకవిజయ । వాంఛఁగరుడెంచు దేవరవారి దోఃప్ర । తాపమిడనుండి

నదియొనాఁ దరుణతరణికిరణగతి గైరికంబులిగ్గిరి వెలింగె॥ చ॥ తిరముగ జైత్రయా
త్రచనుదెంచిననిగాగ నియీశుభృత్తుని ఝుంకారములఁ బాద్యమిచ్చి రవిసంజ్వలితా
ర్కమణీవిభావరం। బరలని వాలి సేసి వనభవ్యశుకాదివిహంగమోక్తివై। కరినుతి
సల్పెడిగీరజితకాంతులవెల్లఁ దనంబుఁ జూపుచున్॥ సీ॥ చిగురుజొంపములరంజిల్లె
నీయులఁదోఁట వెలువరణకు వేడ్క సేయు నేమొ। విరిగల్వ విరులచే వెలసినికొల
నిందుఁ జంద్రుఁ జూటుఁడు కేళి సల్పునేమొ। సంతానకుసుమవాసనలూనెనికోన
దేవకన్యకలు వర్తింతురేమొ। పువ్వుపుప్పొడిదుమ్ము పొదలెనిప్పొదలలో సిద్ధులు తె
పుడు వసించునేమొ। తనరె బహుబిల్వరుద్రాక్షతరువులిచట। బ్రహ్మవర్యులకి
విరచ్చపట్టులేమొ। యనుచు మారీచుఁ డెఱిఁగింపనచటనచట। నయ్యసురభర్త వి
హరించునవసరమున॥ సీ॥ చమ్మచీకటి గ్రమ్ము క్రొమ్మావిగుబురుల నల్లి బిల్లియ ద్రా
క్షవందిళ్ల నడుము। వడిఁబాఱు విరితేనెవాఁకలందరుల వెంబడి ఘుంఘుమను భృంగము
దము తావిఁ। బొలుపొందు విరవాదిపొదలలో సుంపులువడి సురపొన్నపుప్పొడిదు
మారి। మొలసిన లేఁ దెమ్మెరలయెమ్మె గనుకమ్మ బంగరుపూఁదోఁటవజ్జ నరుగ। మరు
కతనిబద్ధభూములవులయారేవె। లుంగురాతిన్నియలచెన్నె సంగుపొగడ। మ్రాని
నీడలఁ దగు నెక్కొనలోనఁ బుష్పకవిమానము టుపాఁగిపోక నిలిచె॥ చ॥ నిలచినఁ బ
క్తికంధరుఁడు నివ్వెఱఁగందియి దేలనిచ్చట। న్నిలిచె నుశక్తుఁడేయితఁడు నిల్వఁ
గదీనికి మగఁడుస్థలం। బులుగలవో టుచూడుఁ డటఁ బొండని మంత్రులఁ బంపవార
లి। కేలఁ కుసుల సంచరించి వరికించియు హేతువు గానకవ్యేడక్॥ క॥ అలమారీచుఁ
డు దేవవింతయిదియ దౌర్ధ్యతుని గానియ। నృలఁ బైనూని చరింపదోయితఁడు
క్రోధోద్రేకియైనిల్పెనో। తెలియుండంచనునంతలో వికటుఁడై దీప్తాస్యుఁడై కు
బ్జుఁడై। బలధుర్యుండగు నందియుండుఁగనియప్పాల స్తుత్యతో నిట్లనున్॥ చ॥ నిలిచె వి
మానమం చరజనీచర నివ్వెఱఁగంద నేలయీ। నెలవున దేవితో హరుఁడు నేఁడు విహా
రము చేయుచున్నవాఁ। డలగరుడోరగామరవియచ్చరులోడుదురీడఁ జూడనిం। దు
లకరు దెంచి నీబలముతోఁ జెడిపోకతొలంగుసావుడున్॥ చ॥ పటపటవండ్లు గీటుకొని
పక్తిముఖాసురభర్తపుష్పకం। బటుడిగి శంభుఁడెవ్వఁడహా హానను నిల్పెడు నం
తటచ్చెనేఁ। యిటనిను నీశివున్ని లువనిచ్చిన యట్టులగాదె యుంచుదఁ। ద్రైటముననుండి
యగ్గిరివతంసము క్రిందికి వచ్చి చెచ్చెరన్॥ క॥ ఉరుశూలము గొని రెండవ। హరునివ
లెను దీప్తవిగ్రహము మీఱఁగవా। నరముఖమొందిన నందిని। బరికించి దశాననుం
డు వకవకనగియెన్॥ ✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽
గీ॥ ఇవ్విధంబున నందనుఁ జూచినవ్వుచున్న। యతివిమూఢుని దశకంఠునన్నె చూచి। యా

పరశివుఁడైననందీశుఁడాగ్రహముప్పొంగించి కటకటంబడి దశకంఠునిట్టులనియె॥ మ॥ శివ
దనుండనైననునుఁగన్గొనినీవవమానదృష్టితో। నిపుడుహసించినావుగదయీదృశవ
క్త్రిముఖుల్ నఖాయుధుల్ కపులిఁక నీకులంబడఁచఁగల్గెదరంతటఁ గండ్లగర్వముల్।
దవమునఁబుట్టుబెట్టెదము తానెఱుఁగంగెదు రాక్షసాధమా॥ శా॥ శాపోక్తుల్ వచ
రింపకున్న నెదిరించఁగా రాదెయొంటేనినీ। చాపారంపరిమున్న గాస్వతఁడవై నా
విట్టిపీనుంగుపై। నేవుంజూపఁగనహహా నెయిదిగాకీచేయుపాయంబుచే। నావ
జ్ఞాధిపమునిఁగిపోవఁగలవేళాయింకని న్నెంచఁగన్॥ క॥ అనియానందిశపించిన।
వినియానందించిసురలువిరులుగురిసిరి। వ్యోమవీధిదేవదుందుభులును మొరసెఁ బె
రసెసుఖములోకములెల్లన్॥ ఉ॥ అంతదశాననుండు మదాంధుఁడుగావున శప్రుఁ
డయ్యు। నెక్కుంతయుజింత లేకమరి హెచ్చినభీషణరోషవహ్నినే। త్రాంతరశో
ణకాంతులుబయల్ వెలువంగలధౌతశైలరా। డంతికవర్తియై పలికె నగ్రమునన్ని
లుచున్ననందితోన్॥ ఉ॥ పెక్కులు ప్రేలనిచ్చినను బ్రేలవె నీవశుబుద్ధిమాటలం। ద
క్కనెచక్కఁగానెదిరిఁదన్నెఱుఁగవటుండుపుష్కరం। బెక్కఁడనాఁగిమీఁదధి
పుఁడింకసుఖంబుననుండుఁగానిలే। యెక్కెనవెండికొండనిదియేఁబెకలించిరజంబు
చేసెదన్॥ వ॥ అనిదురాగ్రహంబునం బలికియుద్దశగ్రీవుండు రవిగ్రహంబు నెరయు
నుదగ్రవిగ్రహంబుతోనమ్మహోగ్రావంబు శిఖరాగ్రంబనగళలీలంబట్టియిట్టట్టు
గదలించిబెట్టుగదలినయగ్గట్టుచుట్టుగనుపట్టునెఱెయులిరియంబదఘట్టనంబుగావిం
చిగీర్వాణగణప్రాణనిర్వాణప్రవీణతాధూర్వహమర్వారగర్వాకరదర్వీకరభీ
కరంబులైనవింశతికరంబులుసారించిహుంకరించియహంకరించి పదిమొగంబులు
జేగురించవేగురించుసాహసోత్సాహసంపదలతో నిజభుజాంగదంబులొండొంటి
తోనొరయనిజాట్టహాసంబునగుహాసహారంబులువూమోఁగరయనిజవిలోకనంబు
లమిడుంగురులుగురియనిజదంతఘర్షణంబునదిగ్గజంబులు చెవుడుపొరయ ని
జప్రతాపంబుమెఱయనిర్నిమిత్తమిహీభృత్తుహత్తిసుత్తవృత్తింజావ నేల
యదితద్బలంబులుతనపైసురువడించెనోయనశరభ సింహశార్దూలఋక్షప్ర
ముఖవనజంతువులుక్రేళ్లురుకఁ జెవాఁరగంబులుసరగనరుగఁగూడకచూడఁగొప్ప
లుసుపిప్పలాదితరువులంజుట్టుకొనిబుసకొట్టుచునవియున్ జావకట్టుపడనెడఁగ్లున
లగివడఁగలవిసినయిసినఁదదగ్రజాగ్రన్మణులుఫణిభూషణునకస్ఫురవస్థముదుంబులు
పులిదుచున్నవడువునదవ్వులమిడిసిపడగడగడవడఁకుచునడుగనిజడువునందముఁ
గౌఁగలించుచెంచుమించుబోఁడులకౌఁగిళ్లసనంగిపెనంగివారింపనంగుఁగలడు
గుపొంపఁగూడకదెబ్బసంగూలినెత్తంబువట్టులఁబొర్లిగింతలుపెట్టినట్టిపింఛలుగ

దుభ [illegible] సేనలీ సరణిఁ దివిరి [illegible] [illegible] నుజము
దలుపై లావరనుజ [illegible] తేట [illegible] శత్రువులు పోరిరి రసమున॥ [illegible]
సీ॥ చరటాహతులఁ భూమి జనియించు [illegible] చేతిఖలదిక్కుల [illegible] నించి [illegible]
లిపించు [illegible] ల్లడు [illegible] మించు [illegible] జనుండు [illegible]
పించుజం [illegible] బొమ్మలట్లుఁ జెందక క్రమ్మ [illegible] డియాడి। [illegible]
కొలుదు [illegible] గ్రొ [illegible] త్తనెత్తుటి [illegible] దొమ్మ దోగి తోగి। చెయ్వులు [illegible]
లఁ జెందిచెంది। యుద్ధకలిమి నొకింత లోఁ దెలిసి తెలిసి। సింహములలీల గర్జనల్ సే
సి చేసి। యుభయ యోధులుం బోరాడి రొక్క మొగిని॥ అప్పుడు॥ గీ॥ ఓజలు [illegible] రు
యిర్వై పైఁ బోరలు హారులు। [illegible] తేరులు బలమైదిమొులు సుభటులు। వ్రాలుకవ
గలు నెత్తుటఁ దేలుగొడుగు। లలబలములందు రెంటను గలిగియుండె॥ సీ॥ పొలసు [illegible] శా
రి ప్రేగులు [illegible] డియున్న ప్రేత వ్రాతములబీ [illegible] తనము [illegible] సెం। బ్రహ్మ [illegible] లకస్థిహా
రములియ్యఁ గోరిన ఢాకినీ తతియభీష్టములు గ్రైఁ। గీలాలనదులలోఁ గేళి సల్పఁదలం
చు శాకినీ సమితి ముచ్చటలు దీరె। బచ్చి పీనుఁగులకై బహుదేశములు దెంచి నట్టిభే
తాళులయాత్మలలరె। గ్రొవ్వు [illegible] మెదడు నుగూర్చి బ్రహ్మ। రాక్షస శ్రేణు
లకు సమారాధనంబు సేయ నెంచిన దయ్యంపు చెలులమొన్ని। కలుసు ఫలియించె న
మ్మహాకదనమునను॥ శా॥ ఆలోనం బగవారిఁ గన్మొఱఁగి మాయాయుద్ధలీలారతా
శైలూషాత్మజులం బరస్థలయి మజ్జామాంసచమావ్యస్థులుగా। శైలాదుల్గరియించి
సేన నెగిలించంగాంచి కల్పత్కుయు। ద్యోలగ్రీవునికై వడిం భరతుఁడక్షీణక్రుద్ధా
క్రాంతుఁడై॥ శా॥ సంవర్తారుణమండలస్ఫురితతీక్ష్ణజ్యోతిరుజ్జృంభియా। సం
వర్తాస్త్రము వింటఁ బూన్చి జగముల్ కంపించఁగా నేసినన్। సంవర్తాశుగవేగమొ
ప్పనదియుం జ్వాలాస్ఫులింగోగ్రమై। సంవర్తాగ్నివలెన్ దహించెనపుడా శైలూ
షజశ్రేణులన్॥ క॥ ఈరీతి కూఁడు కోట్లను। వారధిగతులక్షణములోన నడఁగించిన
యా। ఘోరాస్త్రరాజము వసం। హారముగావించె భరతుఁడక్కురులువొగడన్॥
వ॥ భరతుండీగతి నగ్రశాత్రవతతిం భంజించి తద్దేశముల్ పరశప్రౌఢిమ నాక్ర
మించి ప్రజలెంచన్ సింధుభూమిన్ సుఖ। గ్రరమావైఖరిమించ నొక్క పురమున్

గాంధారధాత్రి స్వభా।కరశోభిల్ సుతునకుం బనొక్కపురముం గల్పించియా రెంటి
కిన్॥గీ॥పొసంగ దక్షశిలయుం బుష్కరావతియు నా। సంజ్ఞలాచరించి స్వాగ్రభం
గిఁ దనరు తక్షశిలను దక్షునిం బుష్కరా।వతిని బుష్కరాఖ్యసుతు నిలిపె॥వ॥పుర
ములరెంటనిక్కరణిం బుత్రకులకొసిరులొందనిల్పి యా। భరతుఁడు నాఁడు పెఁటి
కలపట్టణముల్ ధనధాన్యసస్యభా। స్వరములుగా ద్విజాతినృప వైశ్య భటాదికజ
నాద్య వైభవా।కరములుగా రథేభతురగస్ఫురితంబులుగా నొనర్చెనన్॥ సీ ॥ రాజత
జ్యోతిఃప్రరాజత ధారాగార రాజిత ప్రాకారరాజిఁ దనరి। చంద్రమండలతుంగ
చంద్రమండితశృంగ చంద్రశాలాచంగశాలలఁ దగి।రమణీయతర వాసరమణిప్ర
భాపిశాసారమణిస్ఫురిత గోపురముల నెంసి।రాజరాజధనోత్కరాజ ప్రశంసా
సరాజమార్గములచే రహి వహించి। కేళికాసారవాపికా శ్రేణి పూవ। కృత్రిమకుధ
రోపవన దేవగేహముంద। రాధ్యజవిచిత్ర కుడ్యతోరణవిశేష।భాసురశ్రీల నొప్పె న
వ్వట్టణములు॥క॥అలకామరావతుల క్రియ। నలరెడు నవ్వట్టణముల నైదేండ్లలమి।
న్నిలిచి కుమారుల వీడ్కొని।జలువేడుక రాముకడకు భరతుఁడు వచ్చెన్॥గీ॥ వచ్చి ప
రమేష్ఠినర్చించు వాసవుండు।పోలె నతఁడన్న పాదాబ్జములకు మ్రొక్కె। యతులమ
తిఁ బూజలొనరించి యారివధంబు।మున్నుగాఁగల కార్యముల్ విన్నవించె॥గీ॥ విన్నవిం
చిన రఘురామవిభుఁడు సంత।సించి తమ్ములనిరువురఁ గాంచి యనఘు।లార మనయా
మిత్రేయులకై సపురము।లెవ్వి యొసఁగ నై కయీపుత్రుఁడిట్టులనియె ॥ ఉ ॥ అంగధ
రాంగణ మౌక్తికసంగదమై తనసంగదీయమి।వ్యాంగదుఁ జేలునుత్తరదిశాభరణం
బనఁ జంద్రకాంతసం। జ్ఞంగర మొప్పు ప్రోల్లదను జన్ముఁడు గైకొనునట్లు జేయుఁడ।
న్నంగదుసంతసిల్లి రఘునాయకుఁడంచిత వాసరంబునన్॥గీ॥ అట్టివారికిఁ బట్టము
గట్టి వచ్చె।హిమునసంగదుని లుపలక్ష్మణుఁ బనిచెఁ। జంద్రకేతుని మల్ల దేశమున ను
నుపఁ।బనిచె భరతుని సహాయముగా బలములొసఁగి॥ చ॥ పనిచిన వారునవ్విభుఁడు పం
చినకై వడి నందునందున।త్తనయులనుంచి వారికిహితంబు పదేశ మొసంగి రాజ్యము।
ల్పనుపడ నొక్క వత్సరము పాయక తాము వసించి తత్తదా।ర్యనుతుల వారి వీడ్కొ
నినిజాగ్రజుఁ గొల్వఁగ వచ్చి రయ్యెడన్॥ ********************
గీ॥వచ్చి కొలుచున నుజవరులతో రఘుభర్త।దనరె గార్హపత్యదక్షిణాగ్ను।లనుస
రింప వెలయు నాహవనీయాగ్ని।పగిది విభూష కాంశువులు వెలుంగ॥గీ॥ఇవ్విధమున
రాముఁ డేకాదశసహస్ర।వత్సరములు పరమవైభవమున। నేల నాల్గుచెరఁగుల లేలెఁ
ద్రేతాయుగం। బాదియుగము లీలనతిశయిల్ల॥క॥ఘనముఖులు భరతలక్ష్మణు। లన
వరతము రాము సేవ నాసక్తమతిం। దనరుచుఁ గాలము చేరువ। యనిమొతెఁగి యుఁగ

లఁగకుండి రానిమయమునన్॥ సీ॥ తనశోణతారకాంతిరకాంతిచంచలచంచలాంచ
జ్జటాచ్ఛటలనించి। తనచతుర్దంష్ట్రికాతళతళత్పరిశుద్ధసితాంగరాగనంవదల
నూంచి। తనకేలిదండంపుపండితనంబెల్లహస్తస్ఫురద్బ్రహ్మయష్టినిలిపి। తననిండు
వేనికం దెనచాయకట్టిబద్ధనవ్యకృష్ణమృగాజినమునఁబూన్చి। శాంతభావంబుదరు
కా ప్రసన్నముఖము। నిర్మలోదకపూర్ణకుండికయుఁదనర। జటిలవేషంబుధరి
యించిజముఁడు వెలిసె। జారమననేసు దెంచిలక్ష్మణునికనియె॥ ఉ॥ ఇచ్చటికొక్క
తాపసకుఁ వేశ్వరుఁడంపగ నేను దూతనై। వచ్చితిఁ బ్రహ్మబంధుకులవర్యునిఁగన్గొనిమా
టలాడగా। నచ్చుతురామ్మతోఁ దెలుపుమయ్యమదాగమనంబువావుడుం। జెచ్చెర
లక్ష్మణుండునృపుఁజేరికరంబులు మోడ్చియిట్లనున్॥ చ॥ దినకరతీక్ష్ణతేజమునఁ ద్రిష్టి
కి వ్రేఁగొనరించుచున్నవాఁ। డనితరధర్మమూర్తియొకయార్యునిదూతతపస్వి
దేవరం। గనుఁగొనిమాటలాడుటకుఁగా మొగసాలకువచ్చినిల్చివాఁ। డనవినిరా
ముఁడాతనిరయంబునఁదోడ్కొనిరమ్మనావుడున్॥ చ॥ అతఁడునుశీఘ్రయానము
ననమ్మునిఁ దోకొనివచ్చునంతలోఁ। బతి యెదు రేగి నమ్రుఁడయి పాద్యము మున్నగఁ
బూజలిచ్చియు। న్నతకనకాసనస్థితుఁ నొనర్చి ప్రసన్నతమించఁబల్కెనో। యతులవి
వేకయొవ్వరిటకుంవఁగ వచ్చితిరానతియ్యవే॥ వ॥ మిముఁ గనుఁగొన్నయంతనలమిత్రు
నిఁ జూచినయట్లమానసాబ్జములరెనాడు మేము తెలుపంగదెయున్న నతండనున్ రహ
స్యముగవచింతునిజ్జనులనందఱఁ బంపుము రామ నీవెకా। కమటెవరుల్వినంగనధికా
రులుగారు మదీయవాక్యముల్॥ క॥ అదిగాకయిర్వురము నసహ్యాతయులమై మా
టలాడు నెడనిచటికిని। తిదొరంగివచ్చినాతని। విదళించెద వేనిఁగార్యవిధమెఱిఁగిం
తున్॥ చ॥ అనవిని కొంత సేపుహృదయాబ్జమునందలపోసిమంచిదే। యనిసభనున్న
యందఱఁ బ్రియంబునఁ బంచి విభుండు లక్ష్మణుం। గనుఁగొని నీవు వాకిటనె కాచుక
యుండుమి యొవ్వరైన వ। చ్చిననిది వేళగాదనివచింపుము పొమ్మనిపల్కె నయ్యెడన్॥
క॥ ఆమహామునిశేఖరుఁ। డేకతమున నున్న రాఘవేశ్వరుఁగనిసీ। తాకాంత బ్రహ్మ
వనువఁగ। నీకడకేతెంచినాఁడ నేనంతకుఁడన్॥ ఉ॥ ఈవున్నపాలమాత్రుఁడవెయీ
సచరాచరభూతకోటికిన్। దేవుఁడవైనవిష్ణుఁడవు దేవకిరీటచిరత్నరత్నశో। భావృ
తపాదపద్ముఁడవనాదివనంతుఁడవబ్జగర్భుఁడ। య్యావిని పింపుమన్న విధమంతయు
నూఁకొనుముఁగ్గడించెదన్॥ సీ॥ ఆదికాలమునక్షీరాబ్ధిలోఁ జిలువమన్నీని పైఁబవళిం
చి నిదురఁజెంది। కొన్ని కల్పములరుగుటయు మేల్కొనిభవన్నాభిఁబుట్టినతమ్మిననుసృ
జించి। నీవీనులందె జన్మించినమధుకైటభాఖ్యులఁ ద్రుంచితదస్థితతుల। ధరముల మెద
డునధాత్రియుఁగల్పించి లోకాధిపత్యంబు నాకొసంగి। బాధలిడు దైత్యులవధింప

ప్రతినఁబూని। వెనుక రావణుచే నొచ్చి వేఁడుకొన్న।సురలరక్షింపదశరథసుతుఁడ
పగుచు।నవతరించితివని నెంచితసురవరుని॥గీ॥ మొదటఁబలికినచందానఁబడునో
కండు। వేలమంద్లుర్వి నేలితి వేలయుఁక। యాగము సేయుచు సర్వమర్త్యభావమున
ను। నిలుము రాజ్యేచ్ఛఁగలిగిన నేలనధిప॥ వ॥అనినరఘుశ్రేష్ఠుఁ దెల్పుడు. నెనంచుఁబరేత
విభుండు పల్కె-న।న్నిని చిఱునవ్వునవ్వి రఘువీరుఁడు వారిజసంభవుండు పల్కెనదె
హితోక్తిఁగావలయుకృత్యములన్నియు నెన్నియుద్దండంబునులిక లేవువచ్చెదఁబ్ర
భావనిధీ యనిపిల్కుచున్నెడన్॥సీ॥ఘనసామగస్ఫశక్తి నిహూవుఁగనదము మహర్షి
ముకాగ్రగణ్యతపసాంచె। సత్రిస...మునిశోభా త్రిదహామునకేతితివరేణ్యుఁ
డుఘలాకృతిఁబసించె।నిం ద్రరాజ్యవిభూతినేమానిశోపాక్ష రావలివాయువైయు
బ్ధిఁగలిపెరుద్ర నిజుత్యుగ్రరోషాగ్ని దుముసీశ్వరునిఛందమునగోచరతఁజెందె।
సత్ర్రిము ర్వాసుఁడవ్వేళ నరుగుఁదెంచి। మోసలపసించు రాముతమ్మునిఁగనుఁగొని।
యధిపుతోఁదెల్పుమా రాకయనిననతఁడు। నెంతయువినీతుఁడై మ్రొక్కియిట్లులని
యె॥మ॥జటిలాగ్రేసర వేళఁగాదురఘువంశస్వామియేకాంతలం।పటుచేతోగతినొ
న్నవాఁడుతుమియింపం జెల్లునొక్కింత సే। పటకున్నాకునుఁబోవరాదనినరోషా
గ్నిజ్వాలజ్వాలికా।చటులక్రూరకటాక్షుఁడై యతఁడనన్స్వామిత్రితోఁగ్రమ్మఱన్॥
చ॥ననునిలువన్బ్రతాపమహజనార్దనశమ్ములకైనశక్తిలేఁ। దనఁగనొకండుశక్తుఁ
డెన్నపాగ్రణికీవుమపాగమంబుఁదెల్పుని పనినిక్కమేనిహితబాంధవమంత్రులతో
ధనంబుతోఁ।దనయులతో మిముంగినిసిదగ్ధముగాశపియింతు నావుడున్॥గీ॥గడగడ
వడంకి పెక్కంద్రమాడియాకంపె।నరయనొక్కనిచావు మేలనితలంచి। రాఘవు
నిఁజేరి మ్రొక్కి దూర్వాసుఁడిపుడు।దేవయరుదెంచివాఁడంచు దెల్పుటయును॥ఉ॥
వాసరరాజవంశమణి వాసరరాట్సుతువీడుకొల్పెడు। ర్వాసునిఁజేరఁబోయి యభి
వందనముల్ ఘటియించి యేలవిచ్చేసితిరేమి పూజనలు సేయుదునావుడు వేయి
యేండ్లు నేఁ।జేసినబత్తవంబునఁగృశించితి ఖాఁకలిదీర్పవేయనన్॥చ॥వడియములా
ల్పుపప్పుకలవంటకముల్వరుగుల్పలాదులుం।బడిదములప్పముల్వడలుపాయసము
లక్కలమాన్నమాజ్యము।ల్పడములుఁగూరలుంబెరుగుఁబచ్చడులాదిగనించిభోజనం
బిడిననతండు మెచ్చుచు యథేష్టముగా భుజియించిపోయినన్॥ క॥కీనాశునిసమ్ముఖ
మునఁ। దానాడినప్రతినడలఁ దశరథనూనుం।డానసము వంచిధైర్యవిహీనుండై
దీనవృత్తినిట్లనినిగచెన్॥ చ॥కటకటయేలయిచ్చటికిఁగాలుఁడువచ్చెమహాప్రతిజ్ఞ
యే।మిటికినొనర్చితిన్సృజనమిత్రునిసాహజున్మఁబాసినే। నెటువలెనిల్తునెట్లువచి
యింపుదునివ్వెడమాటమెవ్వరుం। గటికినునంబుతోడనవకార్యములిట్టినియాచ

రింతు రే ॥ సీ ॥ ప్రస్ఫురద్వనాంగనా సౌఖ్యములు వర్జించి నాతోడఁ దొల్లి కానలకు వచ్చె।
నెవఁడు పదునా లుగేండ్లు నిద్రాహారములు మాని నాకు సేవలు ఘటించె। సీతఁ బాసి
నవియోగంపఁ జెందని యప్పుడు ధైర్య మొసఁగ మాటాడి నన్నుపచరించె। రణరంగమున దర్ప
మ్ముగా నతికాయ శక్రజిత్ప్రముఖుల సంహరించె। హృదయము మెఱఁగి ప్రవర్తించె
నిన్నాళ్లు నిట్టి హితు నిట్టి విశ్వాసనిష్ఠుఁ బాపు। నెట్టి తమ్ముని బ్రతుకునకై యెట్టు నెం
తు। నేమి సేయుదుఁ దుది దైవ మెంత చేసె ॥ వ ॥ అనశోకబాష్పాకులితనేత్రుండై యు
గ్దశరథపుత్రుండు పెక్కుభంగులం బలవించి వగచి కన్నీరు కరతలంబునం దుడుచుకొని
యొట్టకేలకు నెప్పటియొలుంగున నాల్గొల్పి చెంగటనున్న యనుంగు తమ్మునిం గనుం
గొని యిట్లనియె ॥ చ ॥ అలుక వహించి యత్రికొడు కాఁకటి పెల్లున రేఁగి యుండ నం
బోలిఁ గడ్డిపోయిన ననుబోదుము నెమ్మది నాత్మహానికిం। దలఁకక యేల వచ్చితివి
నా యెడ పన్నిడి కూర్చి నిన్ను నీ। చాలు నెడవాసి నెంటనిఁకఁ బ్రాణము లెట్లు ధరిం
తుఁ దమ్ముఁడా ॥ క ॥ ప్రతిన యొనర్చిన నెవమున। ప్రతిబొందం జేయుననుచు నే వా
యినను। సతతంబు నమ్మి కొలిచితి। వఱు లసుకాభరణ లక్ష్మణా యని వగవ ॥ ఉ ॥ అ
రఘువీరుఁ జూచి వినయమ్మున లక్ష్మణుఁ డిట్లనున్ను। గూరిచి చింత సేయకుము కో
విదులా వదలం గలం గరె। వారికిఁ గాలముం గడువవచ్చునె మీరు ప్రతిజ్ఞఁ దప్పినన్।
ధారుణి గ్రుంగదె స్వకులధర్మము మానదు రే నరాధిపుల్ ॥ చ ॥ ఎలమి వహించిన
న్నుఁ ద్యజియింపక యుండితి రేని బల్కులం। గలయు నసత్యమందు లకుఁ గారణమే గ
నన్నుఁ జెందుఁ ద। త్ఫలము టుగాక యుండ నరపాలక నన్నుఁ దొలంగి సత్యము। న్వి
లసితకీర్తి యున్నిలువ వేయన రాముఁడు ఖేదమందుచున్ ॥ క ॥ కులగురుఁడైన వసిష్ఠు
ని। నలఘుమతుల మంత్రివరుల నార్యుల హితులం। బిలిపించి జము నిరాకనొ। పలుకొ
ని సకలంబుఁ దెలిపెఁ గత్సభికులకున్ ॥ చ ॥ తెలిపి వినీశుఁ సోదరుఁ బ్రతిజ్ఞ యటంచుఁ ద్య
జింపఁగూడునే। తలఁకెడిఁ జిత్తమెయ్యది హితం బెఱిఁగింపుఁడు మీగలిం బుం। గల
ఘుత్వన్నతొ డొరు మొగంబులు చూచుచుఁ దేర్చి యొద్దియుం। బలుకఁగ నేర కూరక స
భాసదులున్న వసిష్ఠుఁ డిట్లనున్ ॥ చ ॥ ప్రతిన యటంచు లక్ష్మణునిఁ బాయుట యెట్లన నే
ల రాజసీ। ప్రతిసదొలంగినం బలుకఁ బద్ధమునం బడునయ్యసత్యతన్। హతమగు ధర్మ
మా సుకృతమంతము గా జగముల్ నశించు లో। కతతులు పెక్కు నాశముగు కంటె న
చూడాదరుఁడొక్కఁడె పెక్కఁడే ॥ వ ॥ సకలకు నిత్యమెప్పటికి సత్యము నిత్యము సత్య
సంధులై। ప్రకటయశోవిభూతిమయ నరాము నరాజుల సత్యమాడ నో। వక కదనిన్నుఁ
న్నానలకుఁ బంచె భవజ్జనకుండె యుంగ వే। యుకుటిల సత్యసంపద జనాధిప కీర్తి వహిం
పు నావుడున్ ॥ క ॥ అనమాటలు విని సభికు। స్తోత్రము విధి వట్టడ నెమదూ ఱఁగ రాజు।

స్వామి కడు తెగువ చేకొని । సౌమిత్రిం జూచి ధైర్యసంపదననియెన్ ॥ చ॥ ఎడపక రాము౦
తత ప్పఘటియించిన చోనినువంటి తమ్ముని౦ । గడఁగి వధింపఁజాలనధిక ప్రతిభాన్వి
తులైనవారికి । నిష్టుచుట చంపుటొ క్క సరి నిన్నుఁ ద్యజించితి నీకు నిచ్చయా । నెడ
కిఁక నేఁగుచున్న నకఁ డెంతయు శోక విషాదమూర్తియై ॥ చ॥ అడలుచు నన్న పాదము
లకప్పుడు సాగిలి మ్రొక్కి యార్యుల । కడిజనములు ఘొండు వసఁగ నైనియ శ్రు
లు నించఁగ నొల్ల వెల్వడి నరయూతరంగిణికవార్యధృతిం జని క్రుంకి యోగము । య్యె
డ ధరియించి యాత్మఁదన యొప్పటి రూపు దలంచు నంతలోన్ ॥ చ॥ ఎలమి బ్రసూనవృ
ష్టి గురియించుచు నింద్రుఁడు వచ్చి శంఖకా । హళములు మ్రోయ రంభ మొదలైన చె
లులు నటియింప నమ్మహా । జ్వలనిధి మేనితోడఁ ద్రిదివంబునకుం గొనిపోయె వేడ్క
నం । దలి బుధులౌర వచ్చె హరి నా లవపాలని ప్రస్తుతింపఁగన్ ॥ గీ॥ దివమునకు నిట్లు ల
క్ష్మణ దేవుఁడరిగి । యచటి దివిజుల చేఁ బూజలందికోటి । భానుబింబ ప్రభా భాసమా
నుఁడగుచు । నిత్యముక్తాశ్రయంబైన నెలవుఁ జేరె ॥ ఉ॥ అంతవసిష్ఠ ముఖ్యులగు నార్యు
లఁగనుంగొని రాముఁడిట్లను । న్వింతగఁదోఁచుచున్న యది విశ్వము లక్ష్మణుఁ బాసి నిల్వ
లే । నింతటనుండి యూన భరతుని వ్వర మేలెడునట్లు సేసి లో । కాంతరగామి నయ్యెద భర
తానుజు నిందిలకింప నేగెదన్ ॥ చ॥ అనవిని భీతుఁడై భరతుఁ డన్నకు సాగిలి మ్రొక్కి
వల్కెనో । యినకుల నాథ యీ ధరణియేటికి నింద్రపదాధిపత్యమి । చ్చిన మిముఁ బాసి
నేక్షణము సేవయి నన్వసియింపఁజాలమీ । కనిశము సేవఁ జేయుటయె యంచిత రా
జ్యము వేయు నేటికిన్ ॥ క॥ నరవర కోసల దేశము । పరిపాలన సేయఁగుశునిఁ బట్టముగ
ట్టుం । డురు కృప నుత్తర కోసల । ధరణికిఁ బతిఁ జేయుఁడ లవుని తమ్ముని ననగన్ ॥ చ॥ అని
మొ వసిష్ఠుఁడో రఘుకులాధిప మీ పలుకాలకించియీ । జను లెడవాయలేని వెతఁ జాలిప
హించిరి వీరిఁ జేర్పఁగాఁ । జనునన రామచంద్రుఁడు ప్రసన్నత నా ప్రజఁ జూచి మీరు
కోరిన వని యేమి దెల్పుఁడొనరించెద నెట్టిదియైన నావుడున్ ॥ ఉ॥ పౌరులు మంత్రు
లు గాథకులు బంధులుఁ బ్రాంజలులూని నిల్చి రా । కారుణికాగ్రగణ్యకల కాలము
బ్రోచితి ముందు త్యజించి పో । మేర యొ పుత్ర పౌత్ర సఖి మిత్ర సహోదర గేహినీస
హా । ద్వారముతో మిముం గొలిచి వచ్చెద మొక్కఁడ జన్న నావుడున్ ॥ క॥ ఎలనగవుల
యరఘూద్వహుఁ । డలమనుజుల మనవి విని కృతాంతు నివలుకు । ల్దలఁచుకొని మంచిద
ని యెం । గల వెన మధురాలకసాధ్య కార్యము లెందున్ ॥ క॥ కోసలకన్యాసుతుఁ డిటు ।
లాసించిన యట్టి ప్రజల నలరించి కృపం । గోసల దేశమునకుఁ బతిఁ । జేసెఁ గుశుని వివిధ క
రటిశిక్షాంకుశునిన్ ॥ క॥ లవు నంఘ్రి ద్యుతిజితప । ల్లవు నంగ విలాస విభవ లజ్జిత రతిప ।
ల్లవు నుత్తర కోసల మున । కవనీశ్వరుఁడ ధవుఁ జేసె నార్యులు మెచ్చన్ ॥ గీ॥ ఆటుల దొ

రలఁజేసియుద్ధమునఁ దులకుఁ బ్రేమునిచ్చినట్టిభూములందుఁ గావనాహితుఁడుపశా
ంతియునఁ బ్రోలు| శ్రావితాఖ్యపురంబు ఘటించె| ఉత్సాహ॥ దేవతాసరిత్సరో
వదేదివమ్మహాశనఁ| భావితాభ్రవిభ్రమాభ్రమత్కృతస్ఫురేశ్వర| గ్రావబద్ధగో
పురప్రకాశవల్క్యశౌవతి| శ్రావితాభిధానపత్తనంబులొప్పె నంతయుఁ॥ చ॥ పు
రయుగళంబిట్లొనర్చి సుతులంబుత్రులంబంపెడువేళ రాఘవుం డిరువురకున్న మానముగ
నిచ్చె రథేభభటాశ్వవస్తువుల| గరుణఁగనుంగొనెన్ జనకకన్యఁదలంచి కవుంగిలించి తా
చ్ఛిరములు మూర్కొనెన్ననుపి శేషము లెల్ల దలంచి ప్రేముడిన్॥ చ॥ ఇనకులభర్త
వేదనయులిట్లువలాలితులైరసంఘ్రిమూ| గ్మనఖవిభత్స్వఘాటఫలకప్రలసద్ఘనసా
రరేఖలం| జెనకఁగమ్రొక్కి దీవనలు సేకొని వీడ్కొని బావపూర్ణలో| చనులయి పో
యిరవ్విభుఁడొసంగినచోట్లకు సైన్యసంగతిన్॥ గీ॥ అంతశత్రుఘ్నుఁ దోడితెమ్మనినృపా
లుఁడాప్తుఁడగు దూత నెక్కనిపనుపవేగ| రమునఁజని వాఁడు మధురాపురాంత్రము
లకు| నధికసౌభాగ్యమధురయౌ మధురఁజేరి॥ ఉ॥ అలశత్రుఘ్నునిఁ గాంచి లక్ష్మణు
నినిర్యాణంబు పౌరాశ్రితా| మలుఁ జాముంబతిఁగొల్చిపోవుటకు నుద్యోగించుటా
త్మీయపుత్రులకున్ గోసలభూములిచ్చి జననాథుం డూర్ధ్వలోకోన్ముఖా| కలితప్ర
జ్ఞ వహించియుండి మొదలౌకార్యస్థితుల్దెల్పెనన్॥ క॥ వినికలఁగియుఁ గలఁగక య| జ్జ
ననాథసుతుండు ధైర్యసంపన్నతగాం| చనుఁడను పురోహితునిఁ బుర| జనములఁ బి
లిపించి ప్రియమెసఁగ నిట్లనియెన్॥ గీ॥ అన్న వెడవాసి లక్ష్మణుండమరపురికి| నేగెనఁ
టయొల్ల ప్రజలతో నింక విభుఁడు| వెడలనున్నాఁడటయయోధ్యవిజనమయ్యె| నఁట
విలోకించితిరె కాలమెటులవచ్చె॥ ఉ॥ రామవిభుండు లేనియమరావతినైన తృణంబు
గల్తునే| యీమధురాపురంబునకు నింక సుబాహుఁ డుదగ్రవృత్తుఁడి| స్వామిగఁ జేసి
యున్నవిదిశాపురరాజ్యము శత్రుఘాతికిం| బ్రేమ నొసంగి పోయెదను మీరలనుజ్ఞ
నొసంగుఁడి యొవ్వడన్॥ క॥ అనివలికి వారియనుమతిఁ| గొని యాయాపురములకును
గొడుకులనభిషేచన మొనరించి చెలిసగముగ| ఘనబలములఁబంచి యొసఁగి గమ
నోన్ముఖుఁడై॥ క॥ మతఁడారాదులవీడ్కొని| యతఁడతిధైర్యమున నొంటి యరదము
తోత్తమ| వతి నంప్రేషితదూతాన్వితుఁడై సాకేతమునకు నేతెంచె వెసన్॥ శా॥ సం
దర్శించె మహాసభాంతరమునన్ శత్రుఘ్నుఁ డుద్యత్సుధా| సందోహభూరికుశాసన
స్థితుమునీంద్రశ్రేణిసంభావితు| స్సందీప్తానలతేజు శాంతనిరతున్ సౌమాంబరో
ద్ధారుస్వ| చ్ఛందుం జంద్రనిభాననుం ఘనసదృత్తున్ స్వామినిన్ రామునిన్॥ క॥ సంద
ర్శించి ప్రియంబున| వందన మొనరించి స్వామి వారియనుజ్ఞ| న్నందనులఁదగినభూ
ములు| యందు నిలిపి వచ్చినాఁడ నకలంకమతిన్॥ చ॥ వలుకులు వేయు నేలమిముఁ బా

సియుఁ గర్ణభూషణమైననట్టి భూ|స్థలమున నిల్వఁ జాలని దినత్వము నేనును గొల్చి వచ్చెద|
స్వలదని యానతిం దయ్యకుఁడు తా ద్విదృశులెయ్యెడ నమ్మియున్న వా|రలవిడరంచు వేడు
కొనె రమ్మనె నాతని రాముఁడాదృతిన్॥ తత్కాలంబున॥ వ॥ నరపతి యూర్ధ్వలో
కగమనంబు చరుల్విని పించ ఋక్షవా। నరులుని కొ చరుల్విని స్వనాథులఁ గూడి యా
యోధ్యకేసు దెం|చిరి దినయంబు మించ రఘుశేఖరుఁ గాంచి ప్రణామముల్ ఘటిం|
చి కరములు మొగిడ్చి రివ చించిరి యిట్లని యంద తెలుకక్కటన్॥ క॥ ధరణీనాయక మే మిం|
దఱ మున్ మిముఁ గొల్చి వచ్చు తలఁపున నిటకుం| బఱతెంచితి మెడవకమము| గురుకృప
నిఁక వెంటఁ బెట్టుకొని పోవఁదగున్॥ చ॥ అనునెడ భానుసూతి వినయంబున రాముని
జేరి మ్రొక్కి యెం|ఇనకులనాథ దేవ విభుమన్నని వానరరాజ్యపట్టభ|ద్రునిఁ గనొ
నర్చి మీ చరణతోయరుహంబులు గొల్వ వచ్చితి| న్ననువిడనాడి పోవకుఁడ నంబతి స
మ్మదము ౦దె నెమ్మదిన్॥ క॥ ఫాలన్యస్తాంజలియై| యానలొ విభీషణుండును నండ రాఁ
గా| నాలోకించి రఘూద్వహుఁ|డేలా యీ తలఁపు రాక్షసేశ్వర నీకున్॥ చ॥ ధరణి
చరాచరావళులు దాలిచి యుండెడునంత కాలము౦। బరఁగ విభీషణ లంక వరి పాలన సే
యుమి దేలయంచును| త్తరములు వల్క రాము సహచరి యిఁపు మధమధ్వపద్ధతి।
న్నిరతిశయ ప్రభావమున నెయ్యము మ్మ్వ కుమించుఁ బల్కినన్॥ క॥ రామాజ్ఞకు వెఱ
చి యతం| డేమియు నన నేరకుండెనినకులుఁ డంతన్| పామీరి మోముఁ జూచిను| ధా
మధురవచోవిహాశితగ నిట్లని యోగాశా॥ పతన్మాత్రుఁడ జేవిశాళ రక్షపావీతు స
మాపాదిత| శౌర్యాతిస్మాతిశర రహస్యరాశి విభవవిద్యాధాతన ధ్యాత్మవి| ద్యాతాత్పర్యవి
రూఢబుద్ధి విశుద్ధబ్రహ్మచర్యవ్రతో। ద్ధూతాంఘశ్వర కేతనుండ వఖిల స్తుత్యప్ర
భావోదయా॥ క॥ మత్కీర్తి చంద్రికలు యూ।వత్కాలముకు వలయము నవవిన్నాయఁ
గనుఁడా| వత్కాలముఁ గపిచంద్రభ। వత్కాయంబు కృతగతి ధ్రువంబుగ విల్చున్॥
క॥ నా మాటలు నిక్కవము గు| నీమది కోర్కెయు ఫలించు నిత్యుఁడవగు మిం| కేమియుఁ
బలుకకుమనిరఘు| రాముఁడు పామీరికనికరంబు నరక్తిన్॥ గీ॥ బ్రహ్మసుతుఋక్షకు
లసార్వభౌముఁ జూచి| నీవు చిరకాలజీవివి నిర్మలుఁడవు। కలఁగకేప్పటివలె భూమిని
బుపుమనివ|చించి మైందద్వివిదులవీక్షించి విభుఁడు॥ చ॥ కలువను వేడ్క మీరమృత
పానముఁ జేసినవారుగావునం। గలుగదు మీకు హాని చిరకాలము వర్తిలుఁడుర్వి నెం
చుఁ బెం। వలరఁగఁ బల్కి శక్తి నవనాటుల నాబడి నేగుదెండుచిం| తిలక తలంచినట్లు
యని కేటవడన్వివరించె నయ్యెడన్॥ క॥ ఆరఘురాముని మాటలఁ। బౌరులు బాంధవు
లుఁగవులు బహుజానపదు|ల్గొరికఁ బెండ్లికిఁ బోయెడు। వారివలెం జెలఁగి రుత్సవం
బులు వెలయన్॥ సీ॥ చూడవచ్చిన మహీసురులమఁదఋక్షయుండ్లు వేడ్కతోఁ జారలువి

డుచువారు। దిక్కులనుండియేతెంచినయర్థులకెల్ల వాంఛితార్థంబులిచ్చువారు। ధర
ణిదాపుట మానుషధర్మంబుచు ధనంబు చెలఁగ నిత్యోత్సవము ల్సేయువారు। కళ్యాణమిం
కనింతకంటె నెట్టిదియని సకలోత్సవంబులు సలుపువారు। బంధములందీ రెవ్వనరవ
ఫలములొందవె। నెవ్వఁడికనేసుఁబతి వేఁట నెపుడు వోఁడు। పంచునలకేయి యాగము
గానెంచువారు। నైరిసాకేతమునన్న యఖిలజనులు। కీ॥ ఱు నాఁడంత వసిష్ఠుఁ
జూచి రఘురామస్వామి వల్కె నిమ్మని। శ్వరనేఁ డేవరమేష్టివీడు దిలకింపవె ద్ద వా
టిల్లెడిం। బరిపాటి నన్నింటవేర్పఁడంచిత మహాప్రస్థానకార్యంబు ముం। దరసాగింపుఁ
డు యాగవహ్నులన వాతఁడట్లకావించినన్॥ సీ॥ వందువెన్నెలడాలు బైట వేయఁ
గఁజాలు ప్రవిమలక్షౌమాంబరములు గట్టి। గరుడపచ్చలయేపు వరిహసింపఁగ నొప్పు
దర్భాంకురములుహస్తములఁ దాల్చి। హరినీలములరంగు నవహసింపఁ దొడంగు
ఘనకేశబంధమ్ము వెనుకఁ దార్చి। తమ్మిరేకులఁ జోకతలఁగఁ జేయు విలోకనములు న్వ
నాసికాగ్రమునను చి। శాంతలక్ష్మి వసించు కంజాతమునఁగ। మొగముదళుకించఁ
బటుమానము భ్రమించ। నేనికారంబులేక యయ్యినకులేంద్రుఁ। డల్లనల్లన నాత్మగృ
హంబు వెడలెవ॥ అప్పుడప్పరమకృపాళుని డాపలి భాగంబునంగరపద్మంబులును
కుళించుకొని పురలక్ష్మియనుసరించె దక్షిణభాగంబున హ్రీయను భోయజాక్షి
యాకారంబుధరియించి దాక్షిణ్యకారుణ్యధైర్యగాంభీర్య స్థైర్యచాతుర్యాదివివి
ధగుణంబులతోననుగమించె ముందర విజయవినయధర్మ సత్యతమాశమదమౌ
దార్య వివేకవిశేషంబులతో నుద్యోగంబు గమనించె వెనుక ననేకశస్త్రాస్త్రనివ
హంబులు పురుషవిగ్రహంబులు ధరియించి తనుం గొలువఁ బురుషాకారంబుతోఁ గా
ముకాకంబనుసరించె ఋగ్యజురాది వేదంబులు బ్రాహ్మణరూపంబులతోనగ్రభా
గంబుననరుగుచుండెఁ దన్మధ్యంబున సావిత్రి మహాదేవి స్త్రీరూపధారిణియై సప్త
వ్యాహృతులతోఁ బ్రణవంబుతో ఛందోన్యాసదేవతాబీజశక్తికీలకప్రముఖ మం
త్రాంగకంబులతో నమితమంత్రతంత్రయంత్రసమూహంబుతో ద్వాత్రింశదు
పనిషత్సమేతయైనడిచెన ద్దేవిపిఱుంద స్మృతిశాస్త్రపురాణేతిహాసంబులు పౌరుష
విలాసంబులువహియించి యనుగమించె నసమంచిత స్నేహంబునం జనురఘురాముని
వలోకింపుచు దేవఋషి బ్రహ్మఋషి రాజర్షి శేఖరులప్సరస్సిద్ధసాధ్యవిద్యాధ
ర ప్రముఖనిఖిలదేవవర్యులు నలుదిక్కులం గ్రిక్కిఱిసి సమ్మదంబుగాఁ బఱతెంచి
రి దాసీదాసజనంబులతోఁ బుత్రమిత్రకళత్రంబులతో నాప్తసఖిబంధుసోదరము
ఖ్యులతో నయోధ్యలోఁ గల సకలజనంబులుఁ జుట్టుపట్లపల్లెపట్టులఁ గల ప్రజలుగాన
పశువులు మొదలుగా నొక్కండును సంజిక్కక యొక్కమొత్తంబై నడతెంచిరి. సాగ్ని

-మాత్రులై నానాగ్రహారవిశిష్టాగ్రవర్ణులుపటుఁ బసిఁడిన్నితంబుగా సవత్స
కంబులగు గోధనంబుల మున్నిడుకొని వెంబడింజనిరి. సుగ్రీవసుషేణ గంధమాదన
పనసగజగవయగవాక్షశతబలినలనీలపనసకేసరిగ్రథనదధిముఖధూమ్రవేగవ వే
గతారకసుముదప్రజంఘప్రముఖమహాబలీముఖులు ఋక్ష వానరసేనాసమేతులై
పరమహర్షంబునం గదలిరి వాంశికవైణికమార్దంగికమౌరజికఢాక్కికవైతా
ళికవందిమాగధప్రముఖులు కవినటగాయకులు భద్రమాగధసూతకాశ్యపప్రముఖస
మాగసఖులు గణికాబ్జముఖులు నిఖిలకరణంబులు దిగంద్రోచినిష్కల్మషభావం
బున రామగుణకీర్తనంబులు సేయుచు నతని వెనుకొనిరి విద్వత్పురోహిత వేదాంతి
కతార్కికవైయాకరణప్రముఖులు జన్మబంధంబులుదీరె ననిసంబంధులై సింధు
బంధనస్నేహానుబంధంబున వెంబడిం గొలిచిపోయిరదృశ్యభూతంబులు నదృశ్య నగ
రవాసులు నతిసూక్ష్మశరీరులు నతిస్థూలశరీరులు నరుదెంచిరి పశుపక్షిమృగక్రిమికీట
కాదులు శైలవృక్షలతాగుల్మాదులు మాధిరమాతపదాభిలాషంబున సంన్యాసశోవ
ణు బాత్రయించెనివ్విధంబున నఖిలచరాచరంబులొక్కదిక్కై నడుచు సవ్వడి మ
హాఘోషంబు ప్రళయసముద్రఘోషంబు ననుకరించె భేరీపణవశంఖాదివాద్య
ఘోషంబుల బ్రహ్మాండకర్పరభేదనం బాచరించెనించుకయుఁ జలించక కొంచక విహా
సుఖంబులు వలంచక దుఃఖించక యేకచిత్తులై యజ్ఞనులందఱుఁ బెండ్లికిం బోవు చం
దంబున రఘునందనుపదారవిందంబులు సేవించుచుఁ బోయిరవ్వింత చూడవచ్చి వివిధ
రాష్ట్రనివాసులు తమకు నిదియె త్రోవగాఁగ యింతకంటె నేమివిశేషంబులున్న వియ
వికృతనిశ్చయులై వెంబడించిరిట్లు రఘువీరుండామడదూరంబు పొందగమనంబున
నతిక్రమించి పశ్చిమవాహినియైన సరయూనదీతీరంబు చేరంబోయె నయ్యవసరం
బున॥ ఉ॥ అన్నదికిన్ మహార్ణవమునన్ జగభర్తయు లోకపాలకుల్ । కిన్నరయ
క్షకింపురుషఖేచరులున్ సురచక్రసంఘముల్ పన్నగులాది దేవులును బ్రహ్మముఖు
ల్ గొలువన్మహాప్రభా। చ్ఛన్నవిమానకోటులదిశల్వెలుఁగంజనుదెంచె నవ్వే
ళ॥ శా॥ ధింధింధిమ్మని మ్రోయుచు ద్దైవశలతో దేవాదిరాడ్భేరికా। ధంధంధాంకృతము
లాకసంబోరసెనంతం దాళవంశారావనం। బంధంబు ద్దైగనాడిరచ్చరలు సంస్కార్గీత
ముల్పాడిరి। గంధర్వుల్దివబెట్టుగురిసెం గల్పప్రసూనచ్ఛటల్ ॥ క॥ సగసీజా
క్షుఁడు రాముఁడు। సరయూనదిఁ జొచ్చెనపుడు సహజన్ములతోఁ। జరణాంభోజము
లచ్చటి। యరుణాంభోజములు విచ్యోపుందుచునలరన్॥ ✱✱✱✱✱✱✱✱✱✱✱✱
ఉ॥ ఆరఘువీరశేఖరుముఖాబ్జమునందు నిజావలోకనం। దారవిలిందబృందము
లు హార్యొనర్జేసి విధాతభారతీ। చారుముఖీవదాంబురుహాసంగతహాసవాసు

పారిగాం|జేరఁ ద్రుళ్ళిఁ ద్రుళ్ళిధ్వనివి శేషముతో దివినుండి యిట్లనుర్॥ క॥ శ్రీరామచం
ద్ర జగదాధారా దివ్యావతార దాశరథ్యా! కారుణ్యపార రవికుల! హేరా భవ్య
ప్రచారదాఖిలస్తవ్యా॥ ఉ॥ ఈయఖిలప్రపంచమునకీవు విభుండవు నీయవాచ్య
యౌ|మాయ యెఱుంగమాతరమె మానుష వేషము మానియాదినా|రాయణమూ
ర్తివై యనుచరావలి గొల్వఖగేంద్రు నెక్కి వి|చ్చేయుము కాలయాపనము సేయఁ
గనేల మహాత్మ యిచ్చటన్॥ ఉ॥ అవ్యయ మప్రతర్క్య మఖిలాశ్రయ మచ్యుత మా
ద్యమార్యసం|స్తవ్యము సందనర్చ్యపరతత్త్వము నీవయి సృష్టిసాధన| ద్రవ్యగుణా
త్మకత్వమునఁ జాలుతు చేతనువైనఁ జూపుమా| దివ్యశరీరమందలకు దేవకనుంగొన
వేడ్క యయ్యెడిన్॥ క॥ శ్రీరామ సీతయు సనజను| శ్రీరామ భవత్పదంబుఁ జేగిమును
వుగా|నీరాక గోరుచున్నది| కోరిక యొసఁగూర్పఁ బయ్య గొబ్బుననను చున్॥ క॥ వన
జాసనుండు దెలిపిన | విని రాముఁడు సంతసించి విశ్వజగన్మో| హనలీలా విలసిత
మగు|ఘనదివ్యశరీరమాత్మఁ దలంచినయంతన్॥ సీ॥ శతకోటిభాస్కరద్యుతులమిటా
రించుమనకిరీటము మౌళిఁ గానుపించె| శేషభోగీశ్వర శ్రీల రాజిల్లు వాజానులంబి
చతుర్భుజములు వోఁచె| నమరుచు కుహరత్వ మెసఁగించు శంఖచక్రగదాసిశార్ఙ్గ
ములక్కడు దహించెఁ| గౌస్తుభ శ్రీవత్సకమనీయమై జయంతికలతో వక్షంబు తేజరి
ల్లె| ధాతఁ గాంచిన పొక్కిటితమ్మి వెలసెఁ| గటికటంబున దులకించెఁ గనకపటము| పా
లిచెనఖిలాంగముల దివ్యభూషణంబు| లఖిలలోకంబుల వ్వేళ నరుదు జెందె॥ సీ॥ మ
కరకుండల వజ్రమహనీయ ధళధళల్ చెక్కిలి లేనగవుతోఁ జెలిమిసలుప| మకుటవంకజ
రాగమణిరుచుల్ వినువీథిఁ గవట సంధ్యారాగకాంతిఁ బెనుప | శారీరగారుడాశ్మ
చ్ఛాయ లెదరన్రేలువై జయంతికతోడ వాదులాడఁ | గరలగ్నశంఖచక్ర శ్రీలు శత
కోటిచంద్రసూర్యుల జోకఁ జౌకసేయఁ | గటితటాబద్ధకనకాంశుకము మెఱుం
గు|లసమయ తటిల్లతల సొంపు దెలనింప| గరుడవాహన మెక్కి లోకములు పొగు
డ| రాముఁడవ్వేళ వైకుంఠధాముఁడయ్యె॥ సీ॥ మొసలివాయొంట్లకెంపుల కేఁపు
దృక్కోణ సంసక్తరుచులతో సంధిసేయ | లలితాలకస్థలాకలితాలక శ్రీలు మకు
టనీలములతో ముచ్చటాడఁ| గిరీటతేజముల్ జిక్కనచంద్రరవులట్ల శంఖచక్రము
లుహస్తముల వెలయ | వక్షస్థ్సలేందిరావక్షోజకస్తూరి చెలువున శ్రీవత్సచిహ్న
మమరఁ|గోటిదహకోటిశతకోటికోటికోటి | భానుబింబములాకారమూనిన
ట్లు|దుర్నిరీక్ష్యప్రకాశుండై దోఁచెనిదిగో|విష్ణుఁడని యెంచిరచ్చోటివిబుధవరులు॥
మ॥ అపుడబ్జాసనలోకపాలవసురుద్రాదిత్యులయ్యిందిరా| ధిపులోకైకమనో
హరాంచితమహాదివ్యాంగసౌభాగ్యము| ప్పవులభక్తిం దిలకింపుచుం బహుసమస్తా

రంబు లర్పించి ఫాలవరీతాంజలులై నుతించిరనరాళప్రౌఢవాగ్వైఖరిన్॥గీ॥ ఎడ
తెగక మ్రోసె సురభేరులేకధారఁ గాఁ గురిసె దివ్యసుమములాకస మొగిఁ బాడి।
రఖిలగంధర్వులుడుగక యాడిరప్స।రోజనములా ఖగేంద్రాధిరూఢు నెదుట॥గీ॥ భ
రతశత్రుఘ్నులవ్వేళ బ్రహ్మమొదలు।గాఁగల సమస్తదేవతల్గనుఁగొనంగ। నద్భు
తాఖండతేజోమయాత్ములగుచుఁ।గలసిరద్దేవుదివ్యవిగ్రహమునందు॥గీ॥ అమల
సరయూజలముల దేహంబు విడిచి।భానునందనుఁ డర్కబింబమునఁ గలసె। ననలుఁ
బ్రాపించె నీలుండు నవ్విధమున।నసురవరశిల్పిలో నలుఁ డైక్యమొందె॥క॥ పవను వే
ల్పులయంశము। లేయే కపులూనిపుట్టిరి లలోవలము। న్నాయా వేల్పులఁ గలసిరి।
యాయా కపియూథనాథులా హరియాజ్ఞన్॥గీ॥ యక్షకిన్నరగరుడగుహ్యకవిద్యా
ధ్వ।రాదిదేవాంశములఁ బుట్టినట్టియుత్తు।వానరనిశాచరాదులవ్వారినంగ।కము
లువజించి వారిలోఁ గలసిరపుడు॥మ॥ గరుడారోహకుఁడైన విష్ణు నెదుటం గన్గొం
చు నానాజను।ల్సరయూతోయములన్విముక్తతనులై సాక్షాద్రవిజ్యోతిరు।ద్ధురు
లై దివ్యవిమానరాజములయందుం బుత్రపౌత్రాప్తసో।దరకాంతాదులతో వసిం
చితగిరంతన్ దేవతామూర్తులై॥క॥ పక్షిపశుక్రిమికీటక।వృక్షలతాగుల్మశైలవిత
తులు సరయూ।విక్షిప్తమూర్తులై యావు।డక్షయదేవత్వమెనసి యలరెహరికృ
పన్॥మ॥ సరసీజాసనుఁ డంత బ్రహ్మఁ గదిభాషావాక్యయా ప్రాణులం। దరుభూ
లోకముఁ బాసి నిత్యపదచింతం జేసినా వెంటవ।చ్చిరివీరెల్లను మాకుఁ బ్రాణములు
గాఁ జింతించి సౌఖ్యప్రదో।పరిలోకంబుల నిల్పుమంచుఁ గరుణాపారీణుఁడై పల్క
నన్॥మ॥ అనుర జ్యేష్ఠుఁడు తత్పశుప్రముఖతిర్యగ్జంతుసంఘంబుతో। నమరత్వంబు
వహించియున్నజనులన్ హవ్యంబు నన్సత్యలో।కము చెంతన్ బహుభోగభాగ్యము
లచేఁ గన్పట్టు సంతానలో।కములన్నిల్పె ముకుందు కూర్మిన్ కిశిరఃకంపంబు గావిం
పుచున్॥క॥ పవనసుతాంగదమైంద।ద్వివిదవిభీషణులు బుత్తు విభుఁడున్ భువిలో।
నివసించిరి తక్కిన వా।రవనీశ్వరుఁ గొలిచి చనిరి హర్షముతోడన్॥గీ॥ నృపుఁడు సర
యువున వచ్చునపుడు బుత్తు।వానరులలీల వచ్చినవారలెల్ల।నవ్విభుఁడు విష్ణుమూ
ర్తియై యయోధ్యపురికి।నరుగ నెడ వేల్పులై పోయిరద్భుతముగ॥చ॥ ఇటువలె నమ్మి
యున్న ప్రజకెల్లను సద్గతులిచ్చి బ్రహ్మధూ।ర్జటిబలభిత్కృశానుయమరాక్ష
సపాశిమరుద్ధనేశులా।క్కటనిరువంకలం గొలువ గారుడవర్ణసువర్ణదీధితి।చ్ఛ
టలఖిలాశలన్ దొరయఁ జక్రిస్వధామపదానువర్తియై॥వ॥ వేంచేయు నప్పుడప్స
రంభోజయా చప్పుడులతో నెడయూక సందర్శించుతలంపులఁ బై పైఁబడి క్రందు
సేయు బృందారకాదుల సందడి జడియఁ గనకమణివిచిత్రవేత్రపాణియైనమాత్రప

శ్రీకళత్రుండుమందరబరాబరులానర్చనెడ నుప్పతిల్లుహుంకృతుల నలంకరించు చరిసరస్థలానుచరచామరకరామరకన్యకానన్యరత్నసంకలితకంకణక్రేంకృతులకుశ్రుతులగురుతదీయకబరీభరనిబిడీకృతసుమమాలికావాసనాస్మకముఖర భ్రమరపాళికారఝుంకృతులకుఘనమహేంద్రపురశక్రైరావణదంతావళరాజంబుఘీంకృతులనావరించు సౌరభేరీభూరిభాంకృతులనవ్వళించుసువర్ణవర్ణఘూంకృతుల ననుసరించునందసునందకుముదకుముదాక్షపుష్పదంత చండప్రచండప్రముఖపార్శ్వచరహుంకృతులునిఖిలదిగ్భాగంబులాక్రమించె నివ్విధంబునవిహంగవాహనుండుభువర్లోకనివాసులయాశీస్సులుదీరదర్శనంబొసంగుచుసువర్లోకసుందరుల యభివందనంబులంగీకరింపుచు మహర్లోకలోకుల నమోనారాయణాయేతివాక్యంబులాకర్ణింపుచుజనర్లోకపూజనంబులనలరుచుం దపోలోకతపోధనులసేవాంజలులుగ్రహించుచుసత్యలోకసంచారులొన్నమోనారాయణాయేతిమంత్రోచ్చారణపూర్వకంబుగాసమర్పించు నర్ఘ్యపాద్యాదులం జేకొనుచు నంతానలోకజనులుగురియించుసంతానకుసుమవర్షంబుల హర్షంబునొందుచుగోలోకప్రచారులునివేదించుకానికలంగీకరింపుచుధ్రువాదివరభాగవతజేగీయమానుండును దేవర్షిబ్రహ్మర్షిసహాగస్త్యమానుండునునఖండశతకోటిమార్తాండమండల ద్యోతమానుండును నై యాదక్షపథంబునంజనిచని శరచ్చంద్రచంద్రికాస్నిగ్ధజలధిసమావేష్టనశ్వేత ద్యుతి ప్రద్యోతిత శ్వేతాంతరీపప్రదీపితజ్వలనజ్వాలికాపమానభానమానహిరణ్యధరణ్యంతరంబుదరియంజొచ్చి తన్మధ్యంబునంబునజననకారణలింగశరీరనికారణనిదానంబునుస్నాతకజనజరామరణద్రుమచ్ఛిన్నాసాద్యకాథివిరామప్రభావంబున నమృతభావంబును సదాసదాశ్రయతాతిశయంబునంబుక్రాహ్వయంబునుయథార్థంబుగావించు సుధామధుర శిశిర లఘుతర సలలితసలిలంబులడంబుగని సకలసత్త్వమహనీయంబుయుస్యందవనీయసౌగంధికగంధసంబంధబంధుర పుష్పంధయసగరుత్ప్రచయతనూపరిచయంబుగలిగియభంగతరతరంగరంగత్కూలకుడుంగ సంగచక్రాంగచక్రవళతువతువిక్షేపణోజ్జాతవాతవేగసమంతతఃపరిపాతిత రజోవిశానంబునందనరియా విరజానామంబునం బ్రకాశించునదీలలామంబుచే నావృతంబై యూర్ధ్వముఖానంతఫణాక్రాంతబహిర్దిశాంతరానంతధవళవపుర్విభావిశేష సూచకనిష్కలుష పురుషోపలఫలకప్రకరప్రకల్పిత శిల్పకల్పనానల్పవిశాలపాలజాలాచ్ఛతరచ్ఛవిచ్ఛటాతిపాండరితబ్రహ్మాండకరండంబును నభోమండలాభోగవశైలాయమానశక్రనీలశిలాశకలసంఘసంఘటితోత్తుంగ గోపురకాన్తిలతాశిర థాని

మహాయతాత్త మహావ్యావృతతదగ్రసంస్థాపితశాతకుంభకుంభాభినవదివాకరబింబ
వికరావలోకావలోకనపటిష్ఠ . మహావేశకారణంబును పార్శ్వకాలపల్లవితపుష్పి
తఫలితఫలలితవివిధవిద్రుమకుంజపుంజమంజులవనభవనోపవనచారణసంత
తాత్మనారాయణనామస్మరణక్రీడానరాయణకలకంఠనీలకంఠశుకముఖనిఖిల
ఖగజాతచేతనానూతనప్రవాళదళవ్యూహవారివాహబింబికాఫలమోహకారి
విద్రుమద్రుములతాసితపట్టాంబరవితానపద్మరాగకపోతపాలికాభిరామంబును
గోమేధకదూర్వాదళశ్యామలప్రకాశకలగారుత్మతరత్నయూధనము స్నేధసౌ
ధశిఖరాభ్రంకషగరుడకేతనదోధూయమానశ్వేతపటపటలద్యుతివ్యంజితత్రిభువనా
క్రమణోపక్రమవిక్రమత్రివిక్రమోర్ధ్వప్రసారితచరణాంగుష్ఠనఖశిఖాముఖ
నిర్గళితావరణవరవాహినీధారాప్రవాహంబును గేళికాచకోరపాళికాజ్యో
త్స్నాయమానమానిత జ్యోతిరుత్కటస్ఫటికదృషత్ప్రకటితప్రతిపద్యభాగచి
త్రితనిజదశావతారకథాసూత్రచిత్రసందర్శనానందపరమలోకలోకమిథస్సం
భాషణవిధాధికవీధికాశతసహస్రసంగానితమంజారమాలికాకలితవనమాలికా
ఘుమఘుమాయమానంబును నవరత్నకిరీటఘటితమకరకుండలాంగదకంకణాంగు
ళీయకకౌస్తుభహార శ్రీవత్స వైజయంతీవనమాలికాకనకకౌశేయచతుర్భుజశంఖ
చక్రకౌమోదకీశార్ఙ్గనందకాద్యక్షీణలక్షణలక్షితసురూపసరూపధారావరారో
హణాహర్షరోహణాడలలసమానవిమానకోటిసంకీర్ణకింకిణీకింకిణీకారవాపూ
రితసకలదిశావకాశంబును వైడూర్యవిరచితక్రీడాచలాధిత్యకాచరన్నీలకచామ
ణీముఖచంద్రసేవాసమాగతతారకాహారకభ్రమాకరముక్తాఫలవిలసితోపకా
రికానికాయప్రకాశమానప్రసూనసరధ్వజచ్ఛత్రచామరచిత్రాంబరముకురా
ద్యలంకారదరీదృశ్యమానంబును గోమేధికరత్నఖచితానేకమంటపాంగణమహా
నీయమాణిక్యమయరంగవల్లికామతల్లికాంశువల్లికావేల్లితంబును పద్మరాగమ
ణివిభాసురప్రాసాదసమాపాదితజాతరూపవాతాయనరంధ్రాంతికనిస్తం
ద్రచంద్రకాంతకాంతవేదికాంతరకాంతావిలోచనేందీవరకైరవదళార్చితపద
గతాగతభాగవతపదాంబుజంబును ఘనసారగంధసారకాశ్మీరకస్తూరికాదిపరిమ
ళనిత్యనివాసంబును నై కర్బురాలోకదూరంబుగాకుండియుఁ గర్బురాలోకదూ
రంబై బహువిధరత్నకర్బురకాంతులం దేజరిల్లి చిత్రభానుసంభాసితంబుగాకుం
డియుఁ జిత్రభానుసంభాసితంబై యనంతమణివిలాసాస్పదంబుగాకుండియు న
నంతమణివిలాసాస్పదంబై స్వస్ఫురితప్రకాశాన్వితంబుగాకుండియు స్వస్ఫురిత
ప్రకాశాన్వితంబై చంద్రవిభవాశ్రయంబుగాకుండియుఁ జంద్రవిభవాశ్రయం

బై ప్రకృతిగోచరంబు గాకుండియుఁ బ్రకృతిగోచరంబై కరంబు రాణించు శ్రీవైకుంఠనగరంబు చేరంబోయి త్రయస్త్రింశత్కోటిపుర ద్వారపాలకులు సాలోక్యసామీప్యసారూప్యవంతులగు పరమభాగవతులు నఖిల ప్రపంచ మోహన శృంగారవతులగు యువతులు ననేకవిమాన కాంతులు దిక్కులం బిక్కటిల్ల దివ్యగంధమాల్యాంబరాభరణవిభాసమానమూర్తులై యాడుచుం బాడుచు నపరిమితవాద్యవిశేషంబులు భోరుకొలుగ నెదుర్కొని పుష్పాంజలు లిచ్చువారును నానందనర్తనంబులొనర్చువారును నారాయణవిష్ణుకృష్ణగోవింద ముకుందాది దివ్యనామంబులుగ్గడించి సంకీర్తనంబు సలుపువారును గోటికందర్పసౌందర్య సుధారసంబు నేత్రాంబుజంబులఁ బానంబుఁ జేసి రోమాంచకంచుకితాంగులగువారును నాలవట్టంబులు భయవింజామరంబులు ముత్యాలగొడుగులు గరుడటెక్కెంబులుఁ గనకవేత్రంబులు బంగారు సురటులు సౌవర్ణతాళవృంతంబులు నమృతపూర్ణ హైమకలశంబులు మొదలైనవి ధరియించి వివిధకైంకర్యపరాయణత్వంబున నగ్రభాగంబున నడుచువారును నై సందడించు వైకుంఠనివాసులతో ముప్పది మూఁడుకోట్లు దేవతలతో బ్రహ్మరుద్రాదిలోకాధికారులతోఁ బురప్రవేశంబు గావించి యెడనెడ వైష్ణవీరత్నంబులు కర్పూరనీరాజనంబులు ముత్యాలసేసలు సమర్పింపఁ గోటలు గోపురంబులుఁ గొలువుకూటంబులు రత్నమంటపంబులుఁ జలువ చప్పరంబులు రాజమార్గంబులుఁ గృతకాచలంబులుఁ గనకసౌధంబులుఁ దోరణస్తంభంబులుం జూచుచు సకలవిశేషంబుల మెచ్చు నప్పురంబు నట్టనడుమ నిట్టలంపు పులుదిండిచట్టులం గట్టిన యభ్యంతరవప్రగోపురద్వారంబున గట్టికుండనంపు చెట్టువలం గనుపట్టు పిట్టహుమాయి తేజి డిగ్గె నయ్యవసరంబున॥ సీ॥ వలపటనుండి తావంచ మోములదు నేదారి నెయ్యమునఁ గైదండయొసఁగెఁ । గలుకువజ్రంపు చెక్కడపు మేల్పావలై ఫణిలోకవిభుఁడు శ్రీపదములూనెఁ । జారుముక్తామయచ్ఛత్రంబు ధరియించి యెడవాయక సునందుఁడనుసరించెఁ । గడవన్నె తళుకుబంగరు వీజనముఁ బూని విసరుచు ఖగరాజు వెంబడించెఁ । గమ్మబాగాలొసఁగు నూడిగము వహించెఁ । బువ్వుదంతుండు సేనానిభూరి వేత్రపాణియై యగ్రమున బరాబరులొనర్చె । హరి నిజాభ్యంతరముఁ జేరు నవసరమున॥ సీ॥ బలుశేల్పు రాప్రతిమలచెక్కడపు గండపెండెంబు డాకాలఁ బెరిమఁ జూపఁ । గటిబద్ధకనకాంశుకంబుపై మణుల యడ్డిగల యొడ్డాణంబు జిగిదలిర్పఁ । దళుకుకుంకుమపు గండపు ఫ్రాంత నెఱపుచు నురమున గౌస్తుభంబొప్పా గులుక । నాజానులంబి బాహాచతుష్టయమునఁ బంచాయుధస్ఫూర్తి పరిఢవిల్లె । మకరకుండలవజ్రసంపదలతోడ । ముకురతులితకపోలములు మెచ్చఁబాడ । స్వర్ణకోటీర

రుచిరత్నవలభులోలయి। నవ్విభుఁడు సేరె మొదటికక్ష్యాంతరంబు ॥సీ॥ ఫలముల
గొంతునిల్పకనిరాంబ్రులుగొల్చి తపములు సేసినధన్యమతులు। వారాయణసము
ర్పణంబుచువివిధయజ్ఞంబులొనర్చినశాంతికఘులు। గోవిందస్మృహారేముంతపదమా
ధవమొంచుఁదనుసంస్మరించినదాంతియుతులుఁ । దీర్ఘయాత్రలుపోయిదివ్యదే
శంబులఁదనువులువిడిచినధైర్యవరులు। వేయితులసీదళము లెంచి వేయి పేళ్ల। దినము
సువ్వకీమపూజనల్పినకృతార్థు। లచటనుండిక్రియాసక్తినసురించి । యెదురు
కొనియర్చలిచ్చినవిచ్చనలరి ॥మ॥ ధవునిశ్రీపద్మభజించుపోల్కిఁదనరుఁ బాసత్వ
ముంజెందిభ। క్తివిశేషంబునఁగొల్చుసాత్త్వికులు వర్ణింపంగరావైనరెం। డవక
క్ష్యాంతరముఁ గరమాధిపుఁడు చేరఁ గాంచాసితద్భక్తపుం। గవులిచ్ఛాపూర్ణయశక్తి
తోనొసఁగుసత్కారంబులం బ్రీతుఁడై ॥మ॥ వనజాక్షుండఖిలాత్మకత్వమునసర్వ
వ్యాప్తుఁడైయుండనా । యనగాకున్నదొకండుభేదనువిశిష్టాద్వైతసంఘంబు
వా। యనియుమ్మోఁడవకక్ష్యఁజేరికమలాక్షుండువిచ్ఛక్తితోఁ। దనరున్వారునవ
వర్యలివ్వఁగొనిమోదంబొప్పఁగా నావలన్ ॥మ॥ చనిపూర్వంబవధూతచర్యలయ
దృచ్ఛాలాభసంతుష్టులై। తనురక్షాదికకృత్యముల్దొరఁగిశాంతాద్రవ్యకాంతా
వివర్జనులౌనిత్యవిరక్తులున్నచతురంచద్వారముంజేరియా। వ్వినయాధ్యుల్విమ
లాభియుక్తిఁదనసేవింపంబ్రహర్షింపుచున్ ॥చ॥ ఇరువదినాల్గుతత్త్వములనేర్ప
డఁగన్గొనివానికవ్వలం। బరఁగెడిపంచవింశకునిభావనసేయుచుఁజిద్వివేకవి। స్ఫు
రణలమించుసాంఖ్యులకుఁజోటగునైదవవాకిటన్దయా। కరుఁడతఁడొందెప్రి
యనెడికామినిచేవివిధోపచారముల్ ॥మ॥ సరసీజాక్షునిఁగాజతుభుజునిఁగా
సౌవర్ణాశాశేషుఁగాఁ। బరమానందునిఁగాఁ బ్రసన్నముఖుఁగాఁ బ్రాదేశమా
త్రాంగుగా। నిరతంబుందనుఁజింతచేసినసుధీనిర్ధోషరత్నాళికా । కరమానాఱవ
చోటఁదుష్టివలనంగాంచెన్విభుండచ్చనల్ ॥సీ॥ నానావిధానూననాడికాశోధ
నాభ్యంతరాంగకశుద్ధులాచరించి। దేశికాకలితోపదేశవర్ధితయమనియమాది
యోగాతిశయము లెనసి । వరఁగుప్రాణాయామబాహుళ్యమునసుషుమ్నాయ
గర్భముననుప్రాణములుసేర్చి। కుండలిమేల్కొల్పిమండుజాఠరశిఖిజ్వాలనుధా
ధారఁజల్లచేసి। యూర్ధ్వముఖపద్మయోగజనాళ్లో పరిపూ। ర్భాసురసహస్రదళప
ద్మవాసిహంస। సంగతిరహించుహఠయోగిజనులుపుష్టిఁ। గలసిసేవింపసత్తమస్థల
ముదాటి ॥క॥ ఆనందకకరుఁడార్యజ। నానందకరుండువారిజాక్షుఁడుబ్రహ్మా। నా
నాకరేంద్రవిద్య। క్సేనాదులఁగూడియుపలికింజనవేళన్ ॥సీ॥ కొల్లాటమండలో
ల్లాసచంద్రికలలోవిహరింపనేర్చినవిమలమతులు। రవిశశాంకాగ్రగ్రతారకజ్యో

తులొక్కటి గాఁ దలఁకింపనోపు ధన్యు। లానందజానాహతామానగానంబు చవిమొ
రింగిన మహాసౌఖ్యనిధులు। శాంభవీముద్రాశ్వసంరూఢులైనట్టి బయలు ప్రాఁక
గఁ జాలు బ్రహ్మాదులు। జననమరణార్తి ముఖసమిత్సమితిఁ జను భ। వాగ్ని వ్రేల్చి
నఘనయజ్వలనఁ దనరుఁ। రాజయోగాహ్వయ ప్రాజ్యరాజ్యకర్త। లష్టమహా
రగతులొంట హరిఁ గాంచి॥ క॥ సనకసనందనముఖులగు। సనఘులతో నెదురుకొని ప్రి
యంబునఁ బూజిం। చిన నలరుచు శ్రీధరుఁడ। జ్జనముల వీడుకొని యవలఁ జను సమయ
మునన్॥ సీ॥ గిలుకు మెట్టెల మ్రోఁతలకు నతికాంగుళీభూషణార్భటి ప్రియంబులు
గణింప। మంజీరఝంజాత శింజారవములకు రాయంచరవళి వరాకు దెలుపఁ। గాంచి
ఘంటాఘణంఘణలకుఁ గరలవత్కంకణధ్వనులు కైదండయొనఁగఁ। గణోత్ప
లాళిఝంకారంబునకుఁ గ చోద్దేశి కేకిరుతంబు తెరవుజూప। సూత్రవతియాదిగాఁ
గల వేత్రవతులు। నలుగడల నిందుసందడి దొలఁగఁ ద్రోయ। నిరుగడల ధారుణీనీళ లే
గు దేర। నిందిరాదేవి గోవిందు నెదురుకొనియె॥ చ॥ ఎదురుగ వచ్చి యచ్చెలువ యింప
గు వాలు మెఱుంగుచూపులన్ మొదట నివాళి యిచ్చి ప్రియముచ్ఛయముద్వినయంబు
నెమ్మదిన్। సుదిగొన బిమ్మటన్ యువతికోటులతోఁ దపనీయపాత్రికా। సదమలరత్న
దీపికల శౌరికి వారతులెత్తి వేడుకన్॥ ఉ॥ ఆరతులెత్తు వేళ జవరాలి ముఖాబ్జము తేట
జూచునో। యారాకపుచూపుఁ జూచి బిగియారు చనుంగవఁ జూచు మెచ్చి సిం। గారము
జూచుఁ జెక్కుల ప్రకాశముఁ జూచు ముకుందుఁ డెంతయున్। గౌరవమొప్ప నెన్నఁ
డును గానని వస్తువు గన్నకైవడిన్॥ శా॥ ఆలో భూమిధరించెవీ జనము నీళాబ్జాక్షిక
ర్పూరతాంబూలం బర్పణ సేయ నూడిగములం బొల్పొందె శ్రీదేవియుం। గై లాగి
చ్చిన నేకవాహినీ కవిరొంగ ప్రాజ్యబింతాభర। వ్యాలోలత్వముఁ బాసి కేశవుఁ
డు హాసాంబోధి నోలాడఁగన్॥ మ॥ కమలాకామిని పాణిపంకజము సోఁకన్ మై
గగుర్పారన। క్కమలాక్షుండవిశంబు సాత్త్వికమునం గన్నట్టియున్నద్విలా। సమున
సాత్త్వికమూనెఁ బత్తివరవిష్వక్సేన శేషాదికు। ల్దమశృంగారకళావిశేషములు నంద
శింబిహాసింపఁగన్॥ శా॥ ఈలాగిం దరఁగూడి సుందరధరుం డిర్వంకలన్ వైష్ణవీ
జాలంబుల్ విధివోపచారములొనర్పం జొచ్చె జంఘద్వివ। న్నీలాంభోరుహ రాజవ
ప్రముఖమాణిక్యోరుశిల్పాంచిత। స్థూలస్తంభకవాటకోటి జెలునొ శుంభన్ని
జాస్థానమున్॥ వ॥ మఱియు ననంతదివ్యరత్నసమాజ తేజఃపురంబునకాస్పదంబై
యపరిమితవిచిత్రచిత్రాంబర సువర్ణవర్ణ పట్టాంశుకప్రతానంబులం గట్టిన మేలుక
ట్లచెన్నునం గన్నులకు మిరుమిట్లు గొల్పుచు నలుదిక్కులం బిక్కటిల్లు హరిచందనమం
దారకల్పక సంతాన పారిజాత ప్రసూనవాసనలకాస్పదంబై నయత్యున్నతస్ఫటి

కమయమహాస్తంభకోటుల నీటులదీటులేక యనేకబ్రహ్మాండసహస్రంబులంగల ప్రాణులెల్ల నెక్కపారివరలెంచినిల్చిన నెక్కయంకణంబునకుంజాలదనంజాలుచాలుపుగలిగియగణేయద్యగంబుజంబులు గలనిజనాథునివలె నలఘుతరవజ్రజాలకరచితజాలకరంధ్రనికాయంబులనవలోకనీయంబై కమనీయమౌక్తికమయ ప్రాలంబమాలికాపరంపరలపెంపుననింపానర్చుదర్పణంబులపెక్కనందఘుమ్మనమెరయుకాంతిమచ్చంద్రకాంతకాంత కుడ్యాంతరంబులనెంతయువింతయైచింతామణిగణనిబద్ధవిశాలవితర్దికానికరంబులం గరంబురాణించికెంపుటిట్టికలంగట్టినయిట్టరంపుమెట్టులంగనుపట్టిసుషమాధిక గోమేధికతోరణ ప్రాంచితపుష్యరాగవిటంకభాగభాగవరభాగపభాగవరభాగతతులనతులంబై స్వయంప్రకాశంబై నిత్యముక్తాశ్రయంబై త్రైకాలికసత్యంబై స్వతస్సిద్ధంబై ముముక్షుజనాపేక్షణీయంబై శుద్ధసత్త్వానందకరంబుగావుననానందమణిమంటపంబునఁబ్రసిద్ధంబైనసభామంటపంబుఁబ్రవేశించియందుశేషాత్మకంబై చెలువొందునశేషరత్నచిత్రితభద్రాసనంబుపైవసియించిశ్రీదేవినురంబుననుంచుకొనిభూనీళలవిరుపార్శ్వంబులనిడికొనియనంతగరుడవిష్వక్సేనాదినిత్యులతో శంఖచక్రగదాశార్ఙ్గనందకాభిరాములువిగతమోహులునాజానులంబిచతుర్బాహులుగాస్తుభహారకేయూరమకరకుండలాదిదివ్యభూషణభూషితులుఁగనకాంబరధారులువైజయంతీవనమాలికావక్షులుఁబుండరీకాక్షులుగుడాకేశులునభంగురప్రకాశులునగుసారూప్యధారులుదామజూపినవిశ్వరూపంబువలెఁ గణియింపనలవిగాకడావలిపార్శ్వంబుననిల్చిసేవాంజలులుజాలిచిగొలువుసేయఁబాంచజన్యంబుబోలుకంఠంబులుఁజక్రంబుఁబోలు కటిమండలంబులుశార్ఙ్గంబుఁబోలుకనుబొమలునందకంబుఁబోలు కీలుజడలుఁగౌస్తుభంబుఁబోలు కెమ్మోవులుశ్రీవత్సరుచులంబోలుముంగురులునాభిపద్మంబుఁబోలుముద్దుమొగంబులుఁగనకాంబరద్యుతులంబోలునెమ్మేనిచాయలునీలాభిరామంబులగు సూఁగారుమీనాగారంబులగుచెఱకువాలుచూపులుఁగమఠరూపసరూపంబులగుప్రపదంబులుంగలవన్నెలాడులుచిన్నారికెంగేలిచిగురులంగనకకలశంబులుఁగాలాంజికలుఁగుంచెలుమరటులునాలవట్టంబులునుభయవింజామరంబులుమణిముకురంబులుఁబరిమళకరండంబులుజిలుగుపావడలుఁగర్పూరతాంబూలపేటికలుఁగమ్మపూబంతులుఁ గాంచనవేత్రంబులుమున్నైనవిధరియించిపెక్కవగలనూడిగంబులొనరింపసనకసనందనాదులుబాల్యంబువహియించిలౌల్యంబులేనిభక్తియోగంబునఁజెంతనుండికన్నులముదశ్రుపూరంబులొలుకనానందనాట్యంబొనరింపశతానందుండుపులస్త్యపుల

హా ప్రముఖనవబ్రహ్మలతో వలవంక నిలిచి సేవింప నేకాదశరుద్రులుం బ్రమథగణం
బులుగణేశ్వరగుహచండీశ్వరాదులుం బన్నుంబరి వేష్టింపనష్టమూర్తి రోమాంచ
కంచుకితమూర్తులై సహజస్నేహంబునననువర్తింప నిలింపపాలకుండఖిలలో
కపాలకులతో ముప్పదిమూఁడు కోట్ల దేవతలొక్కచక్కంబిక్కటిల్ల నిటలఘటి
తాంజలియై భజియింపఁ జిత్రరథహాహాహూహూప్రముఖగంధర్వులతోఁ దుం
బురునారదాదులుపరివాదినులు మొరయింపుచు నింపుగా నిజబిరుదాంకిత గీతంబు
లువినిపింపననుకంపాయత కటాక్షంబులభిలషించి నలువదివాలుగుకోట్ల మహర్షు
లువనివత్సరంపరలుగ్గడింపుచు నొక్కదిక్కున నెలకొని యభినందింప రంభోర్వశీ
మేనకాదిచతుష్షష్టి కోట్ల్యప్సరః పాటలాధరులాటలం బాటలం బాటవంబు నెఱపు
చుమ్ముండ టనటింపనభంగురప్రభావంబుననీడుజోడు లేకశతకోటి మార్తాండ
మండలప్రకాశంబులొక్కరాశియై నట్లు ప్రచండ తేజోవిశేషంబున దుర్నిరీక్ష
ణుండై కోటిపుండ్రేక్షు కోదండులచక్కదనంబులొక్కటియై నట్లు సకలలో
కాశ్చర్యకరసౌందర్యలీలావిలాసవిభ్రమావిర్భావహేతుదివ్య మంగళవిగ్రహం
బుచేనభీక్ష్ణణీయుండై సప్తవ్యాహృతిసాముత్రియాసుగాయత్రీసీమంత వదాంత
ముక్తామణికాంతుల నిజపాదనఖచంద్రికలోలయుం జేయుచుండఁబురుషాకారం
బులువహించికొలిచియున్న ఋగ్యజురాదుల నాదరింపుచు సరూపంబులై కొలు
చుస్మృతిశాస్త్రపురాణేతిహాసప్రముఖవిద్యల సప్రేమంబుగా నవలోకింపుచు
మేనులూనినయజ్ఞాదిక్రియాకలాపంబుల సత్యజ్ఞానవైరాగ్యంబులం దగుకీర్తిగా
రవింపుచు సర్వనియంతృత్వ సర్వభోక్తృత్వ సర్వకర్తృత్వ సర్వపాలకత్వ సర్వ
జ్ఞత్వాదిసర్వశక్తియుక్తుండై యఖండితప్రభావంబున నిండుకొలువుండె నయ్య
వసరంబున॥ ✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽✽

శా॥ శుక్సంభేదకతత్సభాస్థితబుధస్తోమంబు క్రందెల్ల విస్వక్సేనుండు గరాబ్జసం
జ్ఞలనుమాన్పఁ శౌరి నెమ్మోమునన్। దృక్సంఘంబిడి హస్తముల్మోగిచి గాఢభక్తి
వల్కెఁ గాశిరో। భాక్సౌవర్ణ్యధునీఘుమంఘుమరవప్రత్యగ్రవాగ్డంభనన్॥ శా॥ శ్రీ
మంతంబు సనాతనంబు దితిభూజిత్పాణబాణాసనోద్దామంబాశ్రితరక్షణక్షమ
మసీతాలక్ష్మణోపేతమా। ర్యాపాదప్రదమాంజనేయహితముద్యత్తారకంబా
భవ। ద్రామాకారము నాదుసోమంబుజమునన్ ధ్యానింతు నశ్రాంతమున్॥ శా॥ వి
శ్వాసంబున జాతిమాన్పుఁడనియా వేల్పుల్మిము న్వేఁడిన। న్విశ్వామిత్రవిలుంఠ
నంబునకునావిర్భావముం జెందియా। విశ్వామిత్రహితంబు ముందుగ నెరవింజేసి చె
ల్వొందుమీ। శ్వేచ్ఛిత్ర చరిత్రముల్దలంతున శ్రాంతంబు స్వాంతంబునన్॥ శా॥ అది

త్త్యాందుమహాశనప్రముఖదివ్యకాంతిమచ్ఛ్రీశకు। చ్ఛేదింపంగఁ దరంబుగాక
దరముం జేయకాల్పనగ్రాతను। స్త్రీరోషాంధతమిస్రముకాతుణములో ఛేదించి వె
ల్గొందుమీ। వాఙ్నాంభోజనఖాంశువుల్ నిటలముం బ్రాపింపఁగా మ్రొక్కెదన్॥
శా॥ ధర్మారంభనిరూఢులై జనపతుల్ ధారొక్కొందురెం దేనియున్। శతృఘ్నంబుల్ధర
ణీమతాపరిణయేచ్ఛన్ సీరుమున్నర్థిన్। ధనుశ్ఛేదనమాచరించినవిచిత్రంబెంత
వర్ణింతు చెప్పన్। ధర్మాధ్యక్షుఁ దిగీశరక్షణమహాకారుణ్యప్రభావోదయా॥ మ॥ వి
తతప్రాక్శిఖిజాతు దగ్నిఁ గదివా వేశించి మస్తత్కృపా। పతులందరక్కక పెక్కుమాల్ల
డఁచి భూభారంబు వారించితి। ద్గత తేజంబుల్ శరాసనంబుగొను వీఁక్షం గ్రమ్మఱంగా
న్నమీ। యతిగాంభీర్యపరాక్రమాదిగుణమాహాత్మ్యంబులూహించెదన్॥ క॥ గు
రువులకు నాదికారణ। గురుఁడని ప్రఖ్యాతిగనియు గురువాజ్ఞ వహిం। తరమునఁ గాం
చానంగతిఁ జరియించినమీ చరిత్రశక్యమె పొగడన్॥ సీ॥ అఖిలలోకములకునభ
యప్రదాతవై యలరియు మునులకునభయ మొసఁగి। పుణ్యజనప్రీతిఁ బొరసియు ఖర
దూషణాది పుణ్యజనుల హతులఁ జేసి। యమృతంబుగొను పక్షి నాదినేలియుఁగాన న
మృతంబుగొను పక్షి నాదరించి। యాదిత్యజాత కార్యముఁ బూనియుండియు నాదిత్య
జాతకార్యము వహించి। వాలిననినొంచి వనచరావళులఁ బ్రోచి। వసధిబంధించి దాన
వేశ్వరుఁ జయించి। సీతఁ బ్రాపించి పురిఁ బ్రవేశించి మించి। ధరణి యేలినమిమ్ముఁ గొ
ల్తుఁ బరమపురుష॥ క॥ అనికొనియాడిన శంభునిఁ। గనుఁగొని దరహాసవదనకమలుం
డై యావ్యనజదళేక్షణుఁ డిట్టులను। ఘనవర్షాంభోదనాదగంభీరోక్తిన్॥ మ॥ గిరి
జాధీశ్వర నీవు నీ యజుఁడు నీగీర్వాణరాజాదిది। క్పరులీకిన్నరయక్షఖేచరసురద్వం
ద్వమ్ముఖ్యుల్ల్వనే। చరరూపంబులు దాల్చి శత్రుహతికిన్ సాహాయ్యముం జేందు
టన్। సురవిద్వేషుఁడు ద్గేఁడావశము నాశ్రోభంబు దీరెన్ ఫలిన్॥ గీ॥ శిష్టజనరక్షణము
దుష్టశిక్షణంబు। నవనినొనరించుకొఱకు నేనవతరించి। మత్కథాగాంగలహరిఁ గా
ముహీమజనుల। పాపజంబాలమండఁగింతు పాలనయన॥ శా॥ శ్రీరామాయణముఖ్య
నానాక కథాశ్రేణుల్ ప్రసంగింపుచుం। బారీణత్వము మీ రలంగా జదువుచుం బా
టించియాలింపుచున్। సారప్రజ్ఞ రహించు మానవులు మన్నవ్యగణముల్తారుఁ జే।
కూరంగోరికలారు షోరదురితాస్తులెల్ల నైశ్వర్యముల్॥ గీ॥ అని ప్రియంబున
హరునితో నానతిచ్చి। యబ్జగర్భాదిదివిజుల నాదరించి। కొంత వడికందఱనువీడుకొని
కళత్రముఖముసురుగొల్వ హరి యంతిపురము సొచ్చె॥ ఉ॥ చొచ్చి మెఱుంగు కెంపు
నునుసోరణగండ్లకడాలి లోపలం। బచ్చలతల్పులన్ స్ఫటికబంధురకుడ్యములన్ శ
శాంకర। తో నెచ్ఛ్రీ వేదులున్నెలవు నెక్కుడు జ్జ్వలసౌధమెక్కెదాం।

దప్పుపుప్పు చప్పరపుటందెములం గుసుంభరంబునఁ గా॥ గీ॥ కుందనపుఁ గుప్పఁ చప్ప
రమోళ్లు పలుక। మేలి ముకి నెలకుంచఁ బుసుంగనీ। వ్రాకిప్రాపుల జిగిమించు గాం
జు శేష। రయ్యెఁ గూర్పుఁ డెహరి రమా సహితుఁడగుచు॥ గీ॥ అపుడు భూనీళలను రం
గపతి శయిల్ల। సురటి మాడవంబు గొనకొల్పఁ జూచి వెన్నుఁ డింత డెంగం బెజెఁగిన
విధ్యయిరు కరములఁ బట్టి వారలఁ గూర్పుండఁ బెట్టుకొనియె॥ గీ॥ రాజకీరంబులక్ష్మీశ
రాజవేషధారియై మున్ను గా నున్న మేర లెన్న। సంతగతయైన శ్రీదేవి నాదరించె। క
పుడు గోవిందుఁడొక లేనిఁ బలుకఁ బూనెఁ॥ అవునవునంచి నా నవతి వానిను నేమ
నవచ్చనొంటిగా। నవనిన సుదృగ్జిఁ చిరాధ యుండ పుడిద్దర త్రోవయిప్పఁగా। నపవు
తి జేసి వచ్చితివి యార్క ముకుంద నమాత్మనెంచిన। న్నిరిరి కనుంగొనం దగు నెనీ మొగవిం
కఁదలో దరీమణీ॥ గీ॥ అనుచు శ్రీలక్ష్మితోఁ బలికె యవనిదిక్కు। మాఱు మొగమైన నే
నేమి నేరఁ జూచ। రించితి నెయంచు ధరణి ప్రార్థితం వనీవె। కావెతో ద్రైద్భిని చక్ర
ధరుఁడు పలికె॥ అప్పుడు॥ మ॥ కరపద్మంబులు మోడ్చి పద్మయును నొకంజాతు మీఁ
ద నే। తిరుగందప్పగణించి మీఱ దినవాదింపంగ నే నేతునే। నదులే మోయి। నింద
బెట్టిరని కాంతారంబున ద్రోయఁ బం। పరె వేయేండ్లడవాసి గాసిల నెమో పాదం
బులూహింపుచుఁ గా॥ ననుమునులు గలుగనిచటికి। బను చతలం పుననుఁ గా దె వ్ర
త్యయమిమ్ము। వనుటమిమఁ గా సకుండఁ। గోని తెచ్చె నెధరణిదే లకోపింపంగ॥
చ॥ గతజల సేతుబంధములికం బనిరోమనియెన్ని కార్యము। ల్మతిని సహించియున్నన
నుమాటికి నిచ్చట నేర మెన్న వచ్చితి రెయటంచు మోము వలఁ జేసిన ప్రేయసిఁ జూచి
శౌరి స। విస్మితి శమియింప వేయనుచు వేమఱుఁ గౌగిటఁ గ్రుచ్చెఁ జూచ్చిక॥ చ॥ ఉరమున
నిట్లు శ్రీరమణి నుంచుక భూవనితాం సవీధి శ్రీ। కరమిడి నీళ పెందొడలగ మ్రుక రాబ్జ
ము సాచి కేళినీ। శ్వరశతకోటి రూపవిభవం బెసఁగం ఫణిరాట్ఫణాళిపై। నొఱిగి ప్ర
హర్షమొందె హరియుజ్జ్వల సౌఖ్యరసైక లోలుఁడై॥ గీ॥ ఇటువలెని సర్గ వైభ
వంబెనక మెసఁగ। శ్రీధరానీళలనుగూడి శేషగరుడ। ముఖ్యదాసులఁ బ్రోచుచు ము
దముఁ జెందె। నఖిలరక్షణుండు నారాయణుండు॥ గీ॥ ఈ మహాకావ్య మతిభక్తి నె
వ్వఁడు వినున। తఁడిహంబున సకల సౌఖ్యములఁ జెందె। తనివిగని యంతఁ బునరాగమ
నవిరహిత। శాశ్వత బ్రహ్మలోకనివాస మొందు॥ సీ॥ ఇది త్రిలోక ప్రశస్త్యమిది బుధ
శ్రావ్యమిది దివ్యమిది భవ్యమిది యఘవ్య। పహరమం భావ్యమాది కావ్యంబిది ద్వి
జుఁడు పఠింప వాగ్మి యగునఁదగు। క్షత్రియుండు పఠింప సర్వంసహా భర్తయగు వై
శ్యుఁడు పఠింప నమిత పుణ్య। ఫలశాలి యగు శూద్రకులజుఁడు పఠియింప వంశంబులో
వాసిగాంచు। నఖిల వేదంబులు పఠింపనగు ఫలంబు। నఖిల దానంబులొనరింప

నగుఫలంబుఁ గనఁ గలితేతరంబులను గ్రొంకనసుఫలంబు! నొదవునిక్క మెక్కింత చది
వినంత॥ క॥ ప్రత్యక్షరమున నాంహశ్శ్యాలు నశియించుఁ గరతలామలకగతిం| బ్రత్య
క్షంబగు మోక్షము! సత్యంబీ రామచరిత వదువుజనులకున్ ॥ క॥ ఎందాకఁ జెలఁగుఁ వే
దము! లెందాక న్ద్విజరింతురిందుఁడుసూర్యుం | డెందాకఁ గులగిరులు వసు! నందా
కఁబొసంగుఁ గతజనానందంబై ॥ శా॥ వైదర్భీముచవక్త్రభంగరచనా వైయాత్యస
త్యారతా| హ్లాదాజాంబవతీకపోలముకుర ప్రాంచన్మృగా మిత్రవిం| దాదంతచ్ఛద
చుంబనాభిరత భద్రాద్యాత్తలోలాసుదం| తాదృగ్జ్యోహనభానుజాంకతలసుప్తా
లక్షణాశ్లేషణా॥ క॥ శ్రీవత్స గోత్ర శుభకర! శ్రీవత్స శ్రీతలోదరీ కౌస్తుభసు! శ్రీవ
త్సరవిసహస్ర! శ్రీశ్రీవత్స ప్రముఖదనుజశిఖరిబలారీ॥ మాలిని॥ సరసిజదళనేత్రా
చారుసౌవర్ణనేత్రా | గరుడజవనపత్రా కాలభిత్కంకపత్రా | చరణవినతమి
త్రా శాత్రవధ్వాంతమిత్రా | కరధృతఘనగోత్రా కంజవిద్వేషగోత్రా ॥

గద్య॥ ఇది శ్రీమదనగోపాల కృపాకలితకటాక్ష వీక్షాసమాసాదితచ
తుర్విధానవద్యకవిత్వవిశ్వావధానాధునాతనభోజరాజసకల విద్వజ్జ
నవర్ణితోదీర్ణవైభవాధఃకృతరాజరాజరాజయోగసామ్రాజ్యలక్ష్మీవి
లాసాధురంధరధరాధిపసభాంతరస్తవనీయమానయశస్క యౌగంధరబంధు
రమనీషావిశేషమంథానవసుంధరాధరశోధితగణితశాస్త్ర రత్నాకరపిన
యాదిసుగుణరత్నాకరకంకంటివంశపయఃపారావారపరిపూర్ణ రా
సుధాకరాప్పయామాత్య సంక్రందనందనవిజ్ఞానవిభవవిజిత సనందన
విష్ణుమాయావిలాసాభిధాన యక్షగాననిర్మాణప్రవీణతానిధాన పా
పరాజప్రధానప్రణీతంబయిన శ్రీమదుత్తరరామాయణంబను మహాకా
వ్యంబునందు సర్వంబునష్టమాశ్వాసము.

శ్రీసీతాలక్ష్మణభరతశత్రుఘ్నహనుమత్సమేత

శ్రీ రామచంద్రస్వామినే నమః.

ఉత్తరరామాయణము-

సమాప్తమాయెను.

RESEARCH
421.
.TF3